/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
13-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 193
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ద్వాదశి ఉ.08.20 వరకు, నక్షత్రం: ఆరుద్ర, ఉ :08.26 వరకు, వర్జ్యం: సా.09.46-11.33 వరకు, దుర్ముహూర్తం: సా.04.58-05.49 వరకు, రాహుకాలం: సా.05.05-06.39 వరకు



## పిడుగుల బీభత్సం

**ఒడిశాలో విషాద సంఘటన..**

**పాఠశాలపై పిడుగు పడి 16 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు**

**భువనేశ్వర్, ఆగస్టు 12 :** ఒడిశాలో వర్షంతో పాటు పిడుగులు బీభత్సం సృష్టించాయి. కేంద్రపరా జిల్లాలోని ఓ పాఠశాలపై పిడుగు పడింది. ఈ పిడుగుపాటుకు 16మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గరదృూర్ బ్లాక్లోని కుదనగారి హైస్కూల్పై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో 16 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడగా.. అందులో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. తీవ్రంగా గాయపడ్డ వారు అమృత పాండా, అద్యాషా లక్ష్మి సమల్గా గుర్తించారు. వారిని వెంటనే చికిత్స కోసం పాటకురా కమ్యూనిటీ హెల్త్ సెంటర్కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కేంద్రపరా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుకు గురైన విద్యార్థులు.. కుదనగారి ఆదర్శ విద్యాలయంలోని 6వ తరగతి చదువుతున్నారు. గాయపడిన 16 మంది విద్యార్థుల్లో 14 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. పిడుగుపాటుకు గురైన అనంతరం.. కొంతమంది విద్యార్థులు స్పృహ ..మిగతా 2లో

## చేనేత కార్మికులకు వరాలజల్లు

నరాలను పోగులుగా చేసి.. రక్తాన్ని రంగుగా మార్చి.. గుండెల్ని కండెలుగా చేసి.. చెమట చుక్కల్ని చీరలుగా మార్చి.. పేగుల్ని వస్త్రాలుగా అందించి.. మనుషులకు నాగరికత అద్దిన నేత కార్మికులందరికీ హృదయపూర్వకంగా సలామ్

– మంత్రి కేటీఆర్



**మగ్గమున్న ప్రతి ఒక్కరికి నేరుగా 3000 రూపాయలు అందచేత**

**యారెన్ నూలుపై సబ్సిడీ**

**త్వరలో చేనేత సహకార సంఘం ఎన్నికలు**

**చేనేత రుణమాఫీపై మంచి నిర్ణయం తీసుకుంటాం**

**కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే**

**మన మద్దతు లేకుండా ప్రభుత్వం ఏర్పడదు**

**చేనేతకు అండగా నిలుస్తామని హామీ**

**హ్యాండ్లూమ్ పార్క్ శంకుస్థాపనలో కేటీఆర్**

వివరాలు.. 10లో

**నిజాం కాలేజీకి మంచి పేరుంది**

అందులో చదువుకోవడం నా అదృష్టం

కాలేజీ హాస్టళ్లకు శంకుస్థాపన చేసిన కేటీఆర్

చేనేత కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకోవడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.. చేనేత కార్మికులకు మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికి చేనేత కార్మికుని అకౌంట్లోకి ప్రతినెల 3 వేల రూపాయలు జమవుతాయి.. అంతేకాకుండా నూలు యారన్పై సబ్సిడీని అందిస్తామని చేనేత రుణమాఫీ ముఖ్యమంత్రి కేసీఆర్తో సమీక్ష నిర్వహించి త్వరలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తున్నాను మీరు కోరుకుంటే త్వరలో చేనేత సహకార సంఘం ఎన్నికలు తప్పకుండా నిర్వహిస్తాం..

– కేటీఆర్

పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నేతన్న విగ్రహ ఆవిష్కరణలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్వకుంట్ల తారకరామారావు మరియు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు, మొదటగా చేనేత కళాత్మకుడు సాయిని భరత్ ఏర్పాటు చేసిన యూనిట్ని సందర్శించి అక్కడ చేనేత కార్మికులతో వారి యొక్క స్థితిగతులను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది?





## భారత్‌లో ఆ కఠినమైన విధానం ఉంది

**అవినీతి నిర్మూలన, పారదర్శక పాలనను పెంపొందించడంలో**

**భారత్‌కు బలమైన నిబద్ధత ఉంది**

**వర్చువల్ ప్రసంగంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** అవినీతికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి జీ-20 దేశాల సమిష్టి కృషి తోడ్పడుతుందనీ ప్రధాని మోడీ తెలిపారు. అంతేకాకుండా.. అవినీతికి వ్యతిరేకంగా జీరో టాలరెన్స్ అనే కఠినమైన విధానం ఇండియాలో ఉందని జీ-20 సమావేశంలో ప్రధాని తెలిపారు. వర్చువల్ ప్రసంగంలో ప్రధాని మాట్లాడుతూ.. అవినీతి నిర్మూలన, పారదర్శక పాలనను పెంపొందించడంలో భారత్కు బలమైన నిబద్ధత ఉందని పునరుద్ఘాటించారు. పారదర్శకమైన-జవాబుదారీ పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి భారతదేశం సాంకేతికత-ఇ-గవర్నెన్స్ను ఉపయోగించుకుంటోందని తెలిపారు. అంతేకాకుండా.. ప్రధాని ప్రారంభోపన్యాసంలో కవి, నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రేరణాత్మక సందేశాన్ని ప్రస్తావించారు. అవినీతి వల్ల సమాజంలోని అట్టడుగు వర్గాలపై దాని అసమాన ప్రభావాన్ని ఎత్తిచూపారు. వనరుల కేటాయింపు, మార్కెట్ సమతౌల్యం, కీలకమైన ..మిగతా 2లో

## 20 డ్రోన్లను కూల్చేశాం

**ఉక్రెయిన్ దాడుల్ని అడ్డుకున్నాం : రష్యా**

**రాత్రి జరిగిన దాడుల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు : రక్షణ శాఖ వెల్లడి**



**మాస్కో, ఆగస్టు 12 :** ఇటీవల కాలంలో రష్యాపై వరుసగా డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఉక్రెయిన్ వైపు నుంచి వస్తోన్న ఈ దాడిని పుతిన్ సేనలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. తాజాగా 20 డ్రోన్లను అడ్డుకున్నట్లు శనివారం రక్షణ శాఖ వెల్లడించింది. 14 డ్రోన్లను కూల్చివేసినట్లు, మరో ఆరింటిని జామ్ చేసినట్లు తెలిపింది. రష్యా ఆక్రమిత క్రిమియాలో రాత్రి జరిగిన దాడుల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని తెలిపింది. గత ఏడాది ప్రారంభం నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో మాస్కో, ..మిగతా 2లో



**50శాతం అవినీతి ఆరోపణలు..**

అవినీతిలో కూరుకున్న బిజెపి ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక

మధ్యప్రదేశ్‌లో 50శాతం కమీషన్లు

రుజువులివ్వాలంటూ మధ్యప్రదేశ్ బీజేపీ ఫైర్ 2

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లపై బీజేపీ పోరుబాట..

**దళితబంధు పేరుతో దళితులకు మోసం**

**నిరుద్యోగ భృతితో నిరుద్యోగులకు మోసం**

**30శాతం వాటాల కోసం పనుల నిర్వహణ**

**బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్ ఆగస్టు 12 (మనం న్యూస్):** తెలంగాణలో 30శాతం వాటాల ప్రభుత్వం నడుస్తోందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దళి తబంధు పేరుతో కేసీఆర్ దళితులను మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి పేరుతో విద్యార్థులను దగా చేశారన్నారు. ప్రతి పనికీ పర్సెంటీజలు అలవాటయ్యిందన్నారు. నివారం మీడియాతో మాట్లాడుతూ.. 30 శాతం వాటాల ప్రభుత్వం మళ్ళీ వస్తే.. తెలంగాణలో అరాచకం రాజ్యమేలుతోందన్నారు. తెలంగాణ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. భూములమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని, ..మిగతా 2లో



**డబుల్ ఇళ్లు ఇస్తారా.. గద్దె దిగుతారా ?**

ఇందిరాపార్క్ వద్ద బిజెపి మహాధర్నా

పేదలపట్ల కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదు

ధర్నాలో కిషన్ రెడ్డి, ఈటెల విమర్శలు 2

**గ్రూప్-2 పరీక్షలు నవంబర్‌కు వాయిదా**

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు టీఎస్పీఎస్సీతో సంప్రదింపులు జరిపిన సీఎస్ 2

## కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్

**బిఆర్ఎస్ అంటే 24 గంటల సరఫరా**

**3 గంటలక రెంట్ అన్న రేవంత్‌కు బుద్ధి చెప్పాలి**

**సంగారెడ్డిలో బిసిబంధు చెక్కుల పంపిణీలో హరీష్ రావు**



**సంగారెడ్డి, ఆగస్టు 12 (మనం న్యూస్):** కాంగ్రెస్ అంటే దొంగరాత్రి కరెంటు.. బీఆర్ఎస్ అంటే 24 గంటల ఉచిత కరెంట్ అని మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏనాడు సక్కగా కరెంట్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడేమో 3గంటల కరెంట్ అంటూ బలయలుదేరారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిని చూడలేని కాంగ్రెస్ నేతలు తిట్ల దండకం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఉచిత విద్యుత్‌ను ఉత్త విద్యుత్‌గా మార్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ ఇస్తే 3 ఎకరాల పొలం పారుతుందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. సంగారెడ్డిలో లబ్దిదారులకు బీసీ ..మిగతా 2లో



**మణిపూర్‌పై 2 నిమిషాలేనా?..**

సభలో జోకులు వేయడమేంటి?

నాలుగు నెలలుగా ఏం చేశారు?

ఎందుకు మణిపూర్ వెళ్లలేదు?

కనీసం హింసను ఆపాలని ఎందుకు ప్రయత్నించలేదు?

మోదీపై రాహుల్ విమర్శలు 2

**మంచిమాట**

సమస్య సృష్టించాలి అనుకునేవారు సమయం కోసం ఎదురు చూస్తారు.. సమాధానం కావాలనుకున్నవారు సహనంతో ఎదురు చూస్తారు.

**శుభోదయం**




## గ్రూప్-2 వాయిదా కోరుతూ దీక్షకు పిలుపు

**అఖిలపక్షం పిలుపుతో పోలీసుల అప్రమత్తం**

**కోదండరామ్, ప్రవీణ్ కుమార్‌ల గృహనిర్బంధం**

**హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్):** తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం, బిఎస్పీ నేత ప్రవీణ్ కుమార్‌లను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గ్రూప్2 పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ శనివారం గన్ పార్క్ వద్ద దీక్షకు అఖిలపక్షం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే అక్కడికి వెళ్లకుండా హైదరాబాద్ తార్నాకలోని కోదండరాం ఇంటికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం ..మిగతా 2లో

## తిరగబడదాం.. తరిమికొడదాం..

**నినాదంతో ముందుకెళ్లాలి: రేవంత్**



**హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్):** 'తిరగబడదాం.. తరిమికొడదాం' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. భారాస ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. నెల రోజుల పాటు గ్రామ గ్రామాన భారాస వైఫల్యాలపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా భారాస ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ ఛార్జీట్ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. 12వేల గ్రామాల్లో, 3వేల డివిజన్లలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు వెళ్లి 75లక్షల కుటుంబాలను కాంగ్రెస్ శ్రేణులు కలుస్తారని వెల్లడించారు.

## వెయ్యేళ్ల భవిష్యత్‌ను కలగన్న కేసీఆర్



**గులాబీ జెండాతో తెలంగాణ రాష్ట్రం**

**తెలంగాణ అభివృద్ధితో ఏ రాష్ట్రం పోటీ పడలేదు**

**రిజర్వాయర్ వరకు 300 బైక్‌లతో భారీ ర్యాలీ**

**ఘనంగా రైతన్నల సంబరాలు**

**వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వివరాలు.. 11లో

## పిడుగుల బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

కోల్పోయారు. మరికొందరు భయాందోళనకు గురయ్యారు. మరోవైపు పిడుగుపాటు వల్ల తమ తరగతి గదిలో షార్ట్ సర్క్యూట్ జరిగిందని విద్యార్థులు చెప్పారు. ఈ ప్రమాదంపై పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని తమ పిల్లలను చూసి కన్నీరుమున్నీరవుతున్నారు.

## 20 డ్రోన్లను కూల్చేశాం

(మొదటిపేజీ తరువాయి)

క్రిమియాపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడుతోంది. గత మూడురోజులుగా వరుసగా ఈ తరహా దాడులు చేసింది. అయితే ఈ ఘటనల వెనక తమ హస్తం ఉందని ఉక్రెయిన్ అంగీకరించలే దు. అలాగనీ నిరాకరించనూ లేదు. శుక్రవారం కూడా మాస్కోలో డ్రోన్ల కదలికలను గుర్తించడంతో రెండు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. అనంతరం కొద్దిసేపటికి రష్యా రక్షణ శాఖ ఓ డ్రోన్ను కూల్చివేసినట్లు ప్రకటించింది. 'విమానాశ్రయంపై దాడి చేయడానికి కీవ్ చేసిన యత్నాన్ని భగ్నం చేశాం' అని రక్షణ శాఖ తెలిపింది. ఇదిలా ఉంటే శనివారం ఉదయం రష్యా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన ఖర్కీవ్ ప్రాంతంలో ఓ వృద్ధురాలు మృతిచెందింది.

## మణిపూర్‌పై 2 నిమిషాలేనా?..

వయనాడ్ (కేరళ), ఆగస్టు 12 : మణిపూర్ విషయంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఘాటు విమర్శలు చేశారు. అవిశ్వాసంపై చర్చ సందర్భంగా మణిపూర్‌లో అసలు సమస్య గురించి ఆయన కనీసం ప్రస్తావించలేదని దుయ్యబట్టారు. మణిపుర్ గురించి మాట్లాడకుండా సభలో జోకులు వేయడమేంటని ప్రశ్నించారు. లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధించిన అనంతరం తొలిసారి ఆయన తన నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా యూడీఎఫ్ కూటమి ఏర్పాటు చేసిన సభలో ఆయన శనివారం మాట్లాడారు. 'అవిశ్వాసంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో మోదీ 2 గంటల 13 నిమిషాలు మాట్లాడారు. ఆయన నవ్వారు.. జోకులేశారు.. ఆయన కేబినెట్ మొత్తం నవ్వింది. ఈయన జోకులేయడం.. వారు నవ్వడం. సభలో వారంతా చాలా సరదాగా గడిపారు. ప్రధాని తన 2 గంటల ప్రసంగంలో నా గురించి.. కాంగ్రెస్ గురించి.. ఇండియా కూటమి గురించీ మాట్లాడారు. కానీ, మణిపుర్ గురించి కేవలం రెండంటే రెండు నిమిషాలు మాట్లాడారు' అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్ ఆలోచనను చంపేసిన వారు ఎప్పటికీ జాతీయవాది కాలేరు అని రాహుల్ అన్నారు. 'నాలుగు నెలలుగా ఏం చేశారు? ఎందుకు మణిపుర్ వెళ్లలేదు? కనీసం హింసను ఆపాలని ఎందుకు ప్రయత్నించలేదు? ఎందుకంటే మీరు (మోదీ) జాతీయవాది కాదు కాబట్టి' అంటూ రాహుల్ విమర్శలు గుప్పించారు.

## భారత్‌లో ఆ కఠినమైన విధానం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాసేవల క్షీణతపై దృష్టి సారించినట్టు ప్రధాని మోడీ తెలిపారు. భారతదేశ దృఢమైన వైఖరిని మోడీ పునరుద్ఘాటించారు. బాధ్యతాయుతమైన-పారదర్శకమైన పరిపాలనా చట్టాన్ని స్థాపించడానికి దేశం సాంకేతిక పరిజ్ఞానం-ఇ-గవర్నెన్స్‌ను ఉపయోగించాలని ప్రధాని చెప్పారు. ఈ సమగ్ర విధానం వల్ల సంక్షేమ కార్యక్రమాలలో అసమర్థత-లీకేజీలను నిరోధించిందని.. దాంతో మిలియన్ల మంది పౌరులకు 360 బిలియన్ డాలర్లకుపైగా ప్రత్యక్ష ప్రయోజన బదిలీలు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను ఆటోమేట్ చేయడంలో విజయవంతమయ్యాయని.. వ్యాపార కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంలో భారతదేశం పురోగతిని వివరించారు. ఆర్థిక నేరస్థులు, పారిపోయిన వారి నుంచి గణనీయమైన ఆస్తుల రికవరీకి వీలు కల్పించినందుకు ఆర్థిక నేరస్థుల చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సమర్థతను ప్రధాని మోడీ కొనియాడారు. 2014లో జీ-20 శిఖరాగ్ర సదస్సులో విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లపై ప్రధాని తన ప్రసంగాన్ని గుర్తు చేసుకున్నారు. ఆర్థిక నేరగాళ్లను ఎదుర్కొనేందుకు, ఆస్తుల రికవరీ ప్రయత్నాలకు ఊతమిచ్చేందుకు 2018లో సమగ్ర తొమ్మిది సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టడం గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు. సీమాంతర నేరస్థులు ఉపయోగించుకునే చట్టపరమైన లొసుగులను తొలగించడానికి చట్ట అమలులో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోడీ కోరారు. జీ-20 దేశాల సమిష్టి ప్రయత్నాలు అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి గణనీయంగా మద్దతు ఇవ్వగలవనీ, అంతర్జాతీయ సహకారాన్ని పెంచడం, అవినీతి మూల కారణాలను పరిష్కరించే బలమైన చర్యలను అమలు చేయడం ద్వారా భారీ తేడాను సాధించవచ్చని ప్రధాని నొక్కి చెప్పారు.

## 50శాతం అవినీతి ఆరోపణలు..

భోపాల్, ఆగస్టు 12 : మధ్యప్రదేశ్‌లో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న వేళ తాజాగా అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం రాజుకుంది. బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ చేసిన అవినీతి ఆరోపణలే ఇందుక్కారణం. దీంతో కాంగ్రెస్ నేతపై ఆ రాష్ట్ర బీజేపీ నేతలు ఫైర్ అవుతున్నారు. ఆరోపణలకు రుజువులు చూపకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అధికార పార్టీ 'పొలిటికల్ టెర్రర్'కు పాల్పడుతోందంటూ కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేసింది. తమ వద్ద నుంచి 50 శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపిస్తూ కాంట్రాక్టర్ల సంఘం నేతలు హైకోర్టు న్యాయమూర్తికి రాసినట్లుగా ఉన్న లేఖను ప్రియాంక గాంధీ శుక్రవారం పోస్ట్ చేశారు. 'కర్ణాటకలో 40 శాతం కమీషన్ తీసుకుంటే మధ్యప్రదేశ్‌లో ఏకంగా 50 శాతం తీసుకుని తమ రికార్డును తామే తిరగరాస్తున్నారు. ఇప్పటికే కర్ణాటకలో 40 శాతం సర్కారును సాగనంపారు. ఇక మధ్యప్రదేశ్లో 50 శాతం సర్కారే మిగిలుంది' అనే వ్యాఖ్యను జోడించారు.

ప్రియాంక చేసిన ఈ ఆరోపణలపై మధ్యప్రదేశ్ మంత్రి నరోత్తమ్ మిశ్ర స్పందించారు. రాష్ట్ర నేతలు, రాహుల్ గాంధీ అనేక తప్పుడు ఆరోపణలు చేయగా.. ఇప్పుడు ప్రియాంక వంతు వచ్చిందని విమర్శించారు. ప్రియాంక చేసిన ట్వీట్‌కు రుజువులు చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే చర్యలు తీసుకోవల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆ లేఖ ఎవరు రాశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ అన్నారు. ఆ పార్టీ చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. దీనిపై సైబర్ క్రైంకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. బీజేపీ అవినీతిని తాము నిరూపిస్తామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కేకే మిశ్ర అన్నారు. వాస్తవాలు మింగుడు పడకే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

# గ్రూప్-2 పరీక్షలు నవంబర్‌కు వాయిదా

**అభ్యర్థుల సౌకర్యార్థం వాయిదా వేసిన ప్రభుత్వం**
**సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు టీఎస్పీఎస్సీతో సంప్రదింపులు జరిపిన సీఎస్**
**అనంతరం పరీక్ష వాయిదా వేస్తున్నట్లు ప్రకటన**
**ట్విట్టర్‌లో వెల్లడించిన మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్): గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలికింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్షలను నిర్వహించాలని స్పష్టంచేసింది. ఈమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సూచనలు చేశారు. గ్రూప్-2 పరీక్షను వాయిదా వేసే అంశంపై టీఎస్పీఎస్సీ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మిగతా పరీక్షలకు అభ్యర్థులు సన్నద్ధమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వివరాలను ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ శనివారం రాత్రి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. అనంతరం ఈనెల 29, 30 తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలను టీఎస్పీఎస్సీ వాయిదా వేసిందని, వాటిని నవంబర్లో నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

**అభ్యర్థుల ఆందోళనకు చెక్**

ఈనెల 29, 30వ తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) ఐదు నెలల క్రితమే తెలిపింది. కమిషన్ షెడ్యూల్ ఆధారంగా ఆగస్టులో గురుకుల ఉద్యోగ అర్హత పరీక్షలకు గురుకుల బోర్డు సన్నద్ధమై పరీక్షల షెడ్యూల్ను ప్రకటించి నిర్వహిస్తోంది. వరుసగా ఆగస్టు 1 నుంచి 23 వరకు పరీక్షలు నిర్వహిస్తుండటం... ఆ తర్వాత 29, 30 తేదీల్లో 5.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యే గ్రూప్-2 పరీక్షలుండటంతో అభ్యర్థులపై ఒత్తిడి తీవ్రమవుతుందనే వాదన తెరపైకి వచ్చింది.

ఈక్రమంలో పలు రకాలుగా కమిషన్‌కు వినతులు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇదే సమయంలో కమిషన్ కార్యాలయ ముట్టడికి సైతం అభ్యర్థులు దిగడం... అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం... మరోవైపు కొందరు అభ్యర్థులు న్యాయపోరాటానికి సైతం ఉపక్రమించడంతో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. పరీక్ష నిర్వహణను వాయిదా వేయడంతో అభ్యర్థుల ఆందోళనకు చెక్ పడింది.

**గ్రూప్-2 పరీక్ష వాయిదాపై మంత్రి కేటీఆర్ ట్వీట్**

గ్రూప్-2 పరీక్ష వాయిదాపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ''గ్రూప్-2 పరీక్ష రీ షెడ్యూల్ గురించి సీఎస్తో ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చించారు. టీఎస్పీఎస్సీతో చర్చించాలని సీఎస్కు సూచించారు. లక్షలాది విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భవిష్యత్‌లో విడుదల చేసే నోటిఫికేషన్ల విషయంలోనూ అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎస్కు సూచించారు. అభ్యర్థులు పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వాలని సీఎం చెప్పినట్టు మంత్రి కేటీఆర్ ట్విటర్లో పేర్కొన్నారు.

# డబుల్ ఇళ్లు ఇస్తారా.. గద్దె దిగుతారా ?

హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పేపర్ల మీదే ఉంటాయి తప్ప.. భూమి మీద ఉండవని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇందిరాపార్క్ వద్ద బిజెపి పార్టీ మహాధర్నా చేపట్టింది. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డితోపాటు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) ప్రభుత్వానికి పేదల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పేదలకు ఇళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగమని 2017లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారని.. అయినా ఇప్పటివరకు రెండు పడకల గదులు పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రగతి భవన్ ను 4 నెలల్లోనే కట్టుకున్నారని, కొత్త సచివాలయాన్ని 8 నెలల్లో నిర్మించారని.. పేద ప్రజలకు మాత్రం ఇళ్లు కట్టడానికి ఏళ్లు పడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదే క్రమంలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం బీజేపీ పోరుబాట పట్టింది. ఇందులో భాగంగా శనివారం తెలంగాణ బీజేపీ కార్యాచరణను ప్రకటించింది. ధర్నా చౌక్ వద్ద బిజెపి శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇండ్లపై ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ నెల 16,17 తేదీల్లో బస్తీల సమస్యలపై 'బస్తీల బాట' చేపడతామని.. బస్తీ, పేద ప్రజలను కలిసి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 18న డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే 23, 24 తేదీల్లో అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని, వచ్చే నెల 4న డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యపై హైదరాబాద్‌లో విశ్వరూప ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సీఎం కేసీఆర్ కండ్లు తెరిపించే విధంగా ధర్నా ఉంటుందన్నారు. ఇండ్లు ఇస్తారా.. గద్దె దిగుతారా అని టీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని.. నిలదీయాలని నేతలకు పిలునిచ్చారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు రావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రజాకార్ల ప్రభుత్వమని పేద ప్రజలంతా బీజేపీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంచే దమ్ము సీఎం కేసీఆర్‌కు లేదని బిజెపి ఎంఎల్ఎ ఈటల రాజేందర్ విమర్శించారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఐదు లక్షల మంది ఇళ్లు లేని పేదలు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో మాత్రం లక్ష ఇళ్లు కూడా కట్టలేదన్నారు. ఐదు వేలకు పైగా ఎకరాల అసైన్డ్‌మెంట్ ల్యాండ్ పేదల నుంచి కేసీఆర్ లాక్కున్నారని ఈటల ఆరోపణలు చేశారు. గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని ఈటల డిమాండ్ చేశారు.



## జిల్లాల పర్యటనకు సీఎం కేసీఆర్..

**రెండు రోజులు బిజీ బిజీ..**

హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన చేపట్టబోతున్నారు. ఆగస్టు 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు రెండు జిల్లాల్లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఆగస్టు 19వ తేదీన సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటిస్తారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు (ఎస్పీ) కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అదే సందర్భంలో మెదక్ జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. ఆగస్టు 20వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా పర్యటన చేపట్టనున్నారు. తన పర్యటనలో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సూర్యాపేట జిల్లా పోలీసు (ఎస్పీ) కార్యాలయాన్ని ఓపెన్ చేస్తారు. అదే సందర్భంలో.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ ప్రారంభంకానుంది. అనంతరం సూర్యాపేట జిల్లా బిఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల అధికారులు, పార్టీ నేతలు ఏర్పాట్లను చేస్తున్నారు.

# వచ్చే కాంగ్రెస్ సర్కార్‌లో ముఖ్య నేత నేనే

**తొలి సంతకం రుణమాఫీపైనే**
**ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



యాదాద్రి, ఆగస్టు 12 (మనం న్యూస్): రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, సర్వేలన్నీ అదే విషయం చెబుతున్నాయని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను ముఖ్యనేతనని అన్నారు. శనివారం భువనగిరిలో మీడియాతో మాట్లాడారు. గ్రూప్-2 పరీక్షలను ఆదరబాదరగా పెట్టి నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. గ్రూప్--2 పరీక్ష పోస్ట్ పోన్‌చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై రూ.50 వేల కోట్లు వస్తున్నదని,ఆసరా పింఛన్ రూ.4 వేలు ఇవ్వడం పెద్ద లెక్క కాదని కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ సర్కారు భూములను విచ్చలవిడిగా అమ్మేస్తోందన్నారు. ఆ పైసలన్నీ ఎటుపోతున్నాయో ప్రజలకు తెలుపడం లేదన్నారు. ఈనెల 16, 17 తర్వాత బస్సుయాత్ర మొదలుపెడతామని తెలిపారు. వడగండ్ల వానకు పంట నష్టం జరిగితే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది టీఆర్టీ (టీచర్స్ రిక్రూట్ మెంట్ టెస్ట్ ) కోసం ఎదురు చూస్తున్నారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2, 3 నెలల్లో టీఆర్టీ నిర్వహిస్తామని వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాతీలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. 24 గంటలు కరెంటుపై ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్దాలేనని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్

(మొదటిపేజీ తరువాయి)



బంధు చెక్కులను, పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ పత్రాలను మంత్రి హరీశ్ రావు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఉచిత కరెంటు ఎందుకు లేదని నిలదీశారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో గ్రామాల సమగ్రాభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. శాతం జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి 38 శాతం అవార్డులు రావడం ముఖ్యమంత్రి కేసీఆర్ పనితీరుకు నిదర్శనమని మంత్రి హరీశ్ అన్నారు. సోమవారం నుంచి రూ.99 వేల వరకు రుణమాఫీ చేయనున్నామని తెలిపారు. ఇచ్చిన మాటప్రకారం వచ్చే 1520 రోజుల్లో రూ.లక్ష వరకు రుణమాఫీ చేసి తీరుతామని వెల్లడించారు. బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. కులవృత్తులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో బీసీ బంధు ఇస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాలవారికి రూ.20 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇస్తున్నామని చెప్పారు. 35 వేల సెలూన్లు, 60 వేల లాండ్రీలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాకముందు 19 బీసీ గురుకులాలు ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 310కి చేరిందన్నారు. బీసీల కోసం ప్రభుత్వం వంద కోట్లు ఖర్చుచేస్తున్నదని తెలిపారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్లపై బీజేపీ పోరుబాట..

(మొదటిపేజీ తరువాయి)

అమ్మకాలపై ఆధాపడి కేసీఆర్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బైఎలక్షన్స్‌లో ఈటలను ఓడించటం కోసమే దళితబంధు పథకం తీసుకొచ్చారన్నారు.పెట్రోల్, డీజిల్‌పై టాక్స్ తగ్గించని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పొదుపు సంఘాల ఉసురు పోసుకుంటున్నారన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో వాటాల ప్రభుత్వం నడుస్తోందని కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు వస్తాయని అన్నారు. తొమ్మిదేళ్ళల్లో పేదలకు ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు నెలల్లో ప్రగతిభవన్ కట్టుకున్న కేసీఆర్‌కు పేదల ఇళ్ళపై చిత్తశుద్ధి లేదన్నారు. పేదల గొంతు కోయటం కల్వకుంట్ల కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అంటూ వ్యాఖ్యలు చేశారు. బలిదానాలతో వచ్చిన తెలంగాణ కేసీఆర్ పాలనలో దగా పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. తెలంగాణ సంపదను బీఆర్ఎస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారని.. మాఫియాలు తెలంగాణను పాలిస్తున్నాయని మండిపడ్డారు. 35 లక్షల మందికి డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇస్తామన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సొంత జాగ ఉంటే ఇల్లు కట్టుకోవటానికి డబ్బులిస్తామనటం దుర్మార్గమన్నారు. రాష్ట్ర సర్కార్ పేదలకు ఇళ్లు కడితే.. కేంద్రం వాటాను తీసుకొచ్చే బాధ్యత తెలంగాణ బీజేపీ తీసుకుంటోందని తెలిపారు. నాలుగు నెలల తర్వాత కేసీఆర్ గద్దె దిగటం ఖాయమని స్పష్టం చేశారు. అసెంబ్లీ లోపల, బయట డబుల్ బెడ్రూం ఇళ్ళపై పేదలను మభ్యపెడుతున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్‌పై తెలంగాణ బీజేపీ పోరుబాట పట్టింది. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణిపై కార్యాచరణ ప్రకటించారు.

**బీజేపీ కార్యాచరణ ఇదే..**

ఆగస్టు 16, 17వ తేదీల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీల్లో పర్యటించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

బస్తీల్లో నిరుపేదలను కలిసి.. వారి సమస్యలను తెలుసుకోవాలని, దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం ఆగస్టు18వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు.

ఆగస్టు 23, 24 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల దగ్గర నిరసనలు చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.

సెప్టెంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లో విశ్వరూప ధర్నా చేపట్టాలంటూ పార్టీ శ్రేణులను కిషన్ రెడ్డి ఆదేశించారు.

# గ్రూప్-2 వాయిదా కోరుతూ దీక్షకు పిలుపు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గ్రూప్ 2 పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ తప్పిదాలను నిరుద్యోగుల మీద నెట్టడం సరికాదని అన్నారు. ఒకేసారి మూడు రకాల పోటీ పరీక్షలు ఉండటం వల్ల అభ్యర్థులు నష్టపోతున్నారని చెప్పారు. తర్వాత మౌన దీక్షకు కూర్చున్నారు. అంతకుముందు ఓయూ విద్యార్థులను కూడా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ... శనివారం గన్ పార్క్ వద్ద ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్షను తలపెట్టిన నేపథ్యంలో.. పోలీసులు ముందుగా ప్రవీణ్ కుమార్‌ను కలిసి దీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను పోలీసులు ఇంట్లోనే అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలను ఇంట్లోకి అనుమతించడం లేదు. దీంతో ఇంట్లోనే తన దీక్షను కొనసాగిస్తానని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని అన్నారు.



## పలువురికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12, (మనం న్యూస్): నియోజకవర్గంలో పలువురు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్రక్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శనివారం వారి మృత దేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. 21వ. వార్డుకు చెందిన ద్యారపో గుబాలరాజు, నాగమ్మతండాలో లంబాడి కాలమ్మ, 9వ. వార్డుకు చెందిన బోనమ్మతండాలో మాజీ సర్పంచు పుణ్యానాయక్ భార్య తాప్లినాయక్, పట్టణంలోని ఇంద్ర కాలనీకి చెందిన తాపీ మేస్త్రీ ద్యారపోగు మన్యం, జంగిడిపురంలోని ధనరాజ్ లక్ష్మీ దేవమ్మ, మెంటపల్లిలో నీలం సత్యనారాయణలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చనిపోయిన వారి ఇంటి దగ్గరకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్, పెద్దగూడెం ఎంపిటిసి కురుమూర్తి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, వనపర్తి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య, మెంటపల్లి రాములు, రామ్‌రెడ్డి, దిలీప్, ఆసీఫ్ మియా, చీర్ల రాములు, భాస్కర్ రాంజీ నాయక్, అంజి, నాగమ్మతండా సర్పంచు మురళీ, గంధం చిట్టెమ్మ, జయమ్మ, సేవాదళ్ వెంకటేష్, శివ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులుగా బచ్చు రామకృష్ణ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12 (మనం న్యూస్) : వనపర్తి జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులుగా బచ్చు రామకృష్ణ అలియాస్ బచ్చు రామును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శులుగా సూగురు రాము, రాయన్న సాగర్, నందిమల్ల రవికి, జిల్లా కార్యదర్శిగా బోయెల్ల రామ్మోహన్‌కు, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని, అన్నీ సామాజిక వర్గాలను కలుపుకుంటూ నిత్యం పార్టీ కోసం శ్రమించాలని సూచించారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం బచ్చు రాము మాట్లాడుతూ. నాపై బాధ్యతలు పెట్టినందుకు పార్టీ కోసం పని చేస్తానని, బిజెపి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, పార్టీ కార్యకర్తలను, నాయకులను కలుపుకొని అందరి ఆశీస్సులతో ముందుకెళ్తానని చెప్పారు. పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పరశురాం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దాసరాజు భూపతి గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, అసెంబ్లీ కో-కన్వీనర్ పీర్లగుట్ట రఘు శంకర్ పాల్గొన్నారు.

## పుస్తక పఠనం విజ్ఞాన వికాసానికి సోపానం

- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి



హనుమకొండ వడ్డేపల్లి, ఆగస్టు 12, మనం న్యూస్ : స్థానిక వడ్డేపల్లిలోని పింగిలి ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజీ కళాశాల హనుమకొండలో గ్రంథాలయ దినోత్సవం ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ సందర్భంగా కళాశాలలో గ్రంథాలయ పితామహులు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 131 వ జన్మదిన కార్యక్రమంలో మొదట అతని చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాలంకరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్లో అధ్యాపకులుగా పనిచేస్తూ, గ్రంథాలయాలపై ఉన్న ఉత్సాహంతో లండన్ వెళ్లి గ్రంథాలయ విభాగంలో విద్యను అభ్యసించి, భారతదేశ గ్రంథాలయాల అభివద్ధికి ఎంతో కషి చేశారని తన కషికి భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించిందని గుర్తు చేశారు. గ్రంథాలయాలను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనము ద్వారా జ్ఞాన సమూపర్జన జరుగుతుందని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని తన నిత్యజీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అనేకమంది మేధావులు తమ అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాలు వెచ్చించడం ద్వారా అత్యంత విజ్ఞానాన్ని పొందారని వివరించారు. కళాశాల గ్రంథాలయానికి నిత్యం ఎంతో సేవలందిస్తున్న కళాశాల గ్రంథపాలకులు బి జగదీష్ ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నేషనల్ క్యారెట్ కోర్ (ఎన్‌సిసి) మహిళ విభాగం ఇంచార్జ్ డాక్టర్ బి కల్పన, కళాశాల సూపరిండెంట్ శ్రీనివాస్, ఎన్‌సిసి క్యాడేట్స్, ఇతర విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వెయ్యేళ్ల భవిష్యత్‌ను కలగన్న కేసీఆర్

- గులాబీ జెండాతో తెలంగాణ రాష్ట్రం
- తెలంగాణ అభివృద్ధితో ఏ రాష్ట్రం పోటీ పడలేదు
- ఏదుల రిజర్వాయర్‌లో సిఎం కేసిఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం
- రిజర్వాయర్ వరకు 300 బైక్‌లతో భారీ ర్యాలీ
- ఘనంగా రైతన్నల సంబరాలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12 (మనం న్యూస్) : వెయ్యేళ్ల భవిష్యత్‌ను కేసిఆర్ కలగన్నారని, ఆయన గులాబీ జెండా ఎగరేస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ తెచ్చిన కేసిఆర్‌కు ప్రజలు అధికారం ఇచ్చారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకానికి సిఎం కేసిఆర్ పర్యావరణ అనుమతులు సాధించిన సందర్భంగా ఏదుల రిజర్వాయర్‌లో శనివారం ఏర్పాటు చేసిన రైతన్నల సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ హాజరు అయ్యారు. వనపర్తి నుండి ఏదుల రిజర్వాయర్ వరకు 300 బైక్‌లోతో యువకుల భారీ ర్యాలీ నిర్వహించారు. సంబరాలకు రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రావడం ఖాయం.. పాలమూరు-రంగారెడ్డితో నీళ్లిస్తామని 2009లోనే కేసిఆర్ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు తెలిపారు. కొత్తగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015 జులై 11న శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పథకానికి రూపశిల్పి కేసిఆర్ అని గుర్తు చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 10లక్షల ఎకరాలు, రంగారెడ్డి, నల్గొండలో 2.50లక్షల ఎకరాలకు నీళ్లు అందనున్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు రూ. 5లక్షల చొప్పున పరిహారం అందజేసి వారి సహకారంతో ప్రాజెక్టు పనులు తుది దశకు తీసుకొచ్చామన్నారు. నేడు దేశంలో ఏ రాష్ట్రం తెలంగాణ అభివృద్ధితో పోడీ పడలేదన్నారు. ఒకనాడు నీళ్లకు గతిలేని స్థితి, పశువులకు గడ్డిలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు తెలంగాణలో పండే పంటలు కొనలేమని కేంద్రం చేతులెత్తేసే పరిస్థితి వచ్చిందని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి అందుతున్నాయని తెలిపారు. పెద్దమండి, ఖిల్లా ఘణపూర్ మండలాల నుండి బిఆర్ఎస్‌లో 250 మంది చేరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులు తెచ్చిన సందర్భంగా సిఎం కేసిఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చిత్ర పటాలకు ఏదుల ప్రాజెక్టు దగ్గర పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వనపర్తి జెడ్పీ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, కోదండన్ భార్గవి, కోటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో గాంధీ చలన చిత్రం ఉచిత ప్రదర్శన

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12, (మనం న్యూస్) : భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 24వ. తేదీ వరకు జిల్లాలోని 6 సినిమి థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో సైతం విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలో వేలాది మంది విద్యార్థులు గాంధీ సినిమాను వీక్షించారని అన్నారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్లి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అనంతరం ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అమృతోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తెలియజేసే 'గాంధీ' చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే గాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు సైతం వీక్షించేల ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఆగష్టు 14న ఉదయం 8 గంటల నుండి 11:30ల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, 15న స్వాతంత్ర్య దినోత్సవం, 20న ఆదివారం ఉండడంతో చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. ఆగష్టు 16 నుండి 24వ. తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో థియేటర్‌ల నిర్వహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు 'గాంధీ' చలనచిత్ర ప్రదర్శనకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమన్వయం చేస్తారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు

- నియోజకవర్గ బిజెపి నాయకులు



బోధన్ ఆగష్టు 12, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మీ నరసయ్య పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు ధ్వజమెత్తారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పార్టీ నే నమ్ముకుని అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకులకు జిల్లా అద్యక్షుడు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు సమావేశాలు నిర్వహిస్తూ స్వార్థ పూరితంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.భాజపా పార్టీ సిద్ధాంతలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు సీనియర్ నాయకులు పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 13 మండలాలకు సంబంధించిన అధ్యక్షులను రాత్రికి రాత్రే మార్చివేయ్యడంపై అసహనం వ్యక్తం చేశారు .వివిధ మోర్చాల అధ్యక్షులు తదితరులు పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఈ రాజీనామాలు సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులకు అందచెయ్యడం జరుగుతుందని తెలిపారు. తాము కేవలం పదవులకు మాత్రమే రాజీనామా చేస్తున్నామని జీవిత కాలం కమల దళంలోనే కార్యకర్తలుగా కొనసాగుతామని పేర్కొన్నారు. ఇకనైనా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకొని అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. రాజీనామా చేసిన వారిలో ఎడపల్లి మండల బిజెపి జనరల్ సెక్రటరీ సతీష్ గౌడ్, బిజెవైయం మండల ప్రెసిడెంట్ ప్రణయ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కృష్ణ, ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమేష్, ఎస్సి మోర్చా అధ్యక్షులు కొటేశ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు పోశెట్టి, కిసాన్ మోర్చా జనరల్ సెకరిట్రీ చిన్నారెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు దేవేందర్ సింగ్, ఓబీసి మోర్చా మండల కన్వీనర్ రాజేందర్ గౌడ్ , మండల కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనుచరుల లబ్ధి కోసమేనా మంత్రి పదవి

- గంగుల అనుయాయులకే బిసి రుణాలు
- అర్హులకు అన్యాయం చేస్తోన్న మంత్రి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు రోహిత్ రావు

కరీంనగర్, ఆగస్టు 12, (మనం న్యూస్): బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అతని అనుచరుల లబ్ధి కోసమే మంత్రిగా వ్యవహరిస్తున్నారా.? అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు మెన్నేని రోహిత్‌రావు ప్రశ్నించారు. నియోజకవర్గంలో వేలాది మంది నిరుపేద బిసిలు రుణాలకోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తుండగా, మంత్రి అనుచరులకు మాత్రం బిసి కోటా కింద లక్షల రూపాయల రుణాలను అందించారని ఆరోపించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ బిసి స్పెషల్ కోటా రుణాలను తన అనుచరులకే అందించి నిజమైన బిసిలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. సమాచార హక్కు చట్టం కింద అధికారులు అందించిన సమాచారం మేరకు మంత్రి అనుచరుల వివరాలు వెల్లడైనట్లు తెలిపారు. బిసి సంక్షేమ శాఖ, బిసి కార్పొరేషన్ ద్వారా 2016 నుండి 2023 వరకు స్పెషల్ కోటా రుణాలను 14 మంది మంత్రి అనుచరులకు ఇప్పించారని తెలిపారు. అర్హులైన బీసీలను గుర్తించి వారికి అందించాల్సిన ఈ సహాయాన్ని దుర్వినియోగపరిచి కేవలం తన అనుచరులకే ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి గంగులపై మండిపడ్డారు. 14 మంది అర్హులలో 10 మంది కరుడు గట్టిన గంగుల కమలాకర్ అనుచరులని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని పేర్కొంటూ ఫోటోలు ప్రదర్శించారు. మంత్రి అనుచరులైన గోడల రంజిత్ కుమార్, కర్ర సూర్యశేఖర్,మునిపల్లి ఫణితలకు మూడు లక్షల రూపాయల చొప్పున ఉప్పు రాజశేఖర్, మొగిళోజి వెంకటేష్, కందుకూరి సాయి కృష్ణ, జక్కు అజయ్, పొన్నం నాగరాజు, తాటి పవన్ కుమార్, పూసల వనితలకు ఐదు లక్షల రూపాయల చొప్పున రుణాలను అందించినట్లు రోహిత్‌రావు వివరించారు. పూసల శ్రీకాంత్ అనే వ్యక్తి మొదట తన భార్య పూసల వనిత పేరిట ఐదు లక్షల రుణం పొంది, ఇటీవల విడుదలైన బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయలు పొందారని తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ బిసి మంత్రా..? ఈ పది మందికి మాత్రమే మంత్రా అని ప్రశ్నించారు. భజనపరులపై పెట్టిన దృష్టిని జిల్లాలోని బీసీ బిడ్డలపై పెట్టడం లేదని మండిపడ్డారు. లోన్స్ పొందిన వారే గంగుల కమలాకర్ కి చెంచాలుగా, పేడ్ బ్యాచ్‌గా సోషల్ మీడియాలో ఒక బృందంగా ఏర్పడి ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఇదే బృందం తమ నివాసంపై కూడా దాడి చేసారని ఆరోపించారు. జిల్లా మంత్రిగా తన బాధ్యతను మరిచి కేవలం కరీంనగర్ నియోజకవర్గం ప్రజలకే ఈ లోన్లు ఇచ్చారని, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాల బీసీలకు ఇదే బీసీ స్పెషల్ లోన్స్ ఎందుకు అందివ్వలేదని ప్రశ్నించారు. మంత్రికి కరీంనగర్ పైన అంతగా ప్రేముంటే నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ లు, దళిత బంధు, మైనారిటీ లోన్ పథకాలను అందించారో తెలపాలన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, టీపీసీసీ సెక్రటరీ రహమాత్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆమీర్, రూరల్ మండల నాయకులు కామిరెడ్డి రామిరెడ్డి, కొత్తపల్లి మండల నాయకులు పంజాల స్వామి గౌడ్, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి అధ్యక్షులు సిరిపురం నాగరాజు, వంశీ, అజయ్, మల్లికార్జున్, పిట్టల సాయి, వాజీద్, సాజిద్, సమీర్, బుర్ర రాహుల్ గౌడ్, భూక్య ప్రేమ్ నాయక్, బుర్ర హరీష్ గౌడ్, చామన పల్లి సంపత్, జెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కనీస సదుపాయాలు కరవై తీవ్ర ఇబ్బందులు

- శివసేన పట్టణాధ్యక్షులు గౌతమ్ గౌడ్



బోధన్, ఆగస్టు 12 (మనం న్యూస్): స్థానిక 19 వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో ప్రజలు మౌళిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని శివసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్ అన్నారు. శనివారం శివసేన పార్టీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు ప్రధానంగా మంచినీటి సమస్య ఉన్నదని, మురికి కాల్వలు లేకపోవడంతో డెంగ్యూ మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారన్నారు. సరైన రోడ్లు లేకపోవడంతో విద్యార్థులకు, కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై శివసేన పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండవుల భూమయ్య, ఉపాధ్యక్షులు మధుబాబు, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, శివ సేన నాయకులు నర్సింలు, బిళ్ళ విజయ్, నరేందర్, శ్రీకాంత్, దుడ్డెల విజయ్, రాజు, శ్రీను, లక్ష్మణ్, రాము, గంగాధర్, డిగంబర్, గంగాధర్, దీపక్, నాగరాజు, బివియస్ నాయకులు లోకేష్ గౌడ్, కాస్ప లింగం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ కార్మికుల దీక్షకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సంఘీభావం



బోధన్, ఆగస్టు 13, (మనం న్యూస్): మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శనివారం నియోజకవర్గం లోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలో దీక్ష చేస్తున్న ఫ్యాక్టరీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సంద్భంగా బోధన్ మండల కిసాన్ సెల్ అద్యక్షుడు, హుంసా సొసైటి చైర్మన్ మందర్నా రవి ఎడమకాలికి ఆపరేషన్ జరగడంతో ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తాహర్ బిన్ హందన్, అంతిరెడ్డి రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు లింగం, నాగేశ్వరావు, నరేందర్ రెడ్డి, గణపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు ఫరాన్, అల్లే రమేష్, దాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12 (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో యువకులు, కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నియోజకవర్గ నేత తూడి మేఘారెడ్డి శనివారం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేమ ని ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నారని వాపోయారు. వనపర్తి ని యోజకవర్గంలో అవినీతి, అక్రమ పాలనకు ఎదురుగా నిలిచి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న తూడి మేఘారెడ్డి సమక్షంలో కాం గ్రెస్‌లో కొనసాగాలన్న భావనతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం మేఘారెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లో గల తన క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 40 మంది, పెద్దమందడి మండలం మనగిళ్ల గ్రామానికి చెందిన 63 మందికి, పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన 12 మందికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

# నర్సంపేట ఇక పచ్చని పంటల తోట

- నర్సంపేటలో ''హర్టికల్చర్ రిసెర్చ్ సెంటర్'' (ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం) మంజూరు
- జీఓ నెం.31 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని 58 సర్వేలో సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ప్రత్యేక కతజ్ఞతలు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్, ఆగస్టు 12, మనం ప్రతినిధి : నర్సంపేట రైతాంగానికి మరో గుడ్ న్యూస్ చెప్పారు సీఎం కేసీఆర్.. నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నాలుగేండ్ల కషి ఫలితమే నేడు నర్సంపేటలో ''ఉద్యానవన పంటల పరిశోదనా కేంద్రం'' (హర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్) ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో మిర్చి పరిశోదనా కేంద్రం ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ, ఒకే పంటపై కాకుండా రైతులు భవిష్యత్‌లో పంటమార్పిడి చేయాలనుకున్నప్పుడు ''హర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్'' ద్వారా చాల పంటలు అందుబాటులో ఉండే విదంగా ఈ కేంద్రం ఉపకరిస్తుంది. మిర్చీ తోపాటు, పసుపు, కాయగూరలు, మామిడి, జామ, నిమ్మ, అరటి, అంగూర, ద్రాక్ష వంటి పండ్లతోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోదన, సీడ్ తయారుకు ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికుతుంది. రాష్ట్రంలో పండే అన్ని పంటలు ఇక్కడ పరిశోదన చేసే వీలుంటుంది. గజ్వేల్ నియోజకవర్గం ములుగు లోని కొండా లక్ష్మన్ బాపూజీ హర్టికల్చర్ యూనివర్సిటికి అనుసందానంగా నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హర్టికల్చర్ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనివిధంగా నర్సంపేటలో పట్టుదలతో ఈ పరిశోదనా కేంద్రాన్ని తీసుకురావడం జరిగింది. సీజనల్ వ్యాధులు అరికట్టే విదంగా మన ప్రాంతంలోనే మంచి సీడ్ ఉత్పత్తికి నెలవుగా నర్సంపేట నియోజకవర్గం నిలవనుంది. భవిష్యత్‌లో హర్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ఇక్కడ ఉండటం వల్ల హర్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు అవకాశం ఉండబోతుంది. అశోక్ నగర్‌లో గతంలో ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ అక్కడ అటవి స్థలం విషయంలో కాస్త ఇబ్బంది ఉండటం వల్ల నేడు నల్లబెల్లి మండలం కన్నారావుపేటలోని సర్వే నంబర్ 58 లో ఈ సెంటర్‌ను ఏర్పాటుకై జీఓ నెం.31 ను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శణ్ రెడ్డి సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్ కి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.



## సమాజానికి హాని చేసే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



వరంగల్, ఆగస్టు 12, మనం న్యూస్ : చట్ట వ్యతిరేక కార్యకలపాలతో పాటు సమాజానికి హాని కలిగించే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ అమలు తీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. స్పెషల్ బ్రాంచ్, సిసిఎస్, టాస్క్ ఫోర్స్, సిసిఆర్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు నమోదు చేసిన పీడీ వివరాలతో పాటు, ప్రస్తుతం పీడీ యాక్ట్ క్రింద జైలుకు వెళ్ళి వచ్చిన వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులతో పాటు, పోలీస్ స్టేషన్ల వారిగా పీడీ యాక్ట్ నమోదు చేయాల్సిన నిందితుల వివరాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు. ముఖ్యంగా భూకజ్జాలు, గంజాయి విక్రయదారులు, వైట్ కాలర్ నేరగాళ్ళు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు సంబంధించి గతంతో పాటు ప్రస్తుత నేర చరిత్రపై పూర్తి సమాచారాన్ని సేకరించాలని, అలాగే పోలీస్ స్టేషన్ల వారిగా ఇలాంటి నేరగాళ్ళ సమాచారాన్ని సేకరించి పీడీ యాక్ట్ నమోదుకు వున్న సాధ్యాసాధ్యాలను సంబంధిత అధికారులతో చర్చించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డిసిపి మురళీధర్, ఎసిపి లు రమేష్ కుమార్, మధుసూధన్, మల్లయ్య తోపాటు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, పీడీ యాక్ట్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నర్మెట్ట, ఆగస్టు 12, మనం న్యూస్ : మండలంలోని వెల్దండలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అందిన సమాచారంతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరును అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. జనగామ మండలం గానుగుపాడు నుండి నర్మెట్ట మండలం వెల్దండకు అనుమతులు లేకుండా ట్రాక్టర్లో ఇసుక రవాణా చేస్తున్న డ్రైవర్ జంగి డి రాజు యజమాని జలంధర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి అనిల్ కుమార్ తెలిపారు.

## దరఖాస్తుల పరిశీలన

నర్మెట్ట, ఆగస్టు 12, మనం న్యూస్ : గహలక్ష్మి పథకంలో భాగంగా అర్జీదారుల నుండి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టినట్టు ఎంపీడీఓ ఎండి ఖాజా మొహినుద్దీన్ తెలిపారు అందిన 946 దరఖాస్తులకు శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టినట్లు, ఈనెల 20లోగా పూర్తి చేస్తామని అన్నారు. కార్యదర్శులు సంబంధిత సిబ్బంది గడపగడపకు వెళ్లి అర్జీదారుల స్థితిగతులను పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్నారని సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అరవింద్ చౌదరి, కార్యదర్శులు కందకట్ల శ్రీధర్, వంశీ, గణేష్, గిరి, అనిల్, కళ్యాణి, యాకూబ్, సుజాత తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు నివారణ టీకాల వితరణ

లింగాల ఘనపురం, ఆగస్టు 12, మనం న్యూస్ : మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో పశువైద్య అధికారిని అనిత ఆధ్వర్యంలో శనివారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్య అధికారిని అనిత మాట్లాడుతూ 200 పశువులకు టీకాలు వేయటం జరిగిందని ఈ టీకా తో వర్షాకాలంలో పశువులకు వచ్చే గాలికుంటూ, లంపి స్కిన్, నట్టల వ్యాధుల నివారణకు దోహధపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపూరం పాల కేంద్ర చైర్మెన్ మెడ తిరుమల్, పశువైద్యులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పాలనంటేనే చీకటి

- కాంగ్రెస్ పార్టీని తరమేస్తేనే పల్లెప్రజల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ పార్టీపై పుట్ట మధూకర్ ఫైర్
- కొయ్యూరులో ఘనంగా మల్హర్ రావు 73 జయంతి వేడుకలు
- పాల్గొన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేశ్





మల్హర్, ఆగస్టు 12, మనం న్యూస్ : తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పీకర్, అతని కుమారుడు ప్రభుత్వ విప్, మంత్రిగా, ఎమ్మెల్యేగా 40 ఏళ్ల మంథని నియోజకవర్గ ప్రజలు ఒకే ఒక్క కుటుంబానికి అధికారమిస్తే మల్హర్ మండలాన్ని చీకట్లోకి నెట్టివేశారని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. తాను 2014 లో మంథని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగేళ్లలోనే మల్హర్ మండల రూపులేఖను మార్చేసి మారుమూల గ్రామాల్లో వెలుగులు నింపానని అన్నారు. శనివారం మల్హర్ రావు 73 వ జయంతి వేడుకలు కొయ్యూరులో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జక్కు రాకేశ్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మల్హర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొయ్యూరు చౌరస్తా వేదికగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే చీకటని.. బీఆర్ఎస్ పార్టీ అంటేనే గ్రామాలకు వెలుగులని ఉన్నారు. తాను ఎమ్మెల్యే గెలిచిన నాలుగేళ్ల కాలంలోనే మల్హర్ మండలంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టానని కానీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మల్హర్ మండల ప్రజలు మెజారిటీని ఇచ్చారని. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం వలనే మల్హర్ మండల అభివద్ధి కుంటుపడిందని పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ రావు ఆశయాలను నెరవేర్చేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని పుట్ట మధూకర్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరేసి 2024 మల్హర్ రావు 74వ జయంతి వేడుకలను కొయ్యూరులో మరింత ఘనంగా జరుపుకుందామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, మంథని ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సూర్య ప్రకాశ్ రావు, మహిళ మండలాధ్యక్షురాలు పంతకాని చంద్రకళ సంపత్, మండల నాయకులు ఎం.డీ తాజొద్దీన్, యాదగిరి రావు, భాద్రపు సమ్మయ్య, యాదండ్ల రామన్న, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీశ్, కో ఆప్షన్ అయుభ్ ఖాన్, సర్పంచులు సిద్ధి లింగమూర్తి, అడ్డూరి కుమారస్వామి,రాజేశ్వరి కత్తెరశాల, మమత నర్సయ్య, ధనలక్ష్మి నారాయణ, విజయ నాగేశ్వర్ రావు, ప్రమీల రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



వరంగల్ రూరల్, ఆగస్టు 12, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ వంగపహాడ్ బిజెపి నాయకుడు పిఏసిఎస్ డైరెక్టర్ తొట్టె గణేష్, గోనెల రాజు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగ్ లాల్, పిఏసిఎస్ చైర్మన్ మేరుగు రాజేష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ ఘనీపక విజయ్ కుమార్, 2 వ డివిజన్ అధ్యక్షుడు జంగా కుమార్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీను, మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, 2 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకటేష్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మంద భాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ రాజు, తోట శ్రీధర్, మాచర్ల అశోక్, తెట్టే సుగునకర్, కొండ రాజు, మునుకుంట్ల నాగరాజు, సదానందం, తెట్టే ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా లైబ్రేరియన్స్ డే




హనుమకొండ, ఆగస్టు 12, మనం ప్రతినిధి : గ్రంథాలయ శాస్త్రం పితామహుడు అయిన ఎస్ఆర్ రంగనాథన్ 131 వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ లోని గ్రంథాలయంలో లైబ్రేరియన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు ముందుగా ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసారు. కళాశాల గ్రంథపా లకుడు డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్ గ్రంథాలయాల అభివద్ధికి, గ్రంధ పాలకుల అభివద్ధికి ఎంతో కషి చేసినటువంటి ఎస్ఆర్ రంగనాథన్ (గ్రంథాలయ పితామహుడు) సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ ధర్మేంద్ర మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా గ్రంథాలయాల్లో కూడా మార్పులు వస్తున్నాయి జూనియర్ కళాశాలలలోని గ్రంథాలయాలను కూడా దీనికి అనుగుణంగా అభివద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో రిటైర్డ్ అయిన లైబ్రేరియన్ రాజన్ బాబుకి, ఇటీవల గ్రంథాలయ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ధర్మేంద్ర, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండ, అశోక్ కుమార్ సీనియర్ లైబ్రేరియన్, సుధీర్ కుమార్ టీజీఓ ఇంటర్ విద్య రాష్ట్ర ఉపాధ్యక్షులు లైబ్రేరియన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్నటువంటి గ్రంథ పాలకులు హాలు నాయక్, సారంగపాణి, గీత, వనమాల, రాజశేఖర్, జగదీష్, అసిఫ్, కళాశాల అధ్యాపకులు అబ్దుల్ గని, రాజ్ కుమార్, అరుణ్ ప్రభాత్, సంతోష్, నవీన్ పాల్గొన్నారు.

## సిరిమల్ల జగన్నాథం 28 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసిన నాయిని



వరంగల్ మట్టెవాడ, ఆగస్టు 12, మనం న్యూస్ : వరంగల్ రామన్నపేటలో 29 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ సిరిమల్ల చెన్నమల్లు తండ్రి సిరిమల్ల జగన్నాథం 28 వ వర్ధంతిని పురస్కరించుకొని సిరిమల్ల చెన్నమల్లు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, డివిజన్ అద్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పోరేటర్ బుద్దా జగన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యుఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, సయ్యద్ రఫీక్, జి మహేష్, సారం కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మినిస్టర్స్ ఉత్తమ దర్యాప్తు అధికారిగా అవార్డు ఎంపికైన ఏసిపి ఎం జితేందర్ రెడ్డి



వరంగల్, ఆగస్టు 12, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఏసిపి ఎస్‌బి విధులు నిర్వహిస్తున్న ఎం జితేందర్ రెడ్డి 2020 సంవత్సరంలో హనుమకొండ ఏసిపిగా విధులు నిర్వహించే సమయంలో జనవరి మాసంలో హనుమకొండ రాంనగర్ ప్రాంతములో ఓ యువతిపై అత్యాచారమునకు పాల్పడి అనంతరం హత్య చేసిన కేసులో ఉత్తమంగా దర్యాప్తు చేసి నిండితుడుకి యావజ్జీవ కారాగార శిక్ష విధించడం జరిగింది. ఇందుకు 2023 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం జితేందర్ రెడ్డికి యూనియన్ మేనిస్టర్స్ ఉత్తమ దర్యాప్తు అధికారిగా అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అవార్డుకు ఎంపికైన జితేందర్ రెడ్డికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, డిసిపి లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కిట్స్ గ్రంథాలయంలో ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం




హసన్‌పర్తి, ఆగస్టు 12, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని ఎర్రగట్టు గుట్ట దగ్గరగల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ గ్రంథా పాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలోని కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్‌కే అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ లైబ్రరీలు డిజిటల్ లైబ్రరీలు ప్రస్తుతం సాంకేతిక విద్యలో వినూత్న ఆవిష్కరణలకు నైతిక స్థంభం అని వెల్లడించారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ 131 వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలోని కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం నిర్వచనం ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ ఎంపీ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం నిర్వహించినందుకు కేంద్ర గ్రంథాలయ విభాగాన్ని అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి రాజగోపాల్, ప్రొఫెసర్ ఎం శ్రీలత, ప్రొఫెసర్ కె శివాని, పిఆర్‌ఓ డాక్టర్ డి ప్రభాకర్ చారి, డాక్టర్ ఎం వీరారెడ్డి, డాక్టర్ కే శివశంకర్, లైబ్రేరియన్ ఇంద్రసేనారెడ్డి, ఎం నిరంజన్, జి రవీందర్, ఎం అరుణ్, పి సుమలత, ఈ రాజు, కే సుధాకర్ సిబ్బంది అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు ఐటి మహాసభలో ఈవి శ్రీనివాస్ రావుకు పురస్కారం



హనుమకొండ, ఆగస్టు 12, మనం న్యూస్ : ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటిఐటిసి) ఆధ్వర్యంలో టిఐటిఏ అధ్యక్షుడు సందీప్ మక్తాల అధ్యక్షతన సింగపూర్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు ఐటి మహాసభలో సామజిక రంగం విభాగంలో తెలంగాణ నుండి ఈవి శ్రీనివాస్ రావుకు సామాజిక సేవ అవార్డు లభించింది. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి ఆధ్వర్యంలో సింగపూర్‌లో ఈ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటి ఇతర రంగాలలో పలువురి ప్రముఖులకు అవార్డు ప్రధానం చేశారు. దాదాపు 80 కి పైగా దేశాల నుంచి తెలుగు ఐటి ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆంధ్ర ప్రదేశ్ ఐటి, పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, తెలంగాణ ఐటి శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, జలవనరుల అభివద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాశ్, తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ పి జగన్మోహన్‌రావు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ (ఏపిఈఐటిఏ) సీఈఓ కిరణ్ రెడ్డి, టిఐటిఏ ప్రతినిధులు బొజ్జం రాణాప్రతాప్, పులి రవి, పుల్లూరు కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా వికలాంగుల సాధికారత సంఘం దశాబ్ది ఉత్సవ వేడుకలు



ఎల్బీనగర్ ఆగస్టు 12 (మనం న్యూస్):మహిళా వికలాంగుల సాధికారత సంఘం దశాబ్ది ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆ సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు కే. రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల మహిళలు, విద్యార్థులు కు వివిధ రకాల ఆటల పోటీలను, కల్చరల్ ప్రోగ్రామ్స్ (క్యారం ,చెస్, షార్ట్ పూ, డాన్స్ ,ముగ్గులు, స్కిప్పింగ్ , పాటలు, అంతాక్షరి) నిర్వహించారు . వీరిలో ఉన్న కలలను ప్రతిభను వెలికి తీయడమే కోసమే పోటీల నిర్వహించినట్లు తెలిపారు. దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంచిపెట్టారు. ఈ ఉత్సవ వేడుకలలో గెలుపొందిన వారికి ఈనెల 26వ తేదీన రవీంద్రభారతిలో మినిస్టర్ చేతుల మీదుగా అవారడ్స్, రివార్డులు అందజేయబడ తానని తెలిపారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు

- ప్రముఖ సినీ నటుడు ప్రదీప్




ఎల్బీనగర్ ఆగస్టు 12(మనం న్యూస్) చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ సినీ నటులు ప్రదీప్ అన్నారు. శనివారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో శనివారం తపస్య కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ దిల్సుఖ్నగర్ బ్రాంచ్ సి ఎ, సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి పాసైన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు 'ఉద్ధాన్ టాపర్స్ టాక్' నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అభినందించారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ చదువు సమాజంలో మంచి గుర్తింపును, గౌరవం ఇస్తుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ,తల్లిదండ్రులకు, కళాశాల యజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం వెంకటరెడ్డి, వర్టికల్ హెడ్స్ సతీష్, శ్రీధర్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న నరసింహారెడ్డి



బషీరాబాద్ ఆగస్ట్ 12 మనం న్యూస్ : తెలంగాణ ఏర్పడ్డాక తాండూర్ నియోజకవర్గంలో బషీరాబాద్ మండల్ ఇందర్చెడ్ గ్రామ పంచాయతీలో మొట్టమొదటి ఎన్నుకోబడిన ఈనాని మాస్ సర్పంచ్ రేవ్య నాయక్ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బషీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి (రాజు పటేల్ ) రెవ్య నాయక్ గారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్ ,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ నరేష్ చౌహన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, నర్సింలు, ఎంపీటీసీ సురేష్ ,అల్లపుర్ సర్పంచ్ శివ ,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్





తాండూర్, ఆగస్టు 13 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, అధిక పనిబరం తగ్గించాలి అధికారుల వేధింపులా ఆపాలని కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాట్లాడుతూ.. రాష్ట్రంలో మెడికల్ అండ్ హెల్త్లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, సుప్రీంకోర్టు చెప్పిన విధంగా అందరినీ పర్మినెంట్ చేయాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, యూనిఫామ్కు 2500 ఇవ్వలి, 180 మెడికల్ లివ్వ ఇవ్వాలి, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. తదితర అంశాలపై చర్చించి పరిష్కారం చెయ్యా లన్నారు. ఆగస్ట 15నుండి నిరవదిక సమ్మె చేసున్నం అన్నారు. ఈ కార్యక్రమంలో రోజా వెంకటమ్మ భారతి సుమలత మల్లమ్మ శ్రీదేవి రాధ పాల్గొన్నారు.

# ఆరోగ్యసూత్ర యోగ

- హుజూర్‌నగర్‌లో అనుష్టాన యోగా శిక్షణ తరగతులు
- ప్రతిఒక్కరికి యోగా తప్పనిసరి
- యోగా నిపుణులు తమ్మర నర్సింహారెడ్డి



హుజూర్‌నగర్ ఆగస్ట్ 12, (మనం న్యూస్): యోగా అనేది 5000సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానము యొక్క అంతర్భాగము. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము కేవలం కొన్ని శారీరక కదలికలు, ఆసనాలు, ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు. కానీ నిజానికి మావవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తిల కలయికే యోగా. విజ్ఞానశాస్త్రం ప్రకారం యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానం. దీనిలో జ్ఞాన యోగము, భక్తి యోగము, రాజ యోగము, కర్మ యోగాలు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ ప్రక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటీలో సమతౌల్యాన్ని, ఏకత్వాన్ని తీసుకు వస్తాయి. ఈ యోగాలో ఉన్న అందమేమిటంటే యోగాసనాలు శరీరానికి దృఢత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్న వారైన, దృఢంగా ఉన్న వారైన లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధచేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్యాకరమైన శారీరక క్రమము నుండి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ మన జీవతంలోని అంతర్భాగమే కానీ అన్య భాగము కాదు, ఇది పుట్టిన దగర నుండి చేస్తున్న ప్రక్రియే. పసిపిల్లల్ని చూస్తున్నట్లయితే వారు రోజు మోతంలో మకరాసనం, పవన ముక్తాసనం ఎన్నో సార్లు వేస్తూనే వుంటారు. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగ దృఢంగా జీవనవిధానం అని ఎదుటి వారి చేత ఆవిష్కరింప చేయడమే మా లక్ష్యం అంటున్నారు యోగా నిపుణులు తమ్మర నర్సింహరెడ్డిదివ్య దంపతులు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన తమ్మర నర్సింహారెడ్డి-దివ్య దంపతులు చిన్ననాటి నుండే యోగా పై ఆసక్తి పెంచుకుని మన హుజూర్‌నగర్ ప్రాంతం లో యోగాపై ప్రజలకు అవగాహణ కల్పించి యోగా ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేసేందుకు అన్ని ప్రాంతాలలో అనుష్టాన యోగా కేంద్రాల ద్వారా ప్రతిరోజు ఉదయం 5-6, 6-7, 7-8 సమయాలలో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇట్టి అవ కాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు.



### వజ్రాసనం....

ముందుగావజ్రాసనంలో కూర్చోవాలి. రెండు చేతులని వీపు వెనుక కట్టుకొని శ్వాస వదులుతూ నెమ్మదిగా వంగి ముక్కుని నేలకి తాకిం చాలి. ఈ స్థితిలో పదిసెకన్ల పాటు ఉంటూ నెమ్మదిగా శ్వాస తీసు కుంటూ యథాస్థితికి రావాలి. ఇలా మూడు సార్లు చేయాలి. ఈ ఆసనం చేయడం వలన కొలెస్ట్రాల్ ఇబ్బందులు తగ్గడంతో పాటు కాలేయానికి, పాంక్రియాస్‌కి చాలా మంచిది. పొట్టలోని పేగులకు బలం చేకూరు తుంది. మధుమేహం ఆదుపులో ఉటుంది. గ్యాస్ ఇబ్బందులు తగ్గుతా యి. నిద్ర బాగా పడుతుంది. ఆస్తమా తగ్గుతుంది.

### కపాలభాతి...

ఈ ప్రాణాయామన్ని 30రోజుల పాటు శ్రద్ద పెట్టి చేస్తే కొలెస్ట్రాల్ ఆదుపులోకి వచ్చేస్తుంది. వెన్నముక నిటారుగా ఉంచి, వజ్రాసనంలో కాని, పద్మాసనంలో కానీ కూర్చుని శ్వాసని పూర్తిగా వదిలేయాలి, మరీ వేగంగా కాకుండా కాస్త సౌకర్యవంతమైన వేగంతో గాలిని తీసుకుని వదులుతూ ఉండాలి. కానీ ధ్యాసంతా శ్వాస వదలడం పైన ఉండాలి పొట్టను లోపలికి లాగి గాలిని బయటకు వదలాలి. ఇలా నిమిషానికి 6సార్లు చేయాలి. పెద్దగా సాధన లేనివారు 20సార్లు చేస్తే సరిపోతుంది. దీనిని రోజూ మూడు నుండి ఐదు నిమిషాల వరకు చేయాలి.



### సూర్యముద్ర...

వెన్నముక నిటారుగా ఉంచి సుఖాసనంలో కానీ, వజ్రాసనంలో కానీ కూర్చోవాలి. శ్వాసపై దృష్టి నిలిపి బొటనవేలు, ఉంగరం వేలిని కలిపి ఉంచాలి. తక్కిన వేళ్లను నిటారుగా ఉంచాలి. ఇలా 5నుండి 15 నిమిషాల పాటు కూర్చుంటే కొలెస్ట్రాల్ ఆదుపులోకి వస్తుంది.

### పూర్ణశలభాసనం..

పొట్టమీద బోర్లాపడుకుని రెండు చేతులు శరీరానికి దగ్గరగా పెట్టుకుని నెమ్మదిగా రెండు కాళ్లు పైకి లేపాలి. ఇలా ఎంత వరకు లేపగలిగితే అంతవరకు పైకెత్తాలి. తల, భూజాలు కూడా పైకి లేపాలి. మోకాళ్ల వంచకుండా నిటారుగా ఉంచాలి. ఒత్తిడి మొత్తం పొట్టమీద పడుతుంది. ఇలా 30సెకన్ల వరకు ఉండటానికి ప్రయత్నించాలి. శ్వాస వదులుతూ యథాస్థితికి రావాలి. కొలెస్ట్రాల్ క్రమంగా ఆదుపులోకి వస్తుంది. ఇవి చేయడం వల్ల చాతీకి, మెడకు బలం చేకూరుతుంది. వెన్నముకకు మంచిది. పొట్ట కండరాలకు, ఊపిరితిత్తులకు మేలు, అండాశయాలు, గర్భాశయం పనితీరు మెరుగుపడుతుంది.

### వర్తులాసనం...

వెల్లకిలా పడుకొని రెండు కాళ్లు మెల్లగా పైకి లేపి తల వెనక్కి తీసుకురావాలి. రెండు చేతులతో రెండు కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. ఈ ఆసనంలో 10సెకన్లపాటు ఉండాలి. నెమ్మదిగా రెండు చేతులని పక్కన పెట్టుకోవాలి. దీని వల్ల కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు జననేంద్రియాలకు మంచిది. దీనిని మెడనొప్పి ఉన్నవారు చేయకూడదు.

ప్రస్తుత బిజి ప్రపంచంలో మానసిక ఒత్తిడిని జయించి ప్రశాంతమైన జీవన శైలిని అలవర్చుకునేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ప్రతిరోజు కనీసం 1గంట ప్రశాంతంగా యోగా చేసినట్లయితే వారి దైనందిన జీవన శైలిలో మార్పులు రావడం తధ్యం.

# ముస్లింల డిమాండ్లు పరిష్కరించండి



తాండూరు ఆగస్టు 13 మనం న్యూస్: తెలంగాణ ముస్లిం డిక్లరేషన్ లోని 22 డిమాండ్లను ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సలీమ్ పాష డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి తాండూర్ పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ముస్లిం డిక్లరేషన్ ఆవిష్కరణ మరియు సంకల్ప సభ నిర్వహించారు. విద్యార్థి నాయకుడు జహీర్ పాష అధ్యక్షుతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సలీమ్ పాష, జాక్ కన్వీనర్ స్కైబాబా, అతిథులుగా జాక్ రాష్ట్ర నాయకులు సయ్యద్ నవాజ్, ప్రొ. అన్వర్ ఖాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సలీమ్ పాష మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల సీఎం కేసీఆర్ పాలనలో ముస్లింలకి అన్నీ రంగాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. సరియైన రాజకీయ ప్రాతినిధ్యం, నామినేటేడ్ పదవులలో ప్రాతినిధ్యం లభించడం లేదు. 14% ఉన్న ముస్లింలకి బడ్జెట్‌లో సరియైన వాటా లభించడంలేదన్నారు. సీఎం కేసీఆర్ పది సంవత్సరాల కింద ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న ముస్లింల కోసం ఒక్క ప్రత్యేక పథకం కూడా ఏర్పాటు చేయలేదన్నారు. అందుకే దగాపడ్డ ముస్లింల సమస్యలను రాజకీయ ఏజెండా మీదికి తీసుకురావడానికి, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 22 డిమాండ్ల కమిటిని ఎరుపట్టుచేశరన్నారు. ప్రభుత్వం డిక్లరేషన్ లో ఉన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ముస్లింలు తగిన బుద్ధి చెపుబోతారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రకటించే తమ మ్యానిఫెస్టోలలో ముస్లిం డిక్లరేషన్ లోని డిమాండ్లను పొందుపరచాలని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సయ్యద్ ముజీబ్ హుస్సైని, అలీమ్, యాసిన్, అహ్మద్, ముస్తఫా, అబ్దుల్ గనీ, జిలానీ, హిదాయ తుల్లా, షేక్ మూజీబ్, లియాఖత్, వాజీద్ మియా, మునీర్ ముస్లిం మత పెద్దలు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు కాంగ్రెస్ టికెట్ ధారాసింగ్‌కే ఇవ్వాలి



కోట్ పల్లి ఆగస్ట్ 12 మనం న్యూస్ : త్వరలో రానున్న శాసనసభ ఎన్నికల్లో తాండూర్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్టు ధారా సింగ్ కు ఇవ్వాలని మాజీ జెడ్పిటిసి అంజయ్య అన్నారు. శనివారం కోటపల్లి మండల కేంద్రంలో విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి, మాణికరావు ఠాక్రే లు తాండూర్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్టు రమేష్ మహారాజుకు ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం ఉందని రమేష్ మహారాజ్ ఆరోగ్యం సహకరించని యెడల ధారసింగ్ గారికి టికెట్టు ఇవ్వాలని కోరారు. గతంలో కాంగ్రెస్ అభిమానులు భారీ మెజారిటీతో పైలట్ రోహిత్ రెడ్డిని గెలిపించుకోగా తీరా గెలిచిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలోకి జంపు కావడం సిగ్గుచేటని, నమ్ముకున్న జనాలకు నమ్మకద్రోహం చేసిన ఘనత రోహిత్ రెడ్డికి దక్కిందని అన్నారు. పేదల వెన్నంటే ఉండి, రైతు రాజ్యాన్ని నడిపించే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి మన కలలను నిజం చేసుకుందామని అన్నారు. గత తొమ్మిదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలేసి ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా చేసి చూపిస్తుందని అన్నారు. ఇటీవల వరంగల్లో నిర్వ హించిన సభలలో రైతు డిక్లరేషన్ విడుదల చేసిందని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 500కి సిలిం డర్, ఐదు లక్షలతో ఇంటి కలను నెరవేరుస్తుందని, ఇవన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతున్నాయని అన్నారు.

# కలకలం రేపిన కల్తీ కారం పొడి వ్యాపారం

- రసాయన పదార్థాలతో రంగులద్ది కల్తీ పదార్థాల విక్రయాలు
- ఆహార పదార్థాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు
- పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి



తాండూర్, ఆగష్టు 12 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కల్తీ కారంపొడి వ్యాపారం చేస్తున్న వ్యక్తులను పట్టుకొని గుట్టు రట్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలో గల లక్ష్మీ కాంత్ షాప్ దుకాణం నందు విక్రయిస్తున్న కల్తీ కారం పోడిని పట్టుకున్న పోలీసులు ఆరా తీయగా అసలు విషయం బయటకొచ్చినట్లు ప్రకటించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పాత కూరగాయల మార్కెట్ నందు ఎజాజ్ తండ్రి ఎండి యూసుఫ్ అనే వ్యక్తి గత కొంత కాలం పాటు పాడైపోయిన కుళ్లిపోయిన ఎండుమి రపకాయ లతో రంగుల రసాయనాలు కలిపి కల్తీ కారం పొడిని తయారీ చేసి తాండూరు పట్టణం తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యాలతో చెలకాటమడే ఇలాంటి కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. గతంలో కూడా కల్తీ అల్లం పేస్టు, నకిలీ టీ పొడి నకిలీ వంట నూనె వంటి నిత్యవసర పదార్థాలను తయారుచేసి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే విదంగా ప్రజలతో విషపూరితమైన ఆహారాన్ని తినిపిస్తున్నారని హెచ్చరించారు. వాటన్నిటిపైన రైడ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు అట్టి వ్యాపార సముదాయాలను సీజ్ చేశామని చెప్పారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

తిరుమలగిరి, ఆగస్టు 12(మనం న్యూస్) : రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలో జడ్పీహెచ్ఎస్ సీపీఎస్ ఎస్.బి.సి ఎస్.సి కాలని తిరుమలగిరి, నందాపురం, తాటిపాముల, ఆనంతారంలోని మోడల్‌స్కూల్‌లలో సభ్యత్వ నమోదు ముమ్మరంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీఎస్ఎం.ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికుమార్, సోమయ్య, వీరునాయక్, జానయ్య, సోమసుందర్, చారి మధు, లింగయ్య, రజిని, కవిత, హేమలత, రాధ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధు గృహలక్ష్మి నిబంధన సడలించాలి

తిరుమలగిరి, ఆగస్టు12(మనం న్యూస్): బీసీ యువజన సంక్షేమ సంఘం తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షుడు అంబటి మహేష్‌గౌడ్ మండల మున్సిపాలిటి కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బంధు గృహలక్ష్మి పథకాలలో ఆంక్షలు లేకుండా పథకల అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు అంబటి మహేష్‌గౌడ్ మండల మున్సిపాలిటి కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బంధు గృహలక్ష్మి పథకాలలో ఆంక్షలు లేకుండా పథకాల అమలు చేయాలని కోరారు.

## ప్రతి ఒక్కరు బోధకాలు మాత్రలను వేసుకోవాలి

నడిగూడెం, ఆగస్టు12(మనం న్యూస్): బోధ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్ కోరారు. సంవత్సరానికి ఒకసారి ఆల్బెండజోల్ డీఈసీ మాత్రలు వేసుకోవడం ద్వారా వ్యాధి రాకుండా కాపాడవచ్చన్నారు. శరీరంలో వ్యాధి లక్షణాలు రావడానికి 10 నుంచి 20 సంవత్సరాల పట్టే అవకాశం ఉందని ఒక్కసారి వ్యాధి వస్తే మన శరీరంలో మైక్రో ఫైలేరియా లార్వా నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు ఈమాత్రలు మింగాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ గుండు శ్రీను, ఉపసర్పంచ్ నసీమా, వైద్యాధికారి డాక్టర్ హరినాద్, విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, రాధా, మహేశ్వరి, ఆశాకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నడిగూడెం, ఆగస్టు 12(మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు సానుభూతిపరులకు ఎల్లప్పుడూ ఉండగా ఉంటామని కోదాడ మాజీ శాసన సభ్యురాలు నలమాద ఉత్తుమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సోమభారతమ్మ, కాసాని కాశయ్యగౌడ్, దార్ల పెంటయ్య, కందాల బుచ్చిరెడ్డిల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల గాయపడిన జొన్నలగడ్డ చందును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ పగడాల పద్మాప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మెలుగురి ఉపేందర్, మాజీ సర్పంచ్‌లు రామిని విజయవర్ధన్‌రెడ్డి, పసుపులేటి వినయ్, వర్ధన్‌బాబు, సోమగాని రవి, వీఎల్ఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించండి

- డాక్టర్ కారం మధు
- రఘునాధపాలెం గ్రామపంచాయతీలో వైద్య శిబిరం



కరకగూడెం, ఆగస్టు 12 (మనం న్యూస్): కరకగూడెం మండలం రఘునాధపాలెం గ్రామపంచాయతి పరిధిలోని గ్రామాలలో కరకగూడెం వైద్యాధికారి డాక్టర్ కారం మధు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరం, జలుబు, దగ్గు, దురదలు, దద్దుర్లు,కండ్లకలక ఉన్న వారిని గుర్తించి మందులు అందజేయడం జరిగిందిఅని ఆయన తెలిపారు.పిల్లలుకు వ్యాధులకు గురి కాకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.అలాగే పాఠశాల లోని భోజనశాల, వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు, మురుగు నీటి కాలువలు పరిశీలించి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలి అని సూచించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం సర్పంచ్ పోలబోయిన నరసింహారావు కృష్ణ నరసింహారావు, ఏఎన్ఎమ్ పద్మ, రమాదేవి, హెల్త్ అసిస్టెంట్స్, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెచ్చా నాగేశ్వరరావుకు ఘన సన్మానం



దమ్మపేట, ఆగస్ట్ 12, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటి సుబ్బన్న గూడెంలో ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావును ఆదివాసీలు ఘనంగా సన్మానించారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావని, .ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి జరిగిందనీ 2009న ఏర్పడ్డ నియోజకవర్గం విద్య వైద్యంలో వెనకబడ్డ విషయం తెలిసిందే అయితే ఇటీవలే అశ్వారావుపేటకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు 100 పడకల ఆసుపత్రిని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు మంజూరు చేయించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకులు తెల్లం రామారావు, కొర్సా వెంకటేష్ దొర, కొండ్రు సుధాకర్ రావు, కుర్సం చిన్న రాజు. తదితరులు పాల్గొన్నారు.

## విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 12, మనం న్యూస్: శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూల మొగిలి తిప్పని కుమార్ పంజాల మొగిలి,తిప్పని తిరుపతి, రోహిత్, రంజిత్,అనిల్,అభిషేక్,రాకేష్, అజయ్, సునీల్‌లతో పాటు తదితర యువకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన విజయరమణరావు ఈ కార్యక్ర మంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి పోశాల సదానందం, బొడ్డుపెల్లి సాయికిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండాలి




సుల్తానాబాద్, ఆగస్ట్ 12, మనం న్యూస్: విద్యార్థులు ప్రజా స్వామ్యంలో ఎన్నికల పట్ల అవ గాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ సెయింట్‌మేరీస్ పాఠశాల కరెస్పాండెంట్ ఫాదర్ తుమ్మ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పాఠశా లలో జరిగిన ఎన్నికల లెక్కింపు కార్యక్రమం తర్వాత గెలుపొందిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకత సంతరించుకున్న రాజ్యాంగం అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజం గంలో ఎన్నికలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహన కలిగించేందుకే ఎన్నికలు నిర్వహించి వారికి ప్రతి విషయం తెలియపర్చినట్లు తెలిపారు. గెలుపొందిన వారిలో ఎస్పిసెల్‌గా మౌనిక,ఏఎస్పిలేగా అలేఖ్య,స్పోర్ట్స్ సెక్రటరీ గా వేధఘ్ను, కల్చురల్ సెక్రటరీ గా స్ఫూర్తి,డిసిప్లీన్ సెక్రటరీగా శ్రీ వర్షిణీలు ఎ న్నికయ్యారని తెలిపారు. ఇదే క్రమంలో బ్లూ గ్రూప్ కెప్టెన్‌గా కౌశిక్,వైస్ కెప్టెన్‌గా అక్షర,గ్రీన్ గ్రూప్ కెప్టెన్‌గా జశ్వంత్ తేజ,వైస్ కెప్టెన్ గా సింధుజా రాజ్,రెడ్ గ్రూప్ కెప్టెన్‌గా రాజు,వైస్ కెప్టెన్ గా శ్రీ వర్షిణి, ఎల్లో గ్రూప్ కెప్టెన్‌గా త్రీనాథ్,కెప్టెన్ గా ఆశ్రితలు ఎన్నికైనట్లు తెలి పారు. ఎన్నికయిన విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైనా విద్యార్థులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన పదవులకు పాఠశా లలో న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఎన్నికల అధికారు లుగా పాఠశాల అధ్యా పకులు వ్యవహరించి ఎన్నికల నియమావళిని విద్యా ర్థులకు అర్థమమే విధంగా తెలియజేప్పారు. కార్యక్రమానంతరం విద్యార్థులు ప్రత్యేకంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్ర మాల్లో భారతదేశ సాంప్ర దాయ పరంగా దుస్తులు ధరించి నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాం డెంట్ ప్రిన్సిపాల్ తుమ్మ అశోక్‌రెడ్డి,అసిస్టెంట్ ఫాదర్ వినయ్, పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలన

- కలెక్టర్ ప్రియాంక



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 12, (మనం న్యూస్): గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు స్వీకరణకు గడువు ముగిసినందున విచారణ ప్రక్రియకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అధికారులను ఆదేశించారు. శనివారం గృహలక్ష్మీ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్సో అర్హుల జాబితా రూపకల్పనలో పాటించాలిసిన మార్గదర్శ కాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేది నాటికి వచ్చిన దరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నదని యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియ పర్యవేక్షణ అన్ని మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలన చేయాలని చెప్పారు. విచారణ ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులతో కమిటీ వేయనున్నట్లు చెప్పారు. విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపా ట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. విచారణ ప్రక్రియపై మండల స్థాయి, మున్సిపల్ స్థాయిలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. విచారణ తదుపరి ఆర్డీఓలు ధ్రువీకరణతో జాబితా నివేదికలు అందచేయాలని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈఓ విద్యాలత, డిపిఓ రమాకాంత్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓలు శిరీష, మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 12, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని స్థానిక అశ్వారావు పేట మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వంట వార్పు ద్వారా నిరసన కార్యక్రమాన్ని చేపట్టినారు, గత నెలలో 10, 11 తేదీలలో 48 గంటల సమ్మెను నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో నిర్వహించే సమయంలో డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసుని తమకు అందించడం జరిగింది. ఆ నోటీస్ లో 15రోజులలోపు. మా సమస్యలను పరిష్కరిస్తారని లేని యెడల నిరవధిక సమ్మెను కూడా చేస్తామని తెలియజేయటం జరిగిం దని తెలిపారు, కానీ ప్రభుత్వం వారు 15 రోజులలోపు ఎటువంటి చర్చలకు మమ్మల్ని పిలవటం కానీ లేదా సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కరించటం గాని చేయలేదని ఈ కారణంగానే ఆగస్టు 16వ తేదీ నుండి నిరవధిక సమ్మెను చేయటానికి పూనుకున్నా మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంత మను చర్చలకు పిలి సమస్యల పరిష్కరించాలని కోరారు. లేనియెడల అన్ని విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెను చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల అందరినీ ఎటు వంటి పరీక్షలు లేకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం వారు జులై 26వ తేదీన విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ నోటిఫికేషన్ 2/2023ను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా నాయకులు సలీం, సాబీర్ భాష, అశ్వారావుపేట మండల కార్యదర్శి రఫీ, మహిళా నాయకులు సత్యవతి, దిల్షా, మరియు అశ్వారావుపేట రెండవ ఏఎన్ఎం జిల్లా కార్యదర్శి రాములమ్మ, సిబ్బంది మొడియం చిన్న లక్ష్మి, జయలక్ష్మి, స్వరూప రేవతి, అరుణ, జ్యోతి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



భద్రాచలం, ఆగస్టు 12, (మనం న్యూస్): స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు భద్రాచలం నియోజకవర్గం 14:50 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిధులు విడుదల చేసినందుకుగాను, శనివారం బిఆర్ఎస్ మండల కమిటీ తరపున ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్స్ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృషితో మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సహకారంతో ముఖ్యమంత్రి ని కలిసి భద్రాచలం నియోజకవర్గంనికి నిధులు తెచ్చుకోవడం జరిగినది. దాన్లో నుండి భద్రాచలం ఏపీఆర్జేసీ దగ్గర నుండి చర్ల రోడ్డు రాజుపేట కాలనీ వరకు,కూనవరం రోడ్డు ఎన్టీఆర్ స్టాచ్ దగ్గర నుండి ఆర్టీవో ఆఫీస్ దగ్గర వరకు డివైడర్స్ సెంటర్ లైటింగ్ ,స్థానిక చికెన్ మార్కెట్ నందు కూరగాయల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం భద్రాచలం పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీల కోసం నిధులు తీసుకురావడానికి జరిగినది. అందుగ్గాను నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రివర్యులు హరీష్ రావుకి నిధులు తీసుకురావడానికి కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్స్ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నర్రా రాము, అధికార ప్రతినిధి బల్ల రాంబాబు ,మాజీ మండల అధ్యక్షులు యశోద నగేష్, కనకదుర్గమ్మ చైర్మన్ చింతాడ రామకృష్ణ ,గ్రంధాలయం చైర్మన్ మామిడి పుల్లారావు, దిశ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు, డివిజన్ యూత్ అధ్యక్షులు మల్లెల లోకేష్ ,మహిళా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి ,సీనియర్ నాయకులు చాట్ల రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, బీసీ నాయకులు శంకర్ ఒకటో వార్డు అధ్యక్షులు మల్లెల రాంబాబు, పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



భద్రాచలం, ఆగస్టు 12, (మనం న్యూస్) గోదావరి వరదలు అనంతరం డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందడం వల్ల భద్రాచల నియోజకవర్గ ప్రజలు చాలామంది జ్వరాల బారినపడి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగింది. వారికి ఏ మేరకు వైద్య సదుపాయం అందుతుందో ప్రజలను అడిగి తెలుసుకునేందుకు శనివారం నాడు ఎమ్మెల్యే వీరయ్య ఆకస్మికంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మొత్తం 76 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా దానిలో 37 మంది వైద్యులను నియమించి మరల వారిలో 21 మందిని బూర్గంపాడు, మణుగూరు, ఇల్లందు, అశ్వారావుపేట ఆసుపత్రులకు డెప్టేషన్ మీద పంపించటం తీవ్ర అభ్యంతరమని, ప్రస్తుతం కేవలం 16 మంది భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పనిచేయటం చాలా దౌర్భాగ్యం అని అన్నారు.నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణ ఏరియా ఆసుపత్రిలో కేవలం 16 మంది డాక్టర్లు నియమించి మిగతా వారందరినీ వేరే ప్రాంతాలకు పంపించి ఇక్కడ గిరిజన ప్రాంత అమాయక ప్రజల ఆరోగ్యాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని వెంటనే డిప్యూటేషన్లు రద్దుచేసి డాక్టర్లను తిరిగి భద్రాచలం ఆసుపత్రికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి డాక్టర్ల డిప్రెషన్లు క్యాన్సిల్ చేసి వెంటనే భద్రాచలం రివర్షన్ ఇవ్వాలని కోరారు .వారు కూడా సానుకూలంగా స్పందించి సోమవారం రివ్యూ చేసి పంపిస్తామని తెలియజేశారు.

## కోర్ట్ బిల్డింగ్‌ను పరిశీలించిన ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి

మధిర, ఆగస్ట్ 12, (మనం న్యూస్): మధిర కోర్టు భవనమును ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జగజ్జీవన్ కుమార్ శనివారం పరిశీలించారు. మధిర కోర్టు భవనం పురాతన కట్టడం శిథిలావస్థలో ఉండడం వల్ల కోర్ట్ భవనంను నిర్మించేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించిందిగా క్రొత్తగా నిర్మింపబోయే ప్లాన్ ను జిల్లా ప్రధాన జడ్జ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్టాపూర్ణచంద్ర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజడ్ల పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్ నెల్లూరి రవి కుమార్, సెక్రటరీ చావాలి రామరాజు, సీనియర్ న్యాయ వాదులు మోహన్ దాస్, నంబూరి జనార్ధన్ పల్లపోతుల కృష్ణారావు, సతీష్, విజయ్ కుమార్, ఆర్‌బి జె.ఈ రాజేష్, పెనుబల్లి ఆర్‌బి డి.ఈ శంకర్ రావు,ట్రైనీ ఐపిఎస్ ఆఫీసర్ అవినాష్ కుమార్, టౌన్ ఎస్ఐ రాజేష్, జిల్లా కోర్ట్ నాజర్ రాధే శ్యామ్, కర్లపూడి శ్రీనాధ్, మధిర కోర్ట్ సూపరింటెండెంట్ వెంకన్న, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## సోలార్ షెడ్ నిర్మాణం పూర్తి

- సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు



ఖమ్మంబ్యూరో, ఆగస్టు 12 (మనం న్యూస్) : రాష్ట్రంలో కొత్తగా నిర్మాణం చేసుకున్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాల్లో మొట్టమొదటి సోలార్ షెడ్ ఖమ్మంలో నిర్మాణం పూర్తయి ఆగస్టు 15 న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు సోలార్ షెడ్ తోపాటు, 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్, గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. రాష్ట్రంలో క్రొత్తగా నిర్మాణం చేసిన ఐడిఓసి లలో ఖమ్మం జిల్లాలో మొట్టమొదటగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఖమ్మం కలెక్టరేట్, దేశంలోనే పూర్తిగా సోలార్ పవర్ ఏర్పాటుచేసిన మొదటి కలెక్టరేట్ భవనంగా నిలుస్తుంది. ఇట్టి 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్ తో రోజుకు 800 నుండి 1000 యూనిట్ల పవర్ ఉత్పత్తి అవుతుంది. ఇట్టి ప్లాంట్ ఉత్పత్తి పవర్ ని ఐడిఓసి అవసరాలకు ఉపయోగిస్తారు. సోలార్ ప్లాంట్ తో ఐడిఓసి భవనమంతా గ్రీన్ బిల్డింగ్ గా మారుతుంది. ఐడిఓసి అవసరాలకు పోనూ మిగిలిన పవర్, గ్రిడ్‌కు అనుసంధానంతో గ్రిడ్‌కు వెళుతుంది. దీనితో విద్యుత్ నికర వినియోగానికి మాత్రమే బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో నెలకు సుమారు 80 వేల నుండి లక్ష రూపాయల వరకు విద్యుత్ చార్జీల ఆదా అవుతుంది. సిబ్బంది, అధికారుల వందలాది వాహనాలకు పార్కింగ్ ఏరియాకు, రూఫింగ్ నీడగా కూడా ఇది ఉపయోగపడుతుంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



బూర్గంపహాడ్, ఆగష్టు 12 (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల కేంద్రంలోలయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో శ్రీరామ అవధూత ఆశ్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కేదరేశ్వరరావు ఆధ్వర్యంలో దాదాపు 100 మంది పేదలకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ ఆరుద్ర సత్యనారాయణ, క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, క్లబ్ ట్రెజరర్ రంజాన్, క్లబ్ మార్కెటింగ్ ఇంచార్జి రంగచార్యులు, క్లబ్ లీడర్షిప్ ఇంచార్జి రంగనాధ ఆచార్యులు ఆశ్రమ నిర్వాహకుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతూ పేదలకు, వృద్ధులకు బాధితులకు స్వచ్ఛందంగా సేవ చేయటం లో లయన్స్ ఇంటర్నేషనల్ -లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని ఎల్లవేళలా ముందుంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకరావు, సాంబశివరావు, నాయుడు, దార నరసింహారావు, బీఎస్పీ నాయకులు కే.వి రమణ తదితరులు పాల్గొన్నార

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డాక్టర్ ప్రియాంక



అన్నపురెడీపల్లి, ఆగస్టు 12 (మనం న్యూస్): వరదలు వచ్చి తగ్గినప్పుడు ఇళ్లను, పరిసరాలను శుభ్రం చేసుకోవలని, నీళ్లు కలుషితం అవుతాయి కాబట్టి కాచి చల్లార్చే నీళ్లు తీసుకోవడము, వేడి ఆహార పదార్థాలు తీసుకోవడము, కీటక జనిత వ్యాధుల ఐన మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండ నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, పూలకుండీలలో, టైర్లలో, నీటి డ్రమ్స్ లో నీళ్లు లేకుండా చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు పారిశుధ్య కార్మికులు కాలువలు శుభ్రం చెయ్యాల న్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశాలు గ్రామాల్లో ప్రతి ఇంటిని తిరిగి వాటికి పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా కలిపించ టం జరిగిందని, గ్రామలలో కొంత మందికి జ్వరం , జలుబు, దగ్గు చిన్న చిన్న రుగ్మతలు, ఉన్న వారికి రక్త పరీక్షలు చేసి, మందులు, ఓఆర్ఎస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు, ఆశాలు నజిమా, లక్ష్మి, విజయ, చందవత్ లక్ష్మి, సీత తదితరులు పాల్గోన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 12, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిపి దంపతులకు నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతి రావు శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## గద్దర్ మరణం తీరని లోటు

- ఆరేపల్లి మోహన్ ప్రగాఢ సానుభూతి



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 12 (మనం న్యూస్)గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా యుద్దనౌక గద్దర్ సంస్మరణ సభను శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మాజీ ఎమ్మెల్యేమోహన్ సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవారితో గడిపిన సమయాన్ని, ప్రజా సమస్యల పై చేసిన పోరాటాలను స్మరించుకోని, వారి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ (మార్షల్ ), అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మేడి మహేష్, అడ్వకేట్ నర్సింగ్ రావు, నిర్వాకులు జక్కన పెల్లి గణేష్, ఎస్టిఒ దేవేందర్, స్వేరోస్ శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ఎమ్మెల్యే సతీష్ కుమార్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 12, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతి రావు శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఎస్ఆర్ రంగనాథం జయంతోత్సవం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 12, (మనం న్యూస్): హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంఘనాథం జయంతోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రంగనాథం సేవలను వక్తలు శ్లాఘించారు. వారి ఆశయ సాధన కోసం పాఠకులు విశేష కృషి చేసి బంగారు భవిష్యత్ బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాది బాణాల శ్యాం సుందర్ అధ్వర్యంలో కొనసాగింది. ప్రవీణ్, నెహ్రూ రాజు విజయ్, వినోద్, రవిందర్ పాల్గొని ఘన నివాళులర్పించారు.

## మేరీ మాటి మేరా దేశ్

## ప్రతిజ్ఞ చేసిన విద్యార్థినులు



రామకృష్ణాపూర్, ఆగష్టు 12 (మనం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు బిజెపి పట్టణ అద్యక్షులు మహంకాళి శ్రీనువాస్ అద్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో మేరిమాటి మేరాదేశ్ పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. నేను పుట్టిన నేల నన్ను కన్న దేశం మన మట్టికి నమస్సులు మన వీరులకు వందనం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో నావంతు పాత్ర పోషిస్తానని చేతిలో మట్టి పట్టుకోని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎల్పుల సత్యనారా యణ, బిజెపి పట్టణ నాయకులు వైద్య శ్రీనివాస్, బిజేవైయం పట్టణ అద్యక్షులు సంతోష్ రాం, దొంతమల్ల శ్యాం,బుక్య బాలాజీ, సుంకరి లచ్చన్న, గోడిశెల తిరుపతి, కూనమళ్ళ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై డ్రైనేజీ గుంత.. పొంచి ఉన్న ప్రమాదం..

- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

చిగురుమామిడి, ఆగస్టు 12 (మనం న్యూస్): అంతా అభివృద్ధి చేస్తున్నాం.. ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతోన్న మాటలు కేవలం ప్రకటనల వరకే పరిమితమవుతున్నాయి.. రోడ్లను అద్దాలుగా తీర్చుదిద్దుతున్నామని పేర్కొంటున్న పాలకుల మాటలు ఆచరణలో మాత్రం కానరావడం లేదు. గతుకులమయమైన రోడ్లు, పగిలిపోతున్న డ్రైనేజీల పైపులతో రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నా పట్టించుకున్న నాథుడే కరవవుతున్నాడు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రోడ్లను పరిశీలిస్తే ఇదే అవగతమవుతుంది. మండల కేంద్రమైన చిగురుమామిడిలో ప్రధాన రహదారులతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రధానంగా మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలున్న రహదారి పూర్తి అధ్వా న్నంగా తయారైంది. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయాధికారి కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్, విద్యుత్ సబ్ స్టేషన్, ఐకెపి కార్యాలయాలున్న ప్రాంతాలకు వెళ్లే రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. గాంధీ విగ్రహం సమీపాన ప్రభుత్వ కార్యాలయాల వైపుకు వెళ్లే దారిలో నడిరోడ్డులో డ్రైనేజీ కోసం వేసిన పైపులైన్ పగిలిపోయి, ఆ ప్రాంతంలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా పరిణమించింది. ఇది ఏర్పడి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు. ఈ ప్రాంతం గుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తున్న ప్పటికీ ఆ సమస్యను తీర్చడానికి మాత్రం ఎవరూ కృషి





చేయడం లేదు. రోడ్డు పైనే ప్రమాద కరంగా ఏర్పడ్డ గుంత కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పట్టనట్లు వ్యవహ రిస్తుండడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డ్రైనేజీని మరమ్మత్తు చేయ డంతో పాటు రోడ్డును బాగుపరచాలని కోరుతున్నారు.

# డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

- సీపీ ఎల్ సుబ్బరాయుడు



కరీంనగర్ క్రైం, ఆగస్టు 12, (మనం న్యూస్): కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండ టంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరి గిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఎసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడ దని, మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అవినీతికి పాల్పడుతోన్న రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 12, (మనం న్యూస్): పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు రేషన్ బియ్యం ఇస్తుంటే కొంతమంది రైస్ మిల్లర్లు తమ ఏజెంట్లను పెట్టుకొని రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేస్తూ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని, అలాంటి రైస్ మిల్లర్లపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల కేంద్రంలో రైస్ మిల్లుల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నా, సంబంధిత సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రైతుల నుండి ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని 2022-2023 సంవత్సరంలో రైస్ మిల్లర్ల కేటాయింపులకు తగ్గట్టుగా బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని పేర్కొన్నారు. ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టు బడులు పెట్టారని, కొంతమంది రైస్ మిల్లర్లు మరో జిల్లాలో కోట్లాది రూపాయలతో రైస్ మిల్లు నెలకొల్పారని ఆరోపించారు. ధాన్యాన్ని రికవరీ చేయడంలో ప్రభుత్వం, అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉన్న జిల్లాలోనే 81 రైస్ మిల్లర్లకు నోటీసులు జారీ చేసి నెల రోజులు గడుస్తున్నా సదరు అవినీతి రైస్ మిల్లర్లు బియ్యాన్ని లెవీ పెట్టడం లేదని వాసుదేవరెడ్డి తెలిపారు. సివిల్ సప్లై జిల్లా అధికారులపై అవినీతి రైస్ మిల్లర్లు ఒత్తిడి తెస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, తమకు ఎందుకు వచ్చిందని సివిల్ సప్లై అధికారులు గుమ్మనంగా ఉంటున్నారని, వీరికి అవినీతి మరకలు అంటాయా అనే అనుమానం వస్తుందన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలు అనేక హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. హామీల అమలుకు ప్రజలు సంఘటితమై ఎక్కడికక్కడ నాయకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్ లు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవి గౌడ్



సిరిసిల్ల అర్బన్, ఆగస్టు12 (మనం న్యూస్): బిసి హాస్టళ్ల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్నారు. శనివారం బిసి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కా భవనం లేక విద్యార్థులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారని, పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు లేక అనేక అవస్థల పాలవుతున్నారన్నారు. వర్షాకాలంలో సమస్యలు మరింత తీవ్ర తరం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జూనియర్ కళాశాల అధ్యక్షుడు చిట్టబోయిన రాకేష్, హాస్టల్ విద్యార్థులు రమేష్, నరేష్, సునీల్, వంశీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ చైర్మన్ రామారావు పద్మశాలీలకు క్షమాపణ చెప్పాలి




రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 12 (మనం న్యూస్): పద్మశాలీలను అగౌరవ పరిచేలా వ్యాఖ్యలు చేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిరిసిల్ల పద్మశాలి కులసంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు కలిగిన పద్మశాలీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైందికాద న్నారు. పద్మశాలి ఓట్లతో గెలిచామా అని వ్యాఖ్యానించిన రామారావు, పద్మశాలి కుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. రామరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం వెనుక మంత్రి కెటిఆర్ అండదండలున్నాయని పద్మశాలి సామాజిక వర్గం భావిస్తుంద న్నారు. ఇది అవాస్తమైతే సిరిసిల్ల పద్మశాలి లకు, బిసిలకు క్షమాపణ చెప్పించవలసిన బాధ్యత మంత్రి కెటిఆర్ పై ఉందని వారు పేర్కొన్నారు. లేని పక్షంలో సిరిసిల్లలో పద్మశాలితే కాకుండా బిసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం ప్రజలందరూ ఐక్యమై, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని సిరిసిల్లలో భూస్థాపితం చేసి, దొరల అహంకారానికి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, నాయకులు సిరస్వాల్ కైలాష్ ఎనగంటి నరేష్, గుడ్ల విష్ణు, చొప్పదండి శ్రీనివాస్, దూడం శివప్రసాద్, గాజుల సదానందం, మోర శ్రీనివాస్, ద్యావ పెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్



తిమ్మాపూర్, ఆగస్టు 12 (మనం న్యూస్) : లక్ష రూపాయల ఋణం ఇస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేస్తు న్నదని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆరోపించారు. బీసీ లకు జరుగుతున్న మోసాలపై మండలాల వారిగా నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మండలంలోని రామక్రిష్ణకాలనీలో ఓబీసీ మండల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిభాపూలే విగ్రహం వద్ద నల్ల రిబ్బన్ లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని బీసీ లను మోసం చేసిన కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, మండల పార్టీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న బీసీ వర్గాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అర్హులైన వారందరికీ రుణాలు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే రాష్ట్ర ప్రభు త్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడించ డానికైనా సిద్దమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టి ముక్కల తిరుపతి రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు గౌడ్,జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి చెపూరి దిలీప్, చెన్నబోయిన శ్రీనివాస్, కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, భూతం కుమార్, రావులకారి సుధాకర్, కోతి రాజు, సోన్నాకుల శ్రీనివాస్, భూతం లక్ష్మణ్, రేగూరి సుగుణాకర్, రెవెల్లి శ్రీనివాస్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 12 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 2 పరీక్షలకు సిద్ధమవుతున్న ఐదు లక్షల 75 వేల మంది నిరుద్యోగుల జీవితాలతో సిఎం కెసిఆర్ చెలగాట మాడుతున్నారని పేర్కొంటూ సత్యాగ్రహ దీక్ష చేస్తున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుఉలు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గృహ నిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ముఖ్య మంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జి మేకల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా సంఘటన మంత్రి మహేష్, జిల్లా కోశాధికారి కాంపల్లి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండపల్లి శ్రీకాంత్, మహంకాళి తిరుపతి, మానకొం డూరు నియోజకవర్గ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శులు గొల్లపు వెంకన్న గౌడ్, కుమ్మరి సంపత్, మంద రవీందర్, కొంకట శేఖర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మారేపల్లి మొగుల య్య, దొడ్డే శ్రీనివాస్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ అధ్య క్షులు నల్లాల రాజేందర్, మాన కొండూరు అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు భువనగిరి ప్రభాకర్, వివిధ మండలాధ్యక్షులు సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి మేక సాయి కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఎలుగుబంటి హల్‌చల్

- భయంతో పరుగులు పెట్టిన స్థానికులు
- ముప్పుతిప్పలు పెట్టించిన ఎలుగుబంటి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 12 (మనం న్యూస్): కరీంనగర్ నగర శివారులో ఎలుగుబంటి సంచారం కలకలం సృష్టించింది. నడిరోడ్డుపై తిరుగుతూ ప్రజలను పరుగులు పెట్టించింది. అటవీ, కొండల ప్రాంతాల్లో ఉండాల్సిన ఎలుగుబంటి జనావాస ప్రాంతాల్లోకి రావడం, అదీ ప్రధాన రహదారి వెంబడి తిరగాడడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం రాత్రి బొమ్మకల్ పరిధిలోని రజ్వీ చమాన్ ప్రాంతంలో కనిపించిన ఎలుగుబంటి, శనివారం ఉదయం రేకుర్తిలో నడిరోడ్డుపై ప్రత్యక్షమైంది. దీంతో ఆ ప్రాంతంలోని ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఎలుగు బంటి వచ్చిన సమాచారాన్ని అధికారులకు తెలియపరచగా, వరంగల్ నుంచి వచ్చిన అటవీ శాఖ ప్రత్యేక బృందం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఇండ్లు, చెట్ల పొదల మధ్య దాక్కున్న ఎలుగు బంటిని పట్టుకునేందుకు యత్నించగా వారికి చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టింది. చుట్టూ వలలు ఏర్పాటు చేసి మత్తు ఇంజక్షన్ ఇచ్చి దాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఎలుగుబంటిని పట్టుకోవడానికి రెస్క్యూ టీం మొత్తం 12 గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఎలుగుబంటి చిక్కడంతో బొమ్మకల్, రేకుర్తి వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# బాలికను చంపింది చిరుతే



**తిరుపతి, ఆగస్టు 12 (మనం న్యూస్):**

అలిపిరి నడకదారిలో లక్షిత అనే ఆరేళ్ల చిన్నారి తప్పిపోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అయితే ఆ అమ్మాయి చిరుత దాడిలో మృతి చెందినట్లుగా గుర్తించారు. నెల్లూరు జిల్లా కొవ్వూరుకు చెందిన లక్షిత కుటుంబం రాత్రి నడక మార్గంలో తిరుమల కొండపైకి బయలు దేరింది. కాలినడకన తిరుమలకు వస్తున్న క్రమంలో రాత్రి 7: 30 గంటల సమయంలో లక్షిత తప్పిపోయింది. 10 గంటల వరకూ పాప కోసం వెదికిన కుటుంబ సభ్యులు ఆ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. చిన్నారి కోసం పోలీసులు గాలించగా.. ఉదయం నర సింహ స్వామి ఆలయం వద్ద చెట్ల పొదల్లో చిన్నారి మృతదేహం లభించింది. ఒంటిపై గాయాలు ఉండటంతో పాపను చిరుత చంపేసి ఉంటుందని భావిస్తున్నారు. పాప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నెల క్రితం ఓ బాలుడిపై చిరుత దాడి చేసిన ప్రాంతంలోనే చిన్నారి కూడా తప్పిపోవడం గమనార్హం. తాజా ఘటనతో తిరుమలలో పెను విషాదం చోటు చేసుకుంది. తిరుమల నడకమార్గంలో వెళ్తున్న చిన్నారి శుక్రవారం రాత్రి అదృశ్యమవగా.. నివారం శవమై తేలింది. చిన్నారిని చిరుత చంపేసిందని కుటుంబసభ్యులు చెబుతు న్నారు. అయితే తిరుమల నడక దారిలో పాపను చంపి తిన్నది చిరుత కాదని ఎలుగుబంటి అయి ఉండవచ్చని డీఎఫ్వో సతీష్ తొలుత అనుమానం వ్యక్తం చేశారు. రుయా మార్చురీ వద్ద పాప మృతదేహాన్ని చూసిన తర్వాత డీఎఫ్ఓ మీడియాతో మాట్లాడారు. పాపపైన దాడిని చూసినప్పుడు చిరుత అయితే లోతైన గాయాలు అయ్యేవి అనిపిస్తోందన్నారు.

### పోస్ట్ మార్టమ్ నివేదిక వెల్లడి

నెల్లూరు జిల్లాకు చెందిన లక్షిత అనే చిన్నారిని హతమార్చింది చిరుతేనని తేలింది. బాలికను హతమార్చిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. అయితే ఉదయం చిన్నారి లక్షితను చిరుత చంపేసిందని ఒకసారి.. కాదు ఎలుగబంటి చంపేసిందని మరోసారి వార్తలు వచ్చాయి. అయితే పోస్టుమార్టం అనంతరం తెలిసిన విషయాలు షాకింగ్‌గా ఉన్నాయి. నడకదారిలో పాపపై దాడి చేసింది చిరుత పులేనని పోస్టుమార్టంలో స్పష్టమైంది. ఎస్వీ మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ విభాగం లక్షితను చంపేసింది చిరుతేనని తేల్చింది. రాత్రి చంపి శరీరంలోని భాగాలను చిరుత తిని వెళ్లిపోయిందని పోస్టుమార్టంలో తేలింది. ఆ తర్వాత రాత్రంతా ఉన్న శవాన్ని మరేదైనా జంతువు తిని ఉండొచ్చని ఫోరెన్సిక్ నిపుణులు భావిస్తున్నారు. పాప ప్రాణం పోవడానికి మాత్రం చిరుతే కారణమని స్పష్టం చేశారు. ఇలాంటి మరణం ఏ చిన్నారికీ రాకూడదు. కాగా.. పోస్ట్ మార్టం పూర్తి కావడంతో పాపను తల్లిదండ్రులు స్వగ్రామం తీసుకుపోయారు. ఈ ఘటనపై డీఎఫ్ఓ సతీష్ స్పందించారు. భక్తులకు సూచనలు చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో వెంటనే సీసీ కెమెరాలు పెడతామన్నారు. 7వ మైల్ నుంచి నరసింహస్వామి ఆలయం వరకూ హై అలెర్ట్ జోన్ గా ప్రకటించామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో భారీగా సెక్యూరిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. 24 గంటల పాటు నిఘా పెడుతున్నామన్నారు. చిరుత లేక ఎలుగుబంటిలలో ఏది దాడి చేసిందనేది పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చాక తెలుస్తుందని సతీష్ తెలిపారు. దాడి జరిగిన ప్రాంతంలో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని టీటీడీకి చెబుతామన్నారు. నడకదారిలో వచ్చే భక్తులు గుంపులుగా రావాలని సతీష్ సూచించారు.

### చిన్నారి కుటుంబానికి రూ.10లక్షల సాయం

తిరుమల నడక దారిలో శుక్రవారం రాత్రి చిరుత దాడికి గురై మరణించినట్టు భావిస్తున్న చిన్నారి లక్షిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. చిన్నారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. తితిదే రూ.5లక్షలు, అటవీశాఖ రూ.5లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలు లక్షిత కుటుంబానికి అందజేస్తామన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కరుణాకర్రెడ్డి స్పష్టం చేశారు. ఘటనకు దారి తీసిన పరిస్థితులపై శనివారం సాయంత్రం అధికారులతో ఆయన మాట్లాడారు. లక్షిత మృతదేహం లభించిన ప్రాంతాన్ని అధికారులతో భూమన పరిశీలించారు. జూన్ 22న ఇలాంటి ఘటనే జరిగిన నేపథ్యంలో భక్తుల భద్రత విషయంపై తితిదే ఇప్పటికే అనేక జాగ్రత్తలు తీసుకుందన్నారు. అటవీ, పోలీస్, తితిదే అధికారులతో చర్చించి భద్రతా పరమైన ప్రతిపాదనలు చేస్తే తితిదే ఖర్చుతో ఏర్పాటు చేస్తామని చెప్పారు. అటవీ సంరక్షణ చట్టాలు సమర్థంగా అమలు జరుగుతున్నందువల్ల వన్య ప్రాణుల సంఖ్య కూడా పెరిగిందని, భక్తులు వీటి బారిన పడకుండా ఎలా రక్షణ కల్పించాలనేదే తితిదేకి ముఖ్యమన్నారు. బాలిక కనిపించడం లేదన్న సమాచారం అందిన వెంటనే తితిదే అటవీ, పోలీస్, విజిలెన్స్, ప్రభుత్వ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అడవిలో గాలింపు చేపట్టారని తెలిపారు. ఇందులో ఎవరి నిర్లక్ష్యం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బాలిక కుటుంబాన్ని తితిదే తరపున ఆదుకుంటామని చెప్పారు. చిన్న పిల్లలతో నడక మార్గంలో తిరుమలకు వచ్చే తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలను పక్కకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు.

### కనుమ రహదారుల్లో ఆంక్షలు..

చిరుత పులి దాడి నేపథ్యంలో తితిదే అధికారులు అప్రమత్తయ్యారు. కనుమ రహదారుల్లో భక్తుల రాకపోకలపై ఆంక్షలు విధించారు. సాయంత్రం 6 గంటల తర్వాత ద్విచక్ర వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. నడక దారి భక్తులు తమ పిల్లలను వెంటబెట్టుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. మరో వైపు బోనులో చిరుత చిక్కుకునే ప్రాంతాలను గుర్తించిన అటవీశాఖ అధికారులు 3 ప్రాంతాల్లో బోన్లు ఏర్పాటు చేశారు.

## లా అండ్ ఆర్డర్ దెబ్బ తీస్తే కఠిన చర్యలే..

- రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేలేదు
- డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి



అమరావతి, ఆగస్టు 12 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేలేదని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో డీజీపీ పర్యటిం చారు. ఈసందర్భంగా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పుంగనూరులో పోలీసు లపై అల్లరి మూకలు చేసిన దాడులను ఖండించారు. ఈ కేసులో ఇప్పటి వరకు సుమారు 80 మందిని అదుపులోకి తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా సరే పోలీసుల మీద దాడి చేస్తే.. కఠిన చర్యలు తప్పవు అని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. అయితే, పుంగనూర్‌లో దాడికి పాల్పడింది స్థానికులా, లేక బయట నుంచి వచ్చిన వ్యక్తులా అన్నదానిపై లోతైన విచారణ చేస్తున్నామని డీజీపీ రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థ అందరి కోసం పనిచేస్తుందని రాజకీయ పార్టీలు గుర్తించుకొని తమకు సహకరించాలి అని ఆయన తెలిపారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో కొత్త ఒరవడి సృష్టించాం.. 1.40 లక్షల మంది మహిళలు దిశా యాప్లో రిజిస్టర్ అయ్యారు అని ఈ సందర్భంగా డీజీపీ చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 27 వేల మంది మహిళలు ఈ యాప్ ద్వారా పోలీసులకు కంప్లైంట్ చేశారు.. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో 20 శాతం నేరాలు తగ్గుముఖం పట్టాయని ఏపీ డీజీపీ తెలిపారు. విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగు తగ్గింది అని డీజీపీ రాజేంద్రనాథ్ తెలిపారు. గత ఏడాది 7500 ఎకరాల్లో గంజాయి సాగు ఉంటే ఇప్పుడు 1000 ఎకరాల్లోనే ఉందన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికలతో రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ నేరాలు తగ్గింపునకు ప్రతి జిల్లాలో 8 మందితో కూడిన ఓ టీం ఏర్పాటు చేస్తాం.. నేరస్తులు నేరాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ రాజేంద్రనాథ్రెడ్డి హెచ్చరించారు.

## పట్టపగలే దర్జాగా బ్యాంక్ దోపిడీ

- గుజరాత్‌లో దోపిడీ దొంగల ఘాతుకం

గాంధీనగర్, ఆగస్ట్ 12 : గుజరాత్‌లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. పట్టపగలే ఓ బ్యాంకులోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. బ్యాంకు ఉద్యోగుల్ని బెదిరించి 5 నిమిషాల్లో సుమారు రూ.14లక్షల నగదును దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. సూరత్ లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఉదయం 11 గంటల సమయంలో ఐదుగురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాల్లో బ్యాంకు వద్దకు వచ్చారు. కస్టమర్లలాగా బ్రాంచ్ ముందు తమ వాహనాలను ఆపి హెల్మెట్స్‌తోనే దర్జాగా లోపలికి ప్రవేశించారు. వెళ్లీ వెళ్లగానే తమ వద్ద ఉన్న గన్ను, ఇతర ఆయుధాలతో బ్యాంకు ఉద్యోగుల్ని, అక్కడికొచ్చిన కస్టమర్లను బెదిరించి ఓ గదిలో బంధించారు. అనంతరం కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.14 లక్షల నగదును తమ వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో సర్దుకొని పారిపోయారు. కేవలం 5 నిమిషాల్లోనే తమ పనిపూర్తి చేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు బ్యాంకులోని సీసీటీవీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఊహించని ఈ ఘటనతో ఉద్యోగులు, కస్టమర్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకుని సీసీటీవీ పుటేజీని పరిశీలించారు. ఈ మేరకు నగరంలో అలర్ట్ ప్రకటించారు. పలు రోడ్లను బ్లాక్ చేశారు. నగర వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి సోదాలు చేపట్టారు. నగరంలో ఉన్న అన్ని సీసీటీవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బృందాలుగా విడిపోయి దొంగల కోసం గాలింపు చేపడుతున్నారు.

## విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ఆగ్రహం

- టిటిని టాయిలెట్‌లో బంధించిన ప్రయాణికులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : బోగీలకు కరెంటు సరఫరా సరిగ్గా లేకపోవడంతో ఆగ్రహించిన రైలు ప్రయాణికులు ఆ రైలులోని 'ట్రెయిన్ టికెట్ ఎగ్జామినర్‌ని టాయిలెట్‌లో బంధించారు. సమాచారం అందుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, రైల్వే అధికారులు ప్రయాణికుల బంధీగా ఉన్న టీటీఈని విడిపిం చారు. ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి ఘాజీపూర్‌కు వెళ్తున్న సుహైల్‌దేశ్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సుహైల్‌దేవ్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం న్యూఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి ఘాజీపూర్‌కు బయలుదేరింది. కానీ ఆ రైలులోని రెండు బోగీలకు విద్యుత్ సరఫరా కాలేదు. కరెంట్ సప్లయ్ లేకపోవడంతో ఏసీలు పనిచేయలేదు. దాంతో ఆగ్రహించిన ప్రయాణికులు రైలులోని 'ట్రెయిన్ టికెట్ ఎగ్జామినర్'ను నిలదీశారు. అనంతరం ఆయనను ట్రెయిన్ టాయిలెట్‌లో బంధించారు. సమాచారం అందుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, అధికారులు రైలు తుండ్లా స్టేషన్‌కు చేరుకోగానే అందులోకి ఎక్కారు. ప్రయాణికులను సముదాయించి టీటీఈని టాయిలెట్ నుంచి బయటికి తీసుకొచ్చారు. ఆ తర్వాత టెక్నికల్ ఇంజినీర్ల సాయంతో విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

# టిటిడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

- చిరుత దాడిపై బిజెపి నేత భానుప్రకాశ్
- భద్రాతా చర్యలు పెంచాలన్న భక్తులు

తిరుపతి, ఆగస్టు 12 (మనం న్యూస్): తిరుమల నడక మార్గంలో జరుగుతున్న వరుస ఘటనలకు పూర్తి బాధ్యత టీటీడీ, అధికారులదే అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. టిటిడి నిర్లక్ష్యంగా కారణంగానే చిన్నారి లక్షిత బలై పోయిందని ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు ఆ ఫ్యామిలీకి ఎవరు సమాధానం చెప్తారని ప్రశ్నిస్తున్నాయి. చిన్నారి లక్షిత మృతికి అధికారుల వైఫల్యమే ప్రధాన కారణమని బిజేపీ నేత భానుప్రకాష్ ఆరోపించారు. నడక దారిలో కౌశిక్‌పై జూన్‌లో చిరుత దాడి చేసిన తరువాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. నడకదారులోని నిర్మా నుష్య ప్రాంతంలో ప్రత్యేక చర్యలు ఏం తీసుకున్నారు టిటిడి వివరిం చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాటిపై పూర్తి వివరాలు తీసుకొని కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని భానుప్రకాష్ అన్నారు. టిటిడి అటవీ శాఖా అధికారుల దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి చిరుత దాడి చేసిందని చెప్పిన అధికారులు ఇప్పుడు మాట మార్చి ఎలుగుబంటి దాడి చేసినట్టు చెబుతున్నారని బాధితులు కూడా ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తిరుమల నడక మార్గంలో ఈ ఏడాదిలోనే రెండు విషాధాలు చోటు చేసుకోవడం కాస్త కలవర పెట్టే అంశమే అని భక్తులు అంటున్నారు. జూన్‌లో జరిగిన చిరుత దాడిలో బాలుడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. తీవ్ర గాయా లపాలైన ఆ బాలుడికి మెరగైన వైద్యం అందించింది టీటీడీ. పూర్తిగా కోలుకుతున్న తర్వాత తల్లిదండ్రులకు అప్పగించింది. లక్షిత విషయంలో మాత్రం ఘోరం జరిగిపోయింది. దాడి జరిగింది రాత్రి పూట కావడంతో భక్తులు, అధికారులు త్వరగా స్పందించలేకపోయారు. రాత్రంతా గాలిం చినా చిన్నారిని కాపాడుకోలేక పోయారు. ఉదయం వరకు అసలు పాపను చిరుత ఎటు తీసుకెళ్లిందో కూడా తెలుసుకోలేకపోయారు. ఉదయం కొండ కు వస్తున్న భక్తులు గుర్తించి చెప్పే వరకు ఆచూకి కనుగోలేకపోయారు. ఇదే తీవ్ర విషాదాన్ని నింపుతోంది. ప్రస్తుతం చిన్నారి లక్షితపై దాడి చేసింది చిరుత కాదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఎలుగు బంటి దాడిలో చిన్నారి లక్షిత చనిపోయినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు అన్నారు. పాప ఒక్కర్తే వెళ్లే సమయంలో దాడి జరిగినట్టు వివరించారు. ఆ టైంలోనే పాపను ఎలుగు బంటి లాక్కెళ్లిపోయి ఉంటుందని అంటున్నారు. చిన్నారి లక్షిత మెట్ల మార్గంలో కాకుండా కాస్త పక్కన నడుస్తోందని ఆ సమయంలోనే దాడి జరిగిందని శ్రీనివాసులు తెలిపారు. పాప మృతిదేహం లభించిన ప్లేస్‌లో ఆనవాళ్ళు చూసతే ఎలుగుబంటి దాడి చేసినట్టుగా అనుమాని స్తున్నామన్నారు. రాత్రి ఆ ప్రాంతంలో ఏం జరిగిందో తెలియాలంటే సీసీ కెమెరాలు పరిశీలించాలని అంటున్నారు అధికారులు. ఆ విజువల్స్ చూడటంతోపాటు పోస్టుమార్టం రిపోర్టు వస్తే మరింత క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.

## ఎన్నికల కమిషన్ ఎంపిక తీరు దారుణం

- బిల్లును వ్యతిరేకించిన మమత బెనర్జీ

కోల్‌కతా, ఆగస్టు 12 : భారతీయ జనతా పార్టీ రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషనర్ బిల్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. బీజేపీ అరాచకత్వానికి తలొగ్గుతోందని విమర్శించారు. ఈ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియాను ఎంపిక చేసే ముగ్గురు సభ్యుల కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పాత్ర చాలా కీలకం. సీజేఐను తొలగించి ఆ స్థానంలో ఒక క్యాబినెట్ మంత్రిని నియమించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని ఒక ట్వీట్‌లో మమతా బెనర్జీ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థను తీవ్రంగా అగౌరవపరచే ఈ చర్యను ఈ దేశం ప్రశ్నించాలని అన్నారు. న్యాయవ్యవస్థను మినిస్టర్‌రన్ కంగారూ కోర్టుగా మార్చాలని కేంద్రం అనుకుంటోందా అని నిలదీశారు. ఈ దేశాన్ని భగవంతుడే కాపాడాలని అన్నారు. ఫ్ ఎలక్షన్ కమిషన్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు, సర్వీసు కండిషన్లు, పదవీకాలాన్ని రెగ్యులేట్ చేసేందుకు ఉద్దేశించిన బిల్లును గత గురువారంనాడు రాజ్యసభలో కేంద్రం ప్రవేశపెట్టింది. విపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ కేంద్రం వెనక్కి తగ్గలేదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అందర్ ఎలక్షన్ కమిషనర్స్ (అపాయింట్ మెంట్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టర్మ్ ఆఫ్ ఆఫీస్) బిల్లు, 2003ను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. బిల్లు ప్రకారం, ప్రధాన మంత్రి, లోక్‌సభలో విపక్ష నేత, కేంద్ర మంత్రితో కూడిన ప్యానల్ సిఫార్సుల మేరకు ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. ఈ ప్యానల్‌కు ప్రధాని అధ్యక్షత వహిస్తారు. ప్రధాని, విపక్ష నేత, సీజేఐతో కూడిన ప్యానల్ సిఫార్సుల మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషన్లర్లను నియమిస్తారని సుప్రీంకోర్టు 2023లో తీర్పు ఇవ్వగా, తాజా బిల్లు ప్రకారం, సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రి ప్యానల్ సభ్యుడవుతారు. కాగా, ప్యానల్‌లో సీజేఐ లేకుండా చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌కు ప్రధాని చేతిలో కీలుబొమ్మగా మార్చాలని కేంద్రం అనుకుంటోందని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ విమర్శించారు. సుప్రీంకోర్టు తీసుకున్న ఏ నిర్ణయమైన తనకు నచ్చకపోతే దాంట్లో మార్పులు చేసి ప్రధాని పార్లమెంటులో బిల్లు తీసుకువస్తుంటారని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ, ప్రభుత్వం తమకున్న హక్కుల పరిధిలో బిల్లులు తెస్తుంటుందని అన్నారు.

## పేట సిగలో పారిశ్రామిక కిరీటం

- 69 ఎకరాల్లో... సకల హంగులతో
- ఆటోనగర్‌లో టీ.ఎస్.ఐ.ఐ.సి కార్పొరేషన్ ఎండి నర్సింహారెడ్డి, కలెక్టర్ వెంకట్రావ్‌లతో మంత్రి జగదీష్‌రెడ్డి సమీక్ష
- ఆటోనగర్‌లో నిర్మితం కానున్న కార్మిక భవనం, ఈ.ఎస్.ఐ ఆసుపత్రి
- రూ.16 కోట్ల మంజూరుకు ప్రతిపాధనలు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

సూర్యాపేట, ఆగస్టు 12 (మనం న్యూస్): అభివృద్ధిలో పరు గులు పెడుతున్న సూర్యాపేట ఒడిలో ఇమామ్‌పేట ఆటో నగర్ లో మరో మణిహారంకానుంది. జిల్లా కేంద్రానికి అత్యం త సమీ పంలో ఉన్న ఇమామ్‌పేటలో ఆటోనగర్ నిర్మాణానికి సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో 69 ఎకరాల్లో ఇండిస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈమేరకు ఉదయం ఇమామ్ పేటలోని ఆటో నగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌ను కార్పొరేషన్ ఎండి నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంట్రా వ్, ఆర్డీవో ఇతర అధికారులతో కలిసి ఆటోనగర్ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి అక్కడే సమీక్ష సమావేశం నిర్వహించారు.



## దొంగ ఓట్ల గుర్తింపు

- ఓటర్ల నమోదుపై వైసీపీ ఫోకస్

అమరావతి, ఆగస్టు 12 (మనం న్యూస్): తాడేపల్లిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్‌లు, పరిశీలకులు, జేసీఎస్ కోర్డినే టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల గుర్తింపు, ఓటర్ల నమోదుపై వైసీపీ పార్టీ ఫోకస్ పెట్టిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క నియో జకవర్గంలో పార్టీ మెజారిటీ సాధించే దిశగా పార్టీ శ్రేణులు పని చేసి.. మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రతి ఓటర్‌ను పోలింగ్ బూత్‌లో ఓటు చేయించే విధంగా అందరు సమన్వయంతో పని చేయాలి అని వైసీపీ రాష్ట్ర ప్రధాని కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న దొంగ ఓట్ల తొలగింపు, అర్హులైన వారికి ఓటుహక్కు లభించేలా అంద రు దృష్టి సారించాలి అని సజ్జల చెప్పారు. నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జ్‌లకు సహకారం అందించాలి అని సజ్జల రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సమన్వయంతో ప్రతి ఒక్కరు పని చేయాలి అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జేసీఎస్ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, గృహ సారథులు అందరికి పార్టీ అండగా ఉంటుంది అని ఆయన హామీ ఇచ్చారు. పని చేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుంది.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడి కక్కడ తిప్పి కొట్టాలి అని వైసీపీ రాష్ట్ర ప్రధాని కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి సూచించారు. రాష్ట్రంలో చంద్ర బాబు హయాంలో 60 లక్షల దొంగ ఓట్లు నమోదు చేశారనే ఆరోపణ లు ఉన్నాయని సజ్జల రామ కృష్ణారెడ్డి ఆరోపించారు. వాటిని గుర్తించి ఎన్నికల కమీషన్ దృష్టికి తీసు కువెళ్లాలి.. వచ్చే ఎన్నికలకు సంబంధించి ఇది కీలకమైన అంశం.. కాబట్టి పూర్తిగా మనస్సు పెట్టి ప్రతి ఒక్కరు పని చేయాలి అని ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.

## శ్రీవారి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



తిరుమల, ఆగస్టు 12, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు ఈవో ఎవి.ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఆయనకు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం రంగ నాయకుల మండపంలో చీఫ్ జస్టిస్ కు పండితులు వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం ఈవో ధీరజ్ సింగ్ ఠాకూర్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్ర పటం, నమామి గోవిందం కిట్, అగరు బత్తీలు, డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారుచేసిన దేవతా మూర్తి ఫొటోలను అందజేశారు. శ్రీ మలయప్ప స్వామి డోలోత్సవం జరిగే ఐనా మహల్ను కూడా సీజే సందర్శించారు. అద్దాల మండపం చారిత్రక విశిష్టత గురించి ఈవో ఆయనకు వివరించారు. అనంతరం అంజనాద్రి ఆకాశగంగలో వెలసిన అంజనాదేవి-బాలాంజనేయ స్వామి ఆలయాన్ని టీటీడీ ఈవోతో కలిసి సీజే సందర్శించారు.

## సుప్రీం కోర్టు జడ్జి, హైకోర్టు సీజేలను కలసిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుమల,ఆగస్ట్ 12, మనం న్యూస్: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గావై, ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పద్మావతి అథితి గృహం వద్ద జస్టిస్ గావై కి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అంతకు ముందు జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

## వినాయక స్వామి దేవస్థానంలో ఉచిత వైద్య శిబిరం



కాణిపాకం, ఆగస్టు 12, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు బెంగళూరుకి చెందిన కావేరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి హెల్త్ క్యాంప్ నిర్వహించ డం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూతల పట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు, దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈ.వో వెంకటేశు, ఈ హెల్త్ క్యాంపు కార్యక్రమానికి విశేష స్పందన దాదాపు 450 మంది భక్తులకు మరియు పరిసర గ్రామస్తులకు వైద్య పరీక్షలు అందజేశారు, కావేరి హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ భాస్కర్, నారాయణ మూర్తి, డాక్టర్ ఉషా, సౌమ్య, హాస్పిటల్ ఇన్చార్జి మునీంద్ర, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎల్ క్రికెట్ క్రీడాకారులకు మద్దతుగా 3కె రన్

- 16 నుంచి విశాఖలో ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం
- తిరుపతిలో 3కె రన్‌ను ప్రారంభించనున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి
- క్రికెట్ క్రీడాభిమానులు తరలిరావాలని విజ్ఞప్తి



తిరుపతి రూరల్, ఆగస్టు 12, మనం న్యూస్ : మన ఆంధ్ర - మన ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) రెండవ సీజన్ క్రికెట్ మ్యాచ్ లు ఈనెల 16వ తేదీ నుంచి విశాఖపట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఈ శుభసందర్భంగా అక్కడి క్రికెట్ క్రీడాకారులకు మద్దతుగా మ్యాచ్ లు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గరల్స్ క్రికెట్ అసోషియేషన్ వారు 3కె రన్ నిర్వహిస్తున్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు తిరుపతి ఎస్వీయూ సమీపంలోని తారక రామస్టేడియం వద్ద నుంచి 3కె రన్ ను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రారంభం చేస్తారు. తారకరామ స్టేడియం నుంచి బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, క్రిష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు చివరి వరకు 3కె రన్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

### సుందర తిరుమల-శుద్ధ తిరుమల కార్యక్రమంలో

# భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతం







- ఈవో ఎవి ధర్మారెడ్డి పిలుపు

తిరుపతి(టీటీడీ), ఆగస్టు 12, మనం న్యూస్: తిరుమల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా నిర్వహిస్తున్న సుందర తిరుమల-శుద్ధ తిరుమల కార్యక్రమాన్ని శనివారం ఉదయం అలిపిరి టోల్ గేట్ వద్ద టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ కార్యక్ర మంలో విద్యార్థులు భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. తిరుమల ఘాట్ రోడ్లు,నడక మార్గాల్లో టీటీడీ విద్యా సంస్థల్లోని సుమారు 1000 మంది విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకు లతో ఈ కార్యక్రమం నిర్వహించారని చెప్పారు. పచ్చదనాన్ని పెంపొందించడం, తిరుమలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడానికి మే 13వ తేదీ టీటీడీ లోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు ఈ కార్య క్రమం నిర్వహించారని చెప్పారు. ప్రతి మూడు నెలలకోసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. విద్యార్థులు రెండు ఘాట్ రోడ్లు, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించినట్లు చెప్పారు. విద్యార్థు లకు అవసరమైన గ్లౌజులు, మాస్కులు, ప్లాస్టిక్ బ్యాగులు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్ వి యు విసి ఆచార్య రాజారెడ్డి, మహిళా యూనివర్సిటీ విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ రజని, ఎస్ ఈ - 2 జగదీశ్వర్ రెడ్డి, డిఇఓ భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవో గోవిందరాజన్ ,ఆరోగ్య శాఖ అధికార్లు డాక్టర్ శ్రీదేవి, డా. సునీల్ వివిధ టీటీడీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర



చంద్రగిరి, ఆగస్టు 13, మనం న్యూస్: దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర అని చంద్రగిరి మండల వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పంచాయతి కమిటీ అధ్యక్షులు పానేటిచెంగల్రాయులు, మణి యాదవ్, ఉపాధి హామి ఎపిఓ జ్యోతిలు అన్నారు. శనివారం చంద్రగిరి మండలం పనపాకం సచివాలయం వద్ద ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి-నా దేశం కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం అభివృద్ధి చెందాలంటే యువత ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. దేశం కోసం ఎందరో అమరవీరులు త్యాగాలను అర్పించారన్నారు.

వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు.దేశ అభివృద్ధి కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని వారందరినీ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి త్యాగాలను స్మరిస్తూ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. నా భూమి-నా దేశం నేల తల్లికి నమస్కారం, అమరవీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టిని తీసి దీపారాధన చేసి, జెండా వందనం చేశారు .అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సందేశాలను చదివి వినిపించారు. అమరవీరులను స్మరించుకుంటూ మొక్కలను నాటారు.యువత పెడదారి పడకుండా దేశ అభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు. మొక్కలు నాటడంతో పర్యావరణ పరిరక్షించుకోవాలని వారన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కసాగోపాల్, అమాస నాగేశ్వరావు, గేనేనాగభూషణం, ఆవులనాథముని, డి.చెంగల్రా యులు, ఉపాది హామీ సిబ్బంది, రవికుమార్, జి.పద్మ, నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఓటింగ్ మిషన్ వీవీ పాట్స్

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్



రేణిగుంట/తిరుపతి, ఆగస్టు 12, మనం న్యూస్: పోలింగ్ ప్రక్రియలో ఉపయోగించే వివి పాట్స్ రేణిగుంట సి డబ్ల్యు సి గోడౌన్ లలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరచడం జరిగి దని, పోలీస్ పహారా, సిసి కెమరా నిఘాలో వుంటుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డి కే బాలాజీ తెలిపారు. శనివారం ఉదయం బెంగళూరు నుండి 5 లారీ కట్టైనర్లలో 6450 వివిఏపిట రెవెన్యూ సెక్యూరిటీ తో బెంగళూరు బెల్ కంపెనీ నుండి చేరుకున్న వాటిని గోడౌన్ లలో భద్రపరిచారు. అనంతరం డి ఆర్ ఓ కోదండరామి రెడ్డి మీడియా ప్రతినిధులు వివరిస్తూ నూతన జిల్లా ఏర్పడ్డ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరచడానికి గోడౌన్లను గుర్తించాలని ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు రేణిగుంట పాత ఎయిర్పోర్ట్ వద్ద గల సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదా ములను పరిశీలించడం జరిగిందని ఇందుకోసం ఆర్ అండ్ బి ఫిట్నెస్ సర్టిఫికెట్, ఫైర్ భద్రత వంటివి ఏర్పాటు చేశామని అన్నారు. రాబోవు ఎన్నికల నిమిత్తం ఓటింగ్ యంత్రాలు నిల్వ చేయనున్నామని అన్నారు. అందుకు సంబంధించి నేడు వివి పాట్లు 6450 రావడం జరిగిందని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వచ్చిన లారీల కంటైనర్ల సీల్లు ఓపెన్ చేసి మొదటసారి కావడంతో గోదాములో పూజలు నిర్వహించి సీలు వేయడం జరిగిందని అన్నారు. పూర్తి పోలీస్ నిఘా , సి సి కెమెరాల పర్యవేక్షణ 24/7 వుంటుందని తెలిపారు. ఇకపై రానున్న ఈవిఎంలు జిల్లాకు సంబంధించి ఇక్కడే భద్రపరచడం జరుగుతుందని వివరించారు. బెల్ కంపెనీ నుండి బెంగళూరు నుండి పోలీస్ భద్రతతో డిటిలు అన్వర్ బాషా, మోహన్ రెడ్డి, మోహన్, తదితరులు తీసుకురాగా గోదాముల వద్ద శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, రేణిగుంట తహసిల్దార్ ఉదయ్ సంతోష్ , విజయ భాస్కర్ , రెవెన్యూ అధికారులు, సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులు వై ఎస్ ఆర్ సి పి చంద్ర రెడ్డి, తెలుగుదేశం నరసింహా యాదవ్ ల సమక్షంలో జాగ్రత్త లో భద్రపరిచారు.

## పిఈఎస్‌లో మరో కొత్త జ్వరం స్కబ్ టైపస్ జ్వరం కేసు నమోదు

కుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్: పీఈఎస్ ఆసుపత్రికి సంబంధించి వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా మరియు వైరల్ జ్వరాలు మాదిరిగా ఇప్పుడు కుప్పంలో కూడా మరో కొత్త జ్వరాలు ప్రబలిస్తున్నాయి మొదట కేసు కుప్పంలో రిజిస్టర్ అయింది ఈ జ్వరానికి స్కబ్ టైపస్ అనే కొత్త రకం జ్వరం వచ్చింది ఇది ప్రజల ఆరోగ్య ప్రభావం చూపుతోందని పిఈఎస్ వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇది చాలా అరుదుగా సంభవించినప్పటికీ ఈ జ్వరం చాలా కాలం పాటు సంభవిస్తే వివిధ అవయవాలు పాడవడానికి దారితీస్తుంది అంతేకాకుండా రోగి మరణానికి కూడా దారి తీయెచ్చు అని పిఈఎస్ వైద్యులు హెచ్చరిస్తున్నారు.

స్కబ్ టైపస్ అనే విషజ్వరము ఒక క్రిమికీటకాలవలన వస్తుందని ఈ క్రిములు పొలాల్లో ఉతకని బట్టలలో మరియు శుభ్రం చేయని బట్టలలో బీరువాలలో ఉంటాయి ఈ జబ్బు పడేవారు పిల్లలు మరియు వృద్ధులే ఎక్కువగా ఉంటారు.

**లక్షణాలు :**

తీవ్రమైన జ్వరం తలనొప్పి ఒళ్ళు నొప్పులు శరీరం పైన దద్దుర్లు మరియు నల్లటి మచ్చలు వస్తాయి. ప్రభావితమయ్యే అవయవాలు, కిడ్నీ, ఊపరితిత్తులు దెబ్బ తింటుంది

**జాగ్రత్తలు:**

ఇంటిని మరియు పరిసరాలు ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వదిలిన బట్టలను ఎప్పటికప్పుడు ఉతకడం తరచూ స్థానం చేయడం జ్వరం శరీరం పైన నల్లటి మచ్చలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఈ పై లక్షణాలు ఉన్న రోగులు వెంటనే డాక్టర్ సంప్రదించాలని పిఈఎస్ వైద్య కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణారావు, మరియు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## సీపీఐ భూ పోరాటం ఫలితం విఎస్ పురంలో సద్ద పంట కోసిన రైతులు



బుచ్చినాయుడు కండిగ, ఆగస్టు 12, మనం న్యూస్: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కాటూరు గ్రామ రెవెన్యూ వి. ఎస్. పురం దళితులు సుమారు 50 సంవత్సరాల నుంచి. సాగు చేస్తున్న భూములకు పంట కోసుకున్న రైతులు స్థానిక వి .ఎస్. పురం గ్రామంలో సర్వే నెంబర్లు 340.341 .భూములను దళితులు పేదలు సిపిఐ అండతో సుమారు 50 సంవత్సరాలుగా 70 దళితులు కుటుంబాలు ఈ భూమిని నమ్ముకొని సాగు చేసుకుంటున్నారు అదే గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ పలుకుబడుతూ రెవెన్యూ అధికారుల అండదండలతో బోగస్ పట్టాలు సృష్టించుకుని అనుభవంలో ఉన్న దళిత రైతులను భయంత గురి చేస్తామన్నారు రైతుల ఆరోపించారు రైతులకు రెవెన్యూ అధికారుల సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని కోరుకున్నారు భూములు స్థానికతరులు అనర్హులు చేతుల్లో ఉన్నాయని ఈ భూములన్నీ పేదలకుపంచడానికి స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ భూమిలేని నిరుపేదలతో కలసి సిపిఐ పోరాటం చేస్తుంది ప్రతి పేద కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కోనేరు రంగారావు గారి సిఫారసులు అమలు చేయాలని మండలం లో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య శ్రీను థియేటర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కిచెన్ కిట్లు పంపిణీ

గుడిపాల, ఆగస్టు 12, మనం న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుడిపాల మండల శాఖ ఆధ్వర్యంలో కిచెన్ కిట్లను జిల్లా కమిటీ సభ్యుడు నంబిక్ రాజ్ శనివారం పంపిణీ చేశారు. ఇటీవల మండలంలోని దాయంవారి పల్లి ఎస్టీ కాలనీలో రోజా, లక్ష్మమ్మ పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయాయి.

ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ వారు కిచెన్ కిట్, తార్పాలిన్, దుప్పట్లను పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో విఆర్ఏ మోసెస్ పాల్గొన్నారు.

## కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో జ్యోతి ప్రజల్వన దినోత్సవం




కుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్: : కుప్పం కాలేజీ ఆఫ్ నర్సింగ్ నందు నూతన సంవత్సర విద్యార్థులకు జ్యోతి ప్రజల్వన కార్యక్రమం విశేషంగా జరిపినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కెసిఆర్ హాస్పిటల్ డైరెక్టర్ చైతన్య (ఎంబిబిఎస్ ఎండి) రేడియో లిస్ట్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసిఎన్ గ్రూప్ అధినేత బీసీ నాగరాజు, వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సీఈవో సాగర్ రాజ్ మరియు కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ విమల పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి అనేది ఎంతో సేవాభావంలో కలిగిన మహోన్నతమైన అని వ్యాఖ్యానించారు అదేవిధంగా బీసీ నాగరాజు మాట్లాడుతూ ఒక డాక్టర్ సమాజానికి ఎంత అవసరమో అలాగే ఒక నర్సు కూడా సమాజానికి అంతే ప్రాముఖ్యం గల వ్యక్తి అని అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చైతన్య కృష్ణ ను ఘనంగా సత్కరించారు నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## నా భూమి నా దేశం కార్యక్రమంలో నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం...!

- సర్పంచ్ తూకాకుల భాస్కర్ రెడ్డి



చంద్రగిరి, ఆగస్టు 12, మనం న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా సందేశం మేరకు మండల పరిధి అగరాల గ్రామపంచాయతీలో నా భూమి నా దేశం కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి పాల్గొని నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం చేశారు. శనివారం అగరాల పరిధిలో సచివాలయంను వివిధ రకాల కలర్ కాగితాలతో అలంకరించి, ఆవరణముందర మహిళలు అందమైన రంగవల్లి వేశారు. మట్టి దీపాలను చేతబట్టి దేశాభివృద్ధి లక్ష్యం సందేశం తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేసి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ క్రమంలో ఉపాధి హామీ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైకాపా దక్షిణ మండల అధ్యక్షులు తూకాకుల దేవా రెడ్డి, వార్డు నెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు సోము మునిరామిరెడ్డి, సతీష్, దీపిక, వాసంతి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌పై లైట్లు

- మునిసిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం, ఆగస్టు 12, మనం న్యూస్: : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిబైపాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జ పై పోల్స్ కు లైట్లు అమరుస్తున్న దృశ్యం. గత కొన్ని రోజులుగా కొన్ని లైట్లు వెలగక వాహనదారులకు ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా కలిగింది మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ దృష్టికి వచ్చింది. డా.సుధీర్ నేషనల్ హైవే డిఈ రాజేంద్రప్రసాద్‌తో మాట్లాడి సుమారు 50 లైట్లను శనివారం ఆమర్చడం జరిగింది. దీనికి అన్ని విధాలుగా సహకరించిన మన ఎమ్మెల్సీ భరత్‌కి నేషనల్ హైవే డిఈకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్ తదితరులు పాల్గొన్నారు.




## మరో రూ.3,318 కోట్లు

- పెట్టుబడి పెట్టిన ఫ్యాక్స్‌కాన్
- గతంలోనే రూ.1,244 కోట్లతో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు ఒప్పందం
- రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లో శరవేగంగా నిర్మాణం

హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్): తైవాన్‌కు చెందిన మాన్యుఫ్యాక్చరింగ్ దిగ్గజ సంస్థ ఫ్యాక్స్‌కాన్ గ్రూప్ రాష్ట్రంలో మరో రూ.3,318 కోట్ల (400 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు భారత్లో ఫ్యాక్స్‌కాన్ ప్రతినిధి వీ లీ సామాజిక మాధ్యమ వేదిక ఇన్‌స్టాగ్రామ్లో చేసిన పోస్టను ధ్రువీకరిస్తూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు ట్వీట్ చేశారు. ఫ్యాక్స్‌కాన్‌తో తెలంగాణ బంధం వేగంగా పురోగమిస్తోంది. పరస్పర ఒప్పందంలో పేర్కొన్న అంశాలను ఇరువురం వేగంగా అమలు పరుస్తున్నాం. ఈ నేపథ్యంలో గతంలో చేసిన ప్రకటనకు అనుగుణంగా రూ.4,562 కోట్ల (550 మిలియన్ డాలర్లు) పెట్టుబడి హామీని ఫాక్స్కాన్ నెరవేర్చింది' అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో 550 మిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాలనే ప్రతిపాదనను 'ఫాక్స్కాన్ ఇంటర్కనెక్ట్ టెక్నాలజీ' (ఎఫ్ఐటీ) ఆమోదించినట్లు బోర్డు చైర్మన్ లూ సంగ్ చింగ్ కూడా మరో ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఎయిర్‌పాడ్స్‌తో పాటు మొబైల్ ఫోన్ల ఇతర విడిభాగాల తయారీలో ఫాక్స్కాన్కు దిగ్గజ సంస్థగా పేరుంది. ఇది మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ ఆపిల్కు ప్రధాన విడిభాగాల సరఫరాదారుగా ఉంది. ఫాక్స్కాన్ తొలి విడతలో రూ.1,244 కోట్లు (150 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టిన సంగతి తెలిసిందే.

### కొంగరకలాన్‌లో 196 ఎకరాల్లో ఏర్పాటు

ఇప్పటికే కర్ణాటకలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫాక్స్కాన్ తెలంగాణలోనూ కార్యకలాపాలు ప్రారంభించే ఉద్దేశంతో గత మార్చి 2న రాష్ట్ర ప్రభుత్వంతో పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ) రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లో ఫాక్స్కాన్కు 196 ఎకరాలు కేటాయించింది. గత మే 15న ఫాక్స్కాన్ యూనిట్కు శంకుస్థాపన జరగ్గా ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ యూనిట్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు, ఎల్ఈడీ విద్యుద్దీపాలు, వాననీటిని ఒడిసి పట్టి ఇతర అవసరాలకు వాడుకోవడం, సిబ్బందికి బస వంటి అనేక ప్రత్యేకతలు ఈ క్యాంపస్లో ఉంటాయి. వచ్చే ఏడాది ఆరంభంలో ఇక్కడ ఉత్పత్తి ప్రారంభం కానుండగా, ఫాక్స్కాన్ యూనిట్ ఏర్పాటు ద్వారా స్థానికంగా 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

## బిసిలను విస్మరించిన కాంగ్రెస్

- మాజీ పిసిసి చీఫ్ పొన్నాల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : కాంగ్రెస్‌కు బీసీలు దూరం అయ్యారని చెప్పడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 1983 తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ సగం స్థానాలు కూడా గెలవలేకపోయింది. దీనికి కారణాలు ఏంటో లోతుగా పరిశీలించాలి. బీసీలు దూరం అయ్యారు అనడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఎన్నికల సమయంలో బీసీలకు సీట్లు ఇచ్చాం అంటే సరిపోతుందా? పార్టీలో ముందు ఉంచి భాగస్వాములను చేయాల్సిన అవసరం లేదా?, నాకు ఎన్నికలకు 40 రోజుల ముందు పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చారు. ఈ కొద్ది రోజుల్లోనే ఎన్నో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సీఎం కేసీఆర్ తెలివిగా రాజకీయం చేశారు. దళిత ముఖ్యమంత్రి, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు, దళితులకు మూడు ఎకరాలు అనే హామీలతో జనాన్ని నమ్మించాడు. తెలంగాణ తెచ్చాను అన్న మాట ఎక్కడా ఉపయోగించలేదు. ఆ మాట అంటే.. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కదా అనే ఆలోచన ప్రజల్లో వస్తుంది. అందుకే జనాన్ని మభ్యపెట్టే.. తప్పుడు హామీలతో కేసీఆర్ అధికారం సాధించారని పొన్నాల గుర్తు చేశారు.

## తెలంగాణలో భూముల తెగనమ్మకం

- భవిష్యత్ అవసరాలకు లేకుండా చేస్తున్నారు
- ఎంపి కోమటిరెడ్డి విమర్శలు

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 12 (మనం న్యూస్): తెలంగాణలో ఉన్న భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్మేస్తోందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్ అవసరాలకు లేకుండా అనుయాయులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. శనివారం నాడు వలిగొండలో ఎంపీ కోమటిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తాగుడు మీదే 50వేల కోట్లు వస్తున్నాయన్నారు. కొత్తగా లిక్కర్ టెండర్లకు దరాఖాస్తులు పిలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోంది.. ఏ సర్వే చూసినా కాంగ్రెస్ గెలుస్తుందని చెబుతోందన్నారు. వడగళ్ల వానకు పంట నష్టం జరిగితే ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. గ్రూప్2 పరీక్ష పోస్ట్ పోన్ చేయమంటే చేయడం లేదన్నారు. భువనగిరి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. మరోసారి సబ్‌స్టేషన్ దగ్గర ధర్నాకు దిగుతా.. దెబ్బకు కేసీఆర్ దిగి రావాలని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఎవరైనా మొదటి సంతకం రెండు లక్షల రుణమాఫీ పైనే చేస్తాం, 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పారు. ఈనెల 16, 17వ తేదీల తర్వాత బస్సు యాత్ర మొదలుపెడతాం, తెలంగాణ అంతా కాంగ్రెస్ నేతలు పర్యటిస్తారని అన్నారు.

# చేనేత కార్మికులకు వరాలజల్లు



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 12 (మనం న్యూస్): కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడుతుందని, అందులో బిఆర్ఎస్ అండ లేకుండా ప్రభుత్వం ఏర్పాటు అసాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.. మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి కేంద్రంలో లేదన్నారు. ఈసారి కేంద్రంలో ఎవరికీ మెజార్టీ రాదన్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేనేత వారోత్సవాల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు, ఆలిండియా పవర్ లూమ్ బోర్డు, ఆలిండియా హ్యాండిక్రాఫ్ట్ బోర్డు రద్దు చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హౌసింగ్ కమ్ వర్క్ షెడ్డు కార్యక్రమాన్ని కూడా రద్దు చేసింది. పనికొచ్చే పథకాన్ని ఉంచకుండా రద్దు చేసింది మోదీ ప్రభుత్వం. 75 ఏండ్లలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని తప్పు ఈ ప్రధాని చేస్తున్నారు. చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ విధించిన దుర్మార్గమైన ప్రధాని మోదీ. మునుగోడు ఎన్నికల సందర్భంగా వేల సంఖ్యలో ఉత్తరాలు రాశాం. జీఎస్టీ ఎత్తేయాలని కోరాం. కేసీఆర్ కూడా చండూరు వేదికగా మోదీకి అభ్యర్థించారని కేటీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మనమే గెలుస్తాం.. అందులో అనుమానమే లేదు. రాష్ట్రంలో మనమే గెలుస్తాం. అందులో అనుమానమే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ మూడోసారి ముచ్చటగా మీ అందరి ఆశీర్వాదంతో సీఎం అవుతారు. చేనేతపై జీఎస్టీ విధించిన మోదీని ఓడించాలి. కేంద్రంలో కూడా మనం ఉండాలి. కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడతది. మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి అక్కడ ఉండదు. కేంద్రంతోని కొట్లాడే వాళ్లు కావాలి. కేంద్రం మెడలు వంచే నాయకుడు కావాలి. కేసీఆర్ లాంటి నాయకుడు ఇక్కడ ఎవర్ని నిలబెట్టినా గెలిపించాలి. పార్లమెంట్‌లో మన మాట నెగ్గించుకోవాలి. నెగ్గించుకోకపోతే మన నేతన్నల బతుకులు బాగు పడవు. మోదీ ఉన్నంతకాలం.. ఆయన ఆడిచ్చే డూడూ బసవన్నలు ఉన్నంతకాలం, ఢిల్లీకి బానిసలు ఉన్నంత కాలం పరిస్థితులు మారవు. తప్పకుండా మన పాత్ర ఢిల్లీలో ఉండాలి. కేసీఆర్ లాంటి దమ్మున్న దక్షత కలిగిన నాయకుడు రేపు కేంద్రంలో పాత్ర పోషించే పరిస్థితి రావాలి. రావాలంటే మీ ఆశీర్వాదం ఉండాలి. పద్మశాలి సోదరుల కోసం కోకాపేటలో రెండున్నర ఎకరాల స్థలంలో భవనం కట్టిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. హ్యాండ్లూమ్, పవర్ లూమ్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. టెస్కోను బలోపేతం చేస్తున్నాం. సొసైటీకి ఎన్నికలు కావాలంటే వెంటనే పెడుతాం. మాకేం అభ్యంతరం లేదు. కార్మికులు బాగుపడాలనేది మా ఆలోచన. మనసున్న నాయకుడు మంచి సీఎం ఉంటే అన్ని పనులు అవుతాయి. రైతు రుణమాఫీ అవుతదా అనుకున్నారు. కేసీఆర్ కరోనా వల్ల నష్టపోయిండు.. రుణమాఫీ చేయడని కాంగ్రెసోళ్లు అనుకున్నారు. కేసీఆర్ మాటిచ్చిండు అంటే.. తప్పడు కాబట్టే.. 19 వేల కోట్లతో రెండోసారి రైతు రుణమాఫీ చేస్తున్నారు. చేనేత రుణమాఫీ కూడా ఇది వరకు చేశాం. మళ్లీ చేనేత రుణాల మాఫీ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు. నరాలను పోగులుగా చేసి.. రక్తాన్ని రంగుగా మార్చి.. గుండెల్ని కండెలుగా చేసి.. చెమట చుక్కల్ని చీరలుగా మార్చి.. పేగుల్ని వస్త్రాలుగా అందించి.. మనషులకు నాగరికత అద్దిన నేత



కార్మికులందరికీ హృదయపూర్వకంగా సలామ్ అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇక్కడ నిర్వహించిన చేనేత వారోత్సవాల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నేతన్నకు ప్రతీక మగ్గం అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు నేతన్నల కష్టాలు తెలుసు. నేతన్నల సంక్షేమం కోసం భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారు. చేనేత మిత్ర పేరుతో నూలు, రసాయనాల మీద 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. నేతన్నకు చేయూత పేరిట పొదుపు పథకం తీసుకొచ్చాం. రైతుబీమా తరహాలో నేతన్నకు బీమా తెచ్చాం. ఇవన్నీ కేసీఆర్ సీఎం కావడం వల్లే సాధ్యమైందని మంత్రి కేటీఆర్ అన్నారు. సనుముక్కులలో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు మూతబడ్డదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. నేతన్నలకు అక్కడ ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. వెంటనే పన్నెండున్నర కోట్లతో ప్రభుత్వమే కొనుగోలు చేసి, దాని తిరిగి తెరవబోతున్నాం. చేనేత మిత్ర ద్వారా నెలకు రూ. 3 వేల చొప్పున ప్రతి కార్మికుడికి వచ్చే నెల నుంచి మీ ఖాతాల్లో జమ చేయబోతున్నాం. నేతన్నకు బీమా అర్హతను 75 ఏండ్లకు పెంచామన్నారు. దీని వల్ల వేలాది మంది నేతన్నలకు లాభం జరగనుంది. నేతన్నకు చేయూత ద్వారా.. 26వేల కుటుంబాలకు రూ. 96 కోట్లను మెచ్యూరిటీ పూర్తి కాకుండానే కరోనా కాలంలో ఇచ్చామని కేటీఆర్ గుర్తు చేశారు.తెలంగాణ చేనేత హెల్త్ కార్డు ద్వారా ఓపీ సేవల కోసం రూ. 25 వేలు ఇస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. మగ్గాలు ఆధునీకరించుకోవాలి. గుంట మగ్గాల స్థానంలో ఫ్రేమ్ లూమ్స్ తీసుకొస్తున్నాం. దీన్ని రూ. 40కోట్లతో చేనేత మగ్గం అనే కార్యక్రమం కింద తీసుకొచ్చాం. ఇవన్నీ మీ కోసం తెచ్చిన పథకాలు.. వాడుకుంటే మీకే లాభం. మగ్గాలు నేసే నేతన్నలకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. ఆ గుర్తింపు కార్డు ద్వారా.. పథకాల ప్రయోజనాలు పొందుతారు. గతంలో ఎవరైనా నేత కార్మికుడు చనిపోతే దహనసంస్కారాల నిమిత్తం టెస్కో నుంచి రూ.5 వేలు అందించేవారు. కానీ ఇప్పుడు రూ.25 వేలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాం. ఈ కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేయబోతున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.మీ ఉత్పత్తులను ప్రపంచ



స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఉంది అని కేటీఆర్ తెలిపారు. ఉప్పల్‌లో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తుంది. పోచంపల్లి చేనేత కళాకారులు భాగస్వాములై వినియోగించుకోవాలి. నేత కార్మికులను సంఘటితం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అండగా ఉంటుంది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు 22 ఎకరాల్లో ఉంది. దాన్ని బ్రహ్మాండంగా తయారు చేస్తాం. దాంట్లో వచ్చే లాభాలను మీ పోచంపల్లి మండలంలోని ప్రతి నేత కుటుంబానికి అందిస్తాం. ఆ ఓనర్‌షిప్‌ను మీకే అప్పజెప్తాం. వ్యవసాయం తర్వాత చేనేత రంగం అధిక మందికి ఉపాధి కల్పిస్తుంది. అగ్గిపెటటె లో పట్టే చీరను నేసిన నైపుణ్యం ఉన్న నేతన్నలు మన తెలంగాణ నేతన్నలు. అందుకే మీ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది. మాది కోతల ప్రభుత్వం కాదు.. మాది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం. 2001లో భూదాన్ పోచంపల్లిలో నేతన్నలను కాపాడుకునే ప్రయత్నం చేశామని కేటీఆర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టి పూలు విజయలక్ష్మి శ్రీనివాస్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు ఎమ్మెల్యే కూచుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, స్థానిక ఎంపీపీ మాల్గుల ప్రభాకర్ రెడ్డి, బుద్ధ ప్రకాష్, అలుగు వర్షిని, జిల్లా కలెక్టర్ వినాయక కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, టేస్కో చైర్మన్ చింత ప్రభాకర్, టేస్కో చైర్మన్ గూడూరు ప్రవీణ్, జడ్పిటిసి కోటపుష్పలత, ఎంపిటిసి పోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్కాలింగస్వామి, టై అండ్ డై అధ్యక్షులు తడక రమేష్, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కాలేజీకి మంచి పేరుంది

హైదరాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్): నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. 1993 నుంచి 96 వరకు ఈ కాలేజీలో చదువుకున్నానని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని చెప్పారు. కాలేజీకి గొప్ప పేరుందన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను నిజాం కాలేజీలో చదువుకున్నట్లు గొప్పగా చెబుతానని వెల్లడించారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజీ బ్లాక్‌కు మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. యూనివర్సిటీల పరంగా తెలంగాణకు నాలుగవ ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వం లో ఓయూ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. వర్సిటీ వీసీ రవీందర్ కూడా ఓయూ అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుందన్నారు. తెలంగాణ టీశాట్‌తో కలిసి ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థితులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను మరింతమందికి అందించేలా ప్రయత్నం చేయడం స్వాగతించదగిన విషయమని చెప్పారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనన్న గత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి.. నిజాం కాలేజీ కోసం నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఆయన కూడా నిజాం కాలేజీ విద్యార్థేనని గుర్తుచేశారు. గతంలో ఈ కాలేజీలో డిగ్రీ చదువుతున్న బాలికలకు హాస్టల్ వసతి లేకపోవడంతో వెంటనే నిర్మాణం చేసి, ప్రారంభించుకున్నా మన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యా శాఖకు నిధులకు అదనంగా పురపాలక శాఖలోని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రూ.40.75 కోట్లు ఇచ్చామన్నారు. నేడు బాయ్స్ హాస్టల్‌తోపాటు అదనపు తరగతి గదులను నిర్మించుకోబోతున్నామని తెలిపారు. వచ్చే 15 నెలల్లో భవనాల నిర్మాణాలను పూర్తిచేస్తామన్నారు. కాలేజీ గ్రౌండ్‌కు ఇబ్బంది రాకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం కోసం



మా నిధుల తోపాటు మంత్రి కేటీఆర్ నిధులు కూడా ఇచ్చినందుకు కేటీఆర్‌కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి నిజాం కాలేజ్ డిగ్రీ విద్యార్థులకు కూడా హాస్టల్ కల్పించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారని, యూనివర్సిటీల కోసం 500 కోట్లు ముఖ్యమంత్రి కేటాయించారని వెల్లడించారు. గురుకులాలు ఏర్పాటు చేసిన తర్వాత ఉన్నత విద్యలో అమ్మాయిల సంఖ్య పెరిగిందని చెప్పారు. కల్యాణ లక్ష్మితో వచ్చిన డబ్బును కొంతమంది అమ్మాయిలు ఉన్నత చదువుల కోసం వాడుకుంటున్నారని తెలిపారు.

## నేతన్న గుండెచప్పుడు తెలిసిన కేసీఆర్

- కార్మికులకు అండగా అనేక సంక్షేమ కార్యక్రమాలు
- పోచంపల్లిలో మంత్రి జగదీశ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 12 (మనం న్యూస్): చేనేత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. నేతన్న ఇంట్లో విద్యాబుద్ధులు నేర్చుకున్న కేసీఆర్‌కు మగ్గాల చప్పుడే.. కాదు నేతన్నల గుండె చప్పుడు బాగా తెలుసునని చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భూదాన్ పోచంపల్లిలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌తో కలిసి జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమానికి భోనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు గాధరి కిశోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రవీంద్ర నాయక్, చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నేతన్నల గుండె చప్పుడు తెలిసినందునే ఉద్యమ కాలంలోనే.. ఉద్యమ నాయకుడిగా నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు భూదాన్ పోచంపల్లి, సిరిసిల్లలో పర్యటించి చేనేత కార్మికులను ఆదుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఆదరణ, గుర్తింపు లేక పోవడంతో ఆత్మాభిమానంతో అప్పులు చెయ్యలేక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కలత చెందిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఉద్యమ నాయకుడిగా జోలె పట్టుకుని వసూలు చేసిన మొత్తంలో చేనేత కార్మికులకు అండగా నిలిచిన సందర్భాన్ని ఆయన గుర్తుచేశారు. అందుకే అధికారంలోకి వచ్చిందే తడువుగా సమస్యను సత్వరమే అర్థం చేసుకోగలిగిన కేటీఆర్‌ను చేనేత జౌళీశాఖ మంత్రిగా నియమించారన్నారు. మంత్రి కేటీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఎటు చూసినా కనిపించేది చేనేత కార్మికులేనని, ఈనాడు చేనేతలు ఇంతటి పురోగతి సాధించారన్నారు. నాడు అధికారంలో ఉన్న చంద్రబాబు ఆయన మద్దతుతో కేంద్రంలో కొలువుదీరిన ఎన్డీఏ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన యూపీఏ 1, 2 ప్రభుత్వాలు చేనేత కార్మికులను వారి ఆత్మాభిమానాలను గుర్తించ లేక పోయారని మంత్రి దుయ్యబట్టారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

- భవిష్యత్తు గ్యారంటీ పై ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

ఓబులదేవర చెరువు, ఆగస్టు 12, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండకమర్లలో భవిష్యత్తుకు గ్యారంటీ, ఇది బాబు గ్యారెంటీ, కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర, ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారంటీ లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఏడాదికి 1,22,000/- అందబోతుందని. అందులో తల్లీ వందనం పేరుతో మీ



ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కక్కరికి ఏడాదికి 15,000/-ఇస్తామని, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500/- రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతీ రైతుకు ఏటా 20,000/- ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు యువ గళం నిధి కింద నెలకు 3,000/- నిరుద్యోగ భత,ఇలా అనేక సంక్షేమ పథకాలను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషయ్య గారి పల్లి సర్పంచ్ రేణుక, హిందూపురం పార్లమెంటరీ రైతు మీడియా కన్వీనర్ జాకీర్ అహమ్మద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బడిశం రామాంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ సాదిక్ వలి, పుట్టపర్తి నియోజకవర్గం మైనార్టీ కార్యదర్శి గండికోటి ఇర్షాద్, ఐటీడీపి పుట్టపర్తి నియోజకవర్గం ఉపాదక్షకుడు షన్వాజ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి మాధవి, మండల మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, ఎనుములపల్లి కౌన్సిలర్ చెన్న కష్ణమ్మ ఒడిసి మహిళ నాయకురాలు మస్తానమ్మ, కొండకమర్ల మాజీ సర్పంచ్ పొగాకు షఫీ అహమ్మద్ వలి, పందిబోటు శంకర, భాషీర్ హమ్మద్, బుక్కపట్నం చాద్ భాష, గండికోట ఇమ్రాన్, ధర్మవరం బాబా, చాకలి గంగులప్ప, చిన్నప్ప, ఈశ్వరయ్య వెంకటరాముడు, మైనార్టీ కార్యదర్శి హారీఫ్ ఖాన్, జరిపిటి అంజనప్ప, అక్కులప్ప నాయక్, బాలకష్ణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తా

- కాంగ్రెస్ నేత నారా ప్రతాప్ రెడ్డి ప్రకటన



బళ్ళారి, ఆగస్టు 12, మనం ప్రతినిధి : కర్ణాటకలో జరగబో యే ఈశాన్య కర్ణాటక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ నాయకుడు నారా ప్రతాప్ రెడ్డి ప్రకటించారు. శనివారం ఒక టెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. గత ఎన్నికల్లో అతి తక్కువ మెజారిటీతో ఓటమి చేయుచున్నందువల్ల, ఈసారి మళ్లీ ఎమ్మెల్సీ ఇస్తానని పోటీ చేస్తాను అన్నారు. ఇప్పటికే తన కెపిసిసికి దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ఆయన తెలిపారు.గత ఎన్నికల్లో 65 నుండి 70 వేల ఓట్లు ఉన్నట్టు,ఈసారి లక్ష దాటే అవకాశం ఉంద న్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం కల్పిస్తే ఎన్నికల విజయం సాధిస్తానన్న ధీమా ను వ్యక్తం చేశారు. గ్రాజియెట్లు ఉపాధ్యాయులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనను ఒత్తిడి చేయడంతో ఎన్నికల బరిలో దిగుతున్నట్టు ప్రకటించారు. పట్టభద్రులందరూ ఆన్లైన్లో లభించే దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని అన్ని డాక్యుమెంట్లతో తహసిల్దారుకు దరఖాస్తు చేయాలని కోరారు. తమ మద్దతుదారులు, ఇప్పటికే డిగ్రీ హ్డర్లను ఓటర్లుగా చేర్చేందుకు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న విషయాన్ని తెలిపారు.

## కళ్యాణదుర్గంకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

- డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్

ధర్మవరం ఆగష్టు 12 మనం న్యూస్ : ధర్మవరం డిపో నుండి కళ్యాణదుర్గమునకు నూతన బస్సు సర్వీసు ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, శనివారం డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బస్సు ధర్మవ రంలో ఉదయం 9:45కు,11:15కు, తిరిగి మధ్యాహ్నం 3:15కు, సాయంత్రం 4:30 కు బయలుదేరుతుందని తెలిపారు. అదేవిధంగా కళ్యాణదుర్గం నుండి ఇదే బస్సు ఎనిమిది గంటలకు, మధ్యాహ్నం 12:30 కు, రెండు గంటలకు, సాయంత్రం 5:30 కు బయలుదేరిన అని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, డిపో ఆదాయ అభివద్ధికి సహకరించాలని వారు కోరారు.

## టిడిపి ధర్నాకు కార్యకర్తలు సిద్ధం కండి

- కన్వీనర్ బెల్లంకొండ మురళి



చిన్నగొట్టిగల్లు , ఆగస్టు 12, మనం న్యూస్ :తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే ధర్నా కు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ చిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం భాకరాపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బెల్లంకొండ మురళి కార్యకర్తలతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బెల్లంకొండ మురళి మాటా డుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉన్న వాటిని సవరించే పరిస్థితుల్లో అధికారులు లేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం అన్నారు. దొంగ ఓట్లను తీసివే యడంలో నూ,డబల్ ఎంట్రీలను సరిచేయడంలోనూ అధికారులు పారదర్శకం గా వ్యవహరించడం లేదని నిరసిస్తూ తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వ ర్యంలో చేపట్టబోయే ధర్నాకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చికార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యక ర్తలకు పిలుపునిచ్చారు

## ఇంటింటి ఓటర్లు సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ

- తహశీల్దార్ శిరీష



చంద్రగిరి, ఆగష్టు 12, మనం న్యూస్ : బిఎల్వో లు, బి ఎల్ఏలు ఇంటింటి ఓటర్లు జాబితా ప్రక్రియను పరిశీలిస్తుండగా తహశీల్దార్ శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం దిగువ రెడ్డివారి పల్లిలో ఓటర్లు జాబితా పరిశీలనలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఓటరుకు సంబంధించి ఎ ఒక్కటైనా ఆధారం ఉంటే చాలని అదే విధంగా ఓటరుకు ఆధారాలు లేనివి జాబితాలో ఓటు తొలగించాలి బిఎల్వోలు ఆమె సూచించారు. రెండు ఓట్లు ఉంటే ఒక ఓటుగా పరిగణనలోకి తీసుకోవాలని, ఒక ప్రాంతం ఓటు ఉండి మరొక ప్రాంతంలో ఉండే వారిని, మరణించిన ఓట్లు తొలగించాలని, కుటుంబంలో ఎక్కువ ఓట్లు ఉంటే వాటిని ఒకే బూతులోకి చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు విజయ కుమార్, లావణ్య వైకాపా నాయకులు ప్రకాష్ రెడ్డి, ఔరంగజేబు, మోహన, టిడిపి నాయకులు పూల నాగరాజు వీఆర్ఏ కృష్ణవేణి పాల్గొన్నారు.

## క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలకు సమీక్షా సమావేశం

పెనుకొండ, ఆగష్టు 12, మనంన్యూస్ : క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలకు స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు పి.జి. నరసింహులు యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, బికె.పార్థసారథి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థ సారథి మాట్లాడుతూ.. యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు అందరూ కష్టపడి పని చేయాలని, జగన్ వైఫల్యాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరిం చాలని సూచించారు. పెనుకొండ నియోజకవర్గములో గ్రామస్థాయిలో అత్యంత కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకో వాలని, ఫీల్డ్ వెరిఫికేషన్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నా మండల తాసిల్దార్ దష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ మాట్లాడు తూ.. పెను కొండ నియోజకవర్గంలో క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జిల గ్రేడింగ్‌లు తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతం చేస్తున్నారని కితాబు ఇచ్చారు. క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు తెలుగుదేశం పార్టీ బలోపే తం



చేసేందుకు కషి చేయాలని, జగన్ ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరే కతను ప్రజలకు తెలపాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన మహాశక్తి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ కన్వీనర్లు సిద్దలింగప్ప, లక్ష్మి రెడ్డి, సిద్దయ్య, నరహరి, పట్టణ అధ్యక్షులు రవి శంకర్, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హుజూర్, పెనుకొండ నియోజ కవర్గ క్లస్టర్ ఇంచార్జీలు రామకష్ణ, ఆనంద్, బాలకష్ణ, వి.సురేష్, చల్లాపల్లి రామకష్ణ, హనుమంత నాయక్, జావిద్, మనోహర్, తిరుపాల్, యూనిట్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో నేటి నుండి మెగా ఎగ్జిబిషన్ ప్రదర్శనలు




బళ్ళారి, ఆగష్టు 12, మనం ప్రతినిధి : ఈనెల 13వ తేదీ ఆది వారం నుండి తాళ్లూరు రోడ్డు వద్ద గల స్నేహ కాలనీ సమీపంలోని విశాలమైన మైదానంలో, హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్ పన్నేర్ ఎగ్జిబిషన్, ప్రదర్శనలు ప్రారంభిస్తున్నట్టు, నిర్వాహకుడు రియాజ్ అహ్మద్, సంస్థ సీఈఓ విజయ్ పాల్ తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. ఈ ప్రదర్శనలో ప్రధానం గా ఫిష్ అక్వేరియంమెగా తరహాలో ఉంటుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు అందుబాటు ధరలతో పాటు ఆకర్షణీయమైన జువెల రీ మెటీరియల్స్, ఇమిటేషన్ జ్యువలరీ, ఫిష్ ల్యాండ్ గేట్, గహపకరణ వస్తువులు కిచెన్ వేర్ మైసూర్ కాంటినెంట్స్ మౌత్ వాటర్ రింగ్ రెస్టారెంట్ అమేజ్మెంట్ పార్క్ ఒకే స్థలంలో లభిస్తాయన్నారు. వీటితో పాటు చిన్నపిల్లల క్రీడలకు కొలంబస్ టైటానిక్ డ్రాగన్ ట్రైన్ మెనో ట్రైన్ హనీ బీ సన్మోహన్ మేరీ గ్రౌండ్ 3డి షో లాంటి ప్రదర్శనలు ఉంటా యన్నారు. అపూర్వంగా లభించే ఈ మెగా షోను నగర ప్రజలు సంద ర్శించి ఆనందం పొందవచ్చు అన్నారు. బళ్ళారి అండర్ వాటర్ తనల్ ఎక్స్పో సంస్థల సీఈఓ విజయ్ పాల్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బళ్ళారిలో తాము ఎగ్జిబిషన్ షోలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. సంవత్సర వేతత్వంలో గత 30 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా ఈ ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్టు, దాదాపు 300 మందికి తమ సంస్థ ద్వారా ఉపాధి లభిస్తోందన్నారు. తమ సంస్థ నేతత్వంలో 13 మెగా షోలు దేశంలోని వివిధ ప్రాంతాలలో అనునిత్యం ప్రదర్శనలు ఇస్తున్నట్టు తెలిపారు.

## ఢిల్లీలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసిన వాల్మీకి సుభాష్ గాంధీ

హిందూపురం టౌన్ ఆగస్టు 12 మనం న్యూస్ :హిందూపురం పార్లమెంట్ నియోజక వర్గంలో అత్యధిక శాతం వాల్మీకులు ఉన్నారని దీన్ని దష్టిలో పెట్టుకొని రాబోవు ఎన్నికల్లో హిందూపురం ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని హిందూపురం వైసిపి నాయకుడు వాల్మీకి సుభాష్ గాంధీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీలో రాజంపేట ఎంపీ పెద్ద రెడ్డి మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తన రాజకీయ భవిష్యత్తుపై పలు విషయాలు తెలియ



జేసిన వాల్మీకి సుభాష్ గాంధీ, గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సంక్షేమం కోసం తన వంతు కషి చేస్తూ ప్రస్తుతం వైయస్సార్ పార్టీ అభివద్ధి కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక శాతం వాల్మీకులు ఉన్నారని దీన్ని దష్టిలో పెట్టుకొని తమకు ఎంపీ టికెట్ వచ్చే విధంగా సహకరించాలని కోరారు. అన్ని వర్గాలతో పాటు వాల్మీకులకు కూడా వైసీపీలో అధిక ప్రాధాన్యత ఉంటుందని ఈ విషయం పార్టీ అధిష్టానం దష్టికి తీసుకెళ్తానని ఎంపీ మిథున్ రెడ్డి తెలిపినట్లు వాల్మీకి సుభాష్ గాంధీ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్ పర్సన్



హిందూపురం రూరల్ ఆగస్టు 12 మనం న్యూస్ పట్టణ పరిధి లోని గుడ్డం రంగస్వామి ఆలయం వద్ద వినాయక పండగ నిమజ్జనం సందర్భంగా వినాయకుడు నిమజ్జనం కోసం కోనేరు వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కోనేరు వద్ద అన్ని ఏర్పాట్లు చేయా లని కార్మికులతో కోనేరును పరిశుభ్రం చేయిస్తూ శనివారం హిందూ పురం మునిసిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ బుజీ బిజీగా తిరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, స్థానిక వార్డ్ ఇంచార్జ్ మల్లికా బాను, వెంకటరమణ, ఏఈ నాగేంద్ర, ఏఇ జనార్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వార్డులో చైర్ పర్సన్ చైర్ శుక్రవారం రాత్రి హిందూపురం పట్టణ పరిధిలోని 7వ వార్డులో గల విద్యుత్ తీగలపై చెట్టు పడిపోవడంతో వార్డు ప్రజలకు విద్యుత్ సరఫ రా అంతరాయం కలిగింది. ఉదయం మున్సిపల్ కార్మికులతో చెట్టు ను తీయించి వెంటనే విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ప్రమోద్ కుమార్, స్థానిక కౌన్సిలర్, నసీరా భాను, వెంకటరమణ, నాగేంద్ర, శంకర్, వైసిపి నాయకులు, షఫీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా హన్నూర్ గ్రామంలో అజాద్ కా అమృత్ మహోత్సవం

బొమ్మనహాల్ ఆగష్టు 12 మనం న్యూస్, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల పరిధిలోని దర్గా హన్నూర్ గ్రామంలో అజాద్ కా అమత్ మెత్సవం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నా భూమి నా దేశం మెత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శకుం తలమ్మ రామాంజినేయులు హాజరై స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల యందు నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనం తరం ఆగ్రామానికి చెందిన రిటైడ్ ఆర్మీ వన్నప్ప కు పూలమాలతో సాలువా కప్పి చిరు సత్కారం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శకుంతల రామాంజినేయులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలని స్మరించుకుంటూ దేశ ఔన్నత్యాన్ని దశదిశల చాటి చెప్పేందుకు స్వాతంత్రం మెత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుళ్లయ్ నాయుడు, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ భాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుచ్చి వాహనంపై లక్ష్మీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకన్న



చంద్రగిరి, ఆగష్టు 12, మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తిరుచ్చి వాహనంపై లక్ష్మీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారు ఊరేగారు.అర్చకులు స్వామివారిని ఉదయాత్పూర్వం సుప్రభాత సేవతో నిద్ర మేల్కొల్పి,కొలువు పంచాంగ శ్రవణం, అర్చన, తోమాల సేవ నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 6 గంలకు బ్యాండు, మంగళ వాయి ద్యాలు నడుమ తిరుచ్చి వాహనంపై లక్ష్మీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఆలయ మాడా వీధుల్లో భక్తులకు కనువిందుగా దర్శనమిస్తూ, స్వామివారు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఇ ఓ యం గోపీనాథ్,ఆర్జితం అధికారి అనుంబట్టు ధన శేఖర్, అర్చకులు కె.ఎస్ రాజు స్వామి, రవిచంద్రన్ అధ్యాపక, ఘనాపాటి తిరువెంగడెం స్వామి, డాక్టర్ ఉదయ్ తేజ స్వామి, జమేదర్ డీ వి ఆర్ రెడ్డి మరియు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల నడక మార్గాల్లో మరింత పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

- నడక దారుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి
- 500 సిసి కెమెరాలు ఏర్పాటు
- నడక మార్గాలను సత్వరంగా మూసి వేసేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తాం
- టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి



తిరుమల, ఆగస్ట్ 12, మనం న్యూస్: అలిపిరి శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరింత పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం టీటీడీ, అటవీ పోలీస్ అధికారులతో ఈవో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, తిరుమల నడకదారిలో చిన్నారిపై చిరుత దాడి చాలా బాధాకరమన్నారు. నడకమార్గంలో 500 సిసి కెమెరాలు ఏర్పాటు చెస్తామని చెప్పారు. నడక మార్గానికి ఇరువైపులా కంచె ఏర్పాటు చేసేందుకు సమగ్ర నివేదిక అందించాలని డి.ఎఫ్.ఓ ను ఆదేశించారు.చిరుత దాడి ఘటనపై సిసిఎఫ్ నాగేశ్వరరావు అధ్వర్యంలో సీన్ రీకన్స్ట్రక్సన్ చెయ్యించి, చిరుతను బంధించడం కోసం బోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నడకదారిలో ఇప్పటికే 30 మంది టీటీడీ భద్రత సిబ్బంది, 10 మంది ఫారెస్ట్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. రెండు నడక మార్గాల్లోఫారెస్టు, పోలీస్, టీటీడీ కలిసి మరింత ఎక్కువ మందితో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. 100 మంది భక్తుల గుంపుకు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి అనుమ తించను న్నట్లు చెప్పారు. నడకదారులలో మధ్యాహ్నం 2-3 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతించే అంశాలపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వుండేందుకు, త్వరలో అటవీ శాఖ అధికారులు అందించే నివేదిక ఆధారంగా పటిష్టమైన భద్రత చర్యలు చేపడతామని ఆయన వివరించారు. చిన్నపిల్లలతో నడక మార్గాల్లో వచ్చే తల్లితండ్రులు వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేశారు. సిసిఎఫ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, ట్రాంక్వి లైజర్స్, బోన్లు విని యోగించి నడక మార్గాల్లో సంచరించే వన్య మృగాలను బంధించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ -2 జగదీశ్వర్ రెడ్డి, తిరుమల ఏఎస్ పి ముని రామయ్య, డిఇ ఎలక్ట్రికల్ రవి శంకర్ రెడ్డి, డిఎఫ్ ఓ శ్రీనివాసులు, విజివోలు బాల్ రెడ్డి, గిరిధర్, మనోహర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టాస్ గెలిచిన విండీస్..



మార్పులు లేకుండానే బరిలోకి టీమిండియా భారత్, వెస్టిండీస్ జట్లు కీలకమైన నాలుగో టీ20 పోరుకు సిద్ధమయ్యాయి. సిరీస్లో నిలవాలంటే టీమిండియా కచ్చితంగా గెలవాలి. ఇప్పటికే రెండు మ్యాచుల్లో గెలుపొందిన విండీస్ ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే సిరీస్ సొంతం చేసుకుంటుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన విండీస్ కెప్టెన్ రొవమన్ పావెల్ బ్యాటింగ్ తీసుకున్నాడు. మూడో టీ20కి దూరమైన జేసన్ హోల్డర్ తుది జట్టులోకి వచ్చాడు. రోస్టన్ ఛేజ్ స్థానంలో ఓడియన్ స్మిత్, జాన్సన్ చార్లెస్ స్థానంలో షై హోప్ను తీసుకున్నారు. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని యువ భారత్ మాత్రం అదే జట్టుతో బరిలోకి దిగుతోంది.భారత జట్టు : యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), సంజూ శాంసన్(వికెట్ కీపర్), అక్షర్ పటే ల్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, ముకేశ్ కుమర్. వెస్టిండీస్ జట్టు : కైలీ మేయర్స్, బ్రాండన్ కింగ్, షై హోప్, నికోలస్ పూరన్(వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్మైర్, రొవ్మన్ పావెల్(కెప్టెన్), ఒడియన్ స్మిత్, జేసన్ హోల్డర్, రొమారియో షెపర్డ్, అకీల హొసేన్, అల్జారీ జోసేఫ్, ఒబెడ్ మెక్కాయ్.

## కెనడా ఓపెన్‌లో
# అల్కరాజ్‌కు షాక్..
### రాకెట్ నేలకేసి కొట్టిన వరల్డ్ నంబర్ 1



వరల్డ్ నంబర్ 1 టెన్నిస్ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్కు కెనడా ఓపెన్లో షాక్ తగిలింది. ఈమధ్యే వింబుల్డన్ ట్రోఫీ గెలిచిన అతడు 14వ ర్యాంకర్ టామీ పాల్ చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. శుక్రవారం రాత్రి జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా సంచలనం టామీ 6-3, 4-6, 6-4తో స్పెయిన్ స్టార్ను చిత్తు చేశాడు. దాంతో మొదటిసారి మాస్టర్స్ 1000 టోర్నమెంట్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు. ఈ ఓటమితో వరుసగా 14 విజయాలతో దూసుకెళ్తున్న అల్కరాజ్ జోరుకు బ్రేక్ పడింది. మ్యాచ్ అనంతరం వరల్ నంబర్ 1 అల్కరాజ్ కోపాన్ని నియంత్రించుకోలేక రాకెట్ను నేలకేసి కొట్టాడు. అయితే.. అతను అలా ప్రవర్తించడం ఇదే మొదటిసారి. దాంతో, కొందరు ఈ యువ సంచలనం తీరును తప్పు పడుతున్నారు. కానీ, అమెరికాకు చెందిన నిక్ కిర్గియోస్ మాత్రం అల్కరాజ్ను వెనకేసుకొచ్చాడు. 'ఎంతైనా అతడు కూడా మనిషే' అని సోషల్మీడియాలో కామెంట్ చేశాడు.టెన్నిస్లో దూసుకొచ్చిన 19 ఏళ్ల అల్కరాజ్ ఈ ఏడాది సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఫ్రెంచ్ ఓపెన్లో అద్భుతంగా ఆడి ఫైనల్ చేరాడు. అయితే.. రెండో సీడ్ నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిపోయాడు.అలాగని నిరాశ పడకుండా వింబుల్డన్ టోర్నమెంట్లో సంచలన ఆటతో అదరగొట్టాడు. ఫైనల్లో జకోవిచ్ను చిత్తు చేసి తొలిసారి రొలాండ్ గారోస్లో ట్రోఫీని ముద్దాడాడు. అంతేకాదు పదేళ్ల తర్వాత సెంటర కోర్టులో జకోను ఓడించిన తొలి ఆటగాడిగా అల్కరాజ్ రికార్డు సృష్టించాడు.

## అంతటా అహ్మదాబాద్ పరిస్థితులు ఉండవు..
## గిల్‌కు మాజీ క్రికెటర్ సలహా ఏంటంటే.?



ఈ ఏడాది ఆరంభంలో పరుగుల వరద పారించిన భారత యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ ఎందుకనో వెస్టిండీస్ పర్యటనలో విఫలమవుతున్నాడు. ఐపీఎల్ 16వ సీజన్లో శతకాల మోత మెగించిన అతను కరీబియన్ గడ్డపై జోరు కొనసాగించలేక విమర్శల పాలవుతున్నాడు. టీ20 సిరీస్లో చెత్త ప్రదర్శనతో గిల్ జట్టుకు భారంగా మారుతున్నాడు. ఈ రోజు కీలమైన నాలుగో టీ20 అమెరికాలో జరుగనుంది. ఈ మ్యాచ్కు ముందు శుభ్మన్ గిల్కు మాజీ క్రికెటర్ వసీం జాఫర్ ఓ సలహా ఇచ్చాడు. అన్ని పిచ్లు అహ్మదాబాద్లా ఉండవని, పరిస్థితులకు తగ్గట్టు ఆడడం అలవర్చుకోవాలని గిల్కు సూచించాడు.'వెస్టిండీస్ పిచ్లు స్లోగా ఉంటాయి. వచ్చీ రావడంతోనే హిట్టింగ్ చేయడం కుదరదు. అందుకని అలాంటి పరిస్థితుల్లో వేచి చూసి ఆడాలి. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..? అన్ని చోట్లా అహ్మదాబాద్ వాతావరణం ఉండదనే విషయం గిల్ తెలుసుకోవాలి. కాబట్టి పిచ్ తీరును అర్థం చేసుకొని ఆడితే అతను మళ్లీ చితక్కొట్టడం ఖాయం' అని జాఫర్ వెల్లడించాడు. అంతేకాదు గిల్ అలవాటే తనకు కష్టాల్లకి నెడుతుందని ఈ మాజీ ఓపెనర్ అన్నాడు.'గిల్ అందరిలా మొదటి బంతి నుంచే అటాక్ చేయడు. క్రీజులోకి వచ్చాక కొంత టైమ్ తీసుకుని చెలరేగుతాడు. ఒకవేళ బంతి బ్యాట్ మీదకు రాకున్నా సరే అతను బాల్ను వెంటాడీ మరీ పరుగులు సాధిస్తాడు' అని జాఫర్ తెలిపాడు. మూడో మ్యాచ్లో గెలిచిన టీమిండియా సిరీస్లో 1-2తో వెనకబడి ఉంది. అందుని ట్రోఫీ చేజారకూడదంటే హార్దిక్ పాండ్యా బృందానికి ఈ మ్యాచ్ ఎంతో కీలకం. శ్రీలంకపై వన్డేలో వంద కొట్టిన గిల్ ఈ ఏడాది గిల్ మూడు ఫార్మాట్లలో సెంచరీలు కొట్టి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.

# పాకిస్థాన్‌తో ఎప్పుడు తలపడినా..
## మేము చేసిది అదే..! : జడేజా



ప్రతిష్ఠాత్మకమైన ఆసియా కప్ మరో రెండు వారాల్లో మొదల్వవనుంది. అయితే.. ఈ మెగా టోర్నలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్పైనే అందరి ఫోకస్ ఉందనే విషయం తెలిసిందే. దాయాదుల హై వోల్టేజ్ మ్యాచ్లో విజయం కోసం ఇరుజట్ల ఆటగాళ్లు శాయశక్తులా పోరాడతారు. తాజాగా భారత ఆల్రౌండర్ రవీంద్ర జడేజా కూడా చిరకాల ప్రత్యర్థి పాక్తో మ్యాచ్పై స్పందించాడు. పాకిస్థాన్తో మ్యాచ్ అంటే.. జట్టంతా సర్వ శక్తులు ఒడ్డు తుందని, ప్రతి ఒక్కరూ తమ అత్యుత్తమ ప్రదర్శన చేస్తారని జడ్డూ అన్నాడు.

'ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్పై ఎన్నో అంచనాలు ఉంటాయి. అయితే.. మేము మాత్రం ప్రతి గేమ్కు ఒకే ప్రాధాన్యం ఇస్తాం. కాకపోతే దాయాదితో పోరు అంటే మరింత దూకుడుగా ఆడుతాం. మా శక్తినంతా కూడదీసుకుని పోరాడుతాం' అని జడ్డూ తెలిపాడు. అంతేకాదు గత ఏడాది యూఏఈలో జరిగిన ఆసియా కప్లో పాక్ చేతిలో ఓటమిపై కూడా ఈ స్టార్ ఆల్రౌండర్ మాట్లాడాడు.'మేము గెలవాలనే కసితోనే ఆడుతాం. అయితే.. కొన్నిసార్లు ఫలితం వేరేలా రావొచ్చు. ఇరుజట్ల ఆటగాళ్లు మ్యాచ్ గెలిచేందుకు వంద శాతం కష్టపడతారు. కానీ, కొన్నిసార్లు అనుకున్న రిజల్ట్ రాకుంటే మనం ఏం చేయలేం' అని జడేజా వెల్లడించాడు. నిరుడు ఆసియా కప్లో భారత్, పాక్ రెండు సార్లు తలపడగా.. చెరొక మ్యాచ్లో గెలిచాయి. దాంతో, ఈసారి ఎవరు పై చేయి సాధిస్తారు? అనేది అభిమానుల్లో ఉత్కంఠ రేపుతోంది.

### టీ20 వరల్డ్ కప్‌లో పాక్‌ను చిత్తు చేసిన భారత్

ఈ ఏడాది ఆసియా కప్ ఆగస్టు 30న షురూ కానుంది. హైబ్రిడ్ మోడల్లో జరగనున్న ఈ టోర్నీకి శ్రీలంక, పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్నాయి. భారత్, పాక్ జట్లు సెప్టెంబర్ 2న లంక గడ్డపై ఢీ కొననున్నాయి. నిరుడు టీ20 వరల్ కప్ తర్వాత మళ్లీ ఇరుజట్లు తలపడడం ఇదే మొదటిసారి. దాంతో, ఈ మ్యాచ్లో ఎవరు గెలుస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. వన్డే ఫార్మాట్లో జరుగనున్న ఈ టోర్నీ టీమిండియా సహా పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లకు వన్డే వరల్ కప్ సన్నద్ధతకు ఎంతో ఉపయోగపడనుంది. 2011 తర్వాత మళ్లీ భారత్ వన్డే ప్రపంచ కప్ పోటీలకు ఆతిథ్యం ఇస్తోంది. అక్టోబర్ 5న జరిగే ఆరంభ పోరులో ఇంగ్లండ్, న్యూజిలాండ్ ఎదురు పడనున్నాయి.

# ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన రామ్ 'స్కంద' టీమ్



యువ నటుడు రామ్ హీరోగా అందాల నటి శ్రీలీల హీరోయిన్ గా మాస్ యక్షన్ సినిమాల దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియన్ మూవీ స్కంద. ది ఎటాకర్ అనే ట్యాగ్ లైన్ తో తెరకెక్కుతున్న ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్, ఫస్ట్ గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై ఎంతో భారీ వ్యయంతో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న స్కంద మూవీ సెప్టెంబర్ 15న గ్రాండ్‌గా పలు భాషల ఆడియన్స్ ముందుకి రానుంది. అయితే మ్యాటర్ ఏమిటంటే, నేటి నుండి స్కంద టీమ్ పక్కాగా ప్రమోషన్స్ అయితే స్టార్ట్ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో గల పలు థియేటర్స్‌లో స్కంద మూవీ స్టాండీస్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. తప్పకుండా అందరి అంచనాలు అందుకుని తమ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ సొంతం చేసుకుంటుందని టీమ్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## తారక్ దేవరపై
## లేటెస్ట్ అప్‌డేట్.!

గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రం దేవర కోసం అందరికీ తెలిసిందే. మరి దర్శకుడు కొరటాల శివ తారక్ కోసం ఓ సెన్సేషనల్ సబ్జెక్టు ని రెడీ చేయగా ఇది హాలీవుడ్ లెవెల్ హంగులతో భారీ లెవెల్లో తెరకెక్కుతుంది. దీనితో క్రేజీ హైప్‌ని నెలకొల్పుకున్నా ఈ చిత్రంపై లేటెస్ట్‌గా అయితే మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ప్రస్తుతం అయితే మేకర్స్ సినిమా పాటలు వర్క్‌లో బిజీగా ఉన్నట్టుగా తెలిపారు. ప్రముఖ సాహిత్య రచయిత రామజోగయ్య శాస్త్రి ఈ చిత్రానికి ఇప్పుడు సాంగ్ వర్క్‌ని స్టార్ట్ చేసినట్టుగా తాను తెలుపగా మేకర్స్ కూడా దీనిని కన్ఫర్మ్ చేశారు. దీనితో దేవర నుంచి ఓ పవర్ ఫుల్ ఆల్బమ్ ని సంగీత దర్శకుడు అనిరుద్ నుంచి అయితే అంతా ఆశిస్తున్నారు.




# 17న టైగర్ నాగేశ్వరరావు టీజర్




దసరాపై ముందుగా ఖర్చీఫ్ వేసుకున్న సినిమాల్లో టైగర్ నాగేశ్వరరావు ఒకటి. రవితేజ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు వంశీ దర్శకుడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ వీర లెవల్లో అంచనాలు క్రియేట్ చేసింది. ఎప్పుడెప్పుడు సినిమా రిలీవుతుందా అని రవన్న ఫ్యాన్స్ ఈగర్గా వేయిట్ చేస్తున్నారు. ఇండియన్ రాబిడ్ హుడ్‌గా పిలవబడే గజదొంగ టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ అధారంగా ఈ సినిమా తెరకెక్కుతుంది. 70,80 దశకాల్లో నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్లో భారీ ఎత్తున దొంగతనాలు, దోపిడీలు చేస్తూ పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే వాడు. ఇలాంటి గజ దొంగ కథ బయోపిక్‌గా తెరకెక్కుతుండటంతో ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేజర్ అప్డేట్‌ను చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా టీజర్‌ను ఆగస్టు 17న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోసర్‌ను రిలీజ్ చేశారు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నాడు. రేణుదేశాయ్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో నుపూర్ సనన్, గాయత్రి భరద్వాజులు హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## మనం సినిమా

manamcinema

### రష్మికకు ఆ నెలంటే చాలా సెంటిమెంట్ అట..
# ఎందుకో తెలుసా?



దక్షిణాదితో పాటు ఉత్తరాదిన కూడా జోరు చూపిస్తుంది రష్మిక మందన్నా. ఐదేళ్ల క్రితం వచ్చిన 'ఛలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ కన్నడ బ్యూటీ రెండో సినిమా 'గీతా గోవిందం'తో తిరుగులేని పాపులారిటీ దక్కించుకుంది. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇక రెండేళ్ల క్రితం వచ్చిన పుష్పతో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా బాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడింది. ఈ సినిమాతో ఏకంగా మూడు బాలీవుడ్ ప్రాజెక్టల్లో నటించే ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో మూడు, నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా రష్మిక ఓ కార్యక్రమానికి హాజరై తనకు డిసెంబర్ నెలంటే ఎంతో ఇష్టమని చెప్పింది. డిసెంబర్ నెలంటే తనకెంతో సెంటిమెంట్ అని, ఆ నెలను తను అదృష్టంగా భావిస్తానని ఈ కన్నడ సొగసరి చెప్పింది. తను నటించిన తొలి సినిమా కిరిక్ పార్టీ డిసెంబర్ నెలలో రిలీజైందని, అంతే కాకుండా తను నటించిన నాలుగు సినిమాలు అదే నెలలో రిలీజై బంపర్ హిట్లయ్యాయని తెలిపింది. ఇక జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టిన పుష్ప సినిమా సైతం డిసెంబర్ నెలలోనే విడుదలైందని, ఇప్పుడు తను చేస్తున్న యానిమల్ డిసెంబర్లోనే రిలీజ్ కానుందని చెప్పుకొచ్చింది. అందుకే తనకు డిసెంబర్ అంటే చాలా సెంటిమెంట్ అంటూ ఈ స్టార్ హీరోయిన్ వెల్లడించింది.ప్రస్తుతం ఈ అమ్మడు రేయిన్‌బో అనే ద్విభాషా సినిమా చేస్తుంది. శాంత రూబన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మలయాళ నటుడు శాకుంతలం ఫేమ్ దేవ్ మోహన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. దీనితో పాటుగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న యానిమల్ సినిమాలో రణబీర్‌కు జోడీగా నటిస్తుంది. ఇప్పటికే తనకు సంబంధించిన టాకీ పార్టును పూర్తి చేసుకుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.